WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

నినాదం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం, మే 21, 2024 | సంపుటి - 20 | సంచిక 250 | వెల - 6 | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

కవితకు జ్యుడిషియల్ రిమాండ్ పొడిగింపు

జూన్ 3 వరకు పొడిగించిన ప్రత్యేక కోర్టు

న్యూఢిల్లీ:
ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత జ్యుడీషియల్ కస్టడీని జూన్ 3 వరకు కోర్టు పొడిగించింది. సోమవారంతో కస్టడీ ముగిసింది. దీంతో ఈడీ, సీబీఐ రెండు కేసుల్లోనూ రౌస్ అవెన్యూ కోర్టులో విచారణ జరిగింది. ఈ మేరకు మధ్యాహ్నం 2 గంటలకు జ్యుడీషియల్ కస్టడీ పొడిగించే విషయంపై రౌస్ అవెన్యూ కోర్టు విచారించింది. అయితే కవితను కోర్టులో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈడీ, సీబీఐ అధికారులు హాజరుపరిచారు. సీబీఐ కేసులో కవితకు జ్యుడీషియల్ రిమాండ్ జూన్3 వరకు కోర్టు పొడిగించింది. లిక్కర్ కేసులో కవితపై ఈడీ దాఖలు చేసిన తాజా ఛార్జ్ షీట్‌పై విచారణ కొనసాగుతోంది.

ఇళ్లు లేని వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు

- తొలిదశలో అత్యంత పేదలకు అవకాశం
- అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు
- అన్యాయంగా కార్డు ఉన్నవారు సరెండర్ చేయాలి
- ప్రజల వద్దకే శ్రీనన్న కార్యక్రమంలో మంత్రి పొంగులేటి

ఖమ్మం,మే 20(నినాదం):

తెలంగాణాలో మార్పు కావాలని ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నామని, ఇళ్ళు లేని ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తామని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. గ్రామంలో ఉన్న పాఠశాల, రోడ్లు, కమ్యూనిటీ హాల్ నిర్మాణం త్వరలోనే పూర్తి చేపిస్తామన్నారు. త్వరలోనే అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు, పెన్షన్లు ఇస్తామన్నారు. అయితే అక్రమంగా కార్డులు ఉన్నవారు, అర్హత లేకున్నా పొందిన వారు స్వచ్ఛందంగా కార్డులు వాపస్ చేయాలన్నారు. పాలేరు నియోజకవర్గం తన సొంత ఇల్లు అని, ఎన్నికల కోడ్ అయిపోగానే నియోజకవర్గంలో అభివృద్ధి పనులు మొదలవుతాయన్నారు. ఖమ్మం రూరల్ మండలం, రెడ్డిపల్లి, పోలేపల్లి లో నిర్వహించిన ప్రజా సమస్యలపై ప్రజల వద్దకే శ్రీనన్న కార్యక్రమంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశంలో ప్రజల నుంచి మంత్రి సమస్యలు అడిగి తెలుసుకుంటున్నారు. గ్రామాల్లో సమస్యలపై మంత్రి శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రాలు అందజేసిన ప్రజలు. సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని ప్రజలకు మంత్రి శ్రీనివాస్ రెడ్డి తెలియజేశారు. మీ అందరి దీవెనలతో ఎమ్మెల్యేగా గెలిచానని, అడిగిన సమస్యలే కాకుండా అడగని సమస్యలు కూడా పరిష్కరిస్తాని చెప్పారు. ప్రజలు అడిగిన కోరికలు తీర్చే బాధ్యత తనదన్నారు. భవిష్యత్‌లో ఏ సమస్య వచ్చినా ఇందిరమ్మ కమిటీ ద్వారా తనకు తెలియచేయాలని, ప్రజలందరూ సంతోషంగా ఉండాలని మీ పెద్ద కొడుకుగా పనిచేస్తానని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో కష్టపడి నా గెలుపు కోసం శ్రమించి పనిచేసి అద్భుతమైన మెజారిటీతో గెలిపించారు. మీ ఇంటి పెద్దకొడుకుగా మీ అందరి కోసం పనిచేస్తా' అని రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ▶▶తరువాయి 2లో..

ఆరు నెలలకే కాంగ్రెస్‌పై అసంతృప్తి

ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఏర్పడ్డది

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ఈటెల

ఖమ్మం,మే 20(నినాదం):

ఆరు నెల్లలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల్లో తీవ్ర నిరాశ ఏర్పడిరదని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటెల రాజేందర్ తెలిపారు. ప్రజల్లో ఇంటి అసహనం చూడలేదన్నారు. ఇచ్చిన హామీలను నిలుపుకోవడంలో కాంగ్రెస్ విఫలం అయ్యిందన్నారు. ఈనెల 27న ఖమ్మం, నల్లగొండ, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్నాయని... బీజేపీ అభ్యర్థిగా 40 ఏళ్లుగా సిద్ధాంతాన్ని నమ్ముకుని ఎత్తిన జెండా దింపని గుజ్జుల ప్రేమెందర్ రెడ్డిని ఎమ్మెల్సీ బరిలో నిలిపామని ఈటెల రాజేందర్ తెలిపారు. ఆర్టీసీ ఉద్యోగులను ఆనాడే ప్రభుత్వ ఉద్యోగులుగా ప్రకటించినా నేటికీ అమలు చేయకపోవడం పట్ల ఉద్యోగులు బాధతో ఉన్నారన్నారు. ఆర్టీసీ ఉద్యోగుల వేతనాలు చెల్లింపు విధానంతో మళ్ళీ ఆర్టీసీని దివాలా తీసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. సోనియా గాంధీ ,రాహుల్ గాంధీలు నిరుద్యోగ యువతకు 4 వేలు ఇస్తా అని హామీ ఇచ్చిన ఇప్పటివరకు ఇవ్వలేదని విమర్శించారు. ఉద్యోగులకు ప్రభుత్వం పాత బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈహెచ్ఎస్ కింద ఉన్న బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలన్నారు.

02

పీవోకెను విలీనం చేయడం ఖాయం

హర్యానా ఎన్నికల ప్రచారంలో అమిత్ షా

న్యూఢిల్లీ: సార్వత్రిక ఎన్నికల సమయంలో పీవోకే అంశాన్ని లేవనెత్తిన భాజపా.. ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తోంది. 02

నలుగురు ఇస్లామిక్ ఉగ్రవాదుల పట్టివేత

అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టులో అరెస్ట్

నలుగురు శ్రీలంక వాసులుగా గుర్తింపు

అహ్మదాబాద్,మే 20:

విమానాశ్రయంలో నలుగురు ఇస్లామిక్ స్టేట్ ఉగ్రవాదులను గుజరాత్ పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. ఈ నలుగురు ఉగ్రవాదులు శ్రీలంకకు చెందిన వారు కాగా.. వారు హింసను సృష్టించడానికి ముఖ్యమైన ప్రదేశాలను లక్ష్యంగా చేసుకునే పనిలో ఉన్నారని పోలీసు వర్గాలు తెలిపాయి. ఉగ్రవాదులను మహ్మద్ నుస్రత్, మహ్మద్ నఫ్రాన్, మహ్మద్ ఫారిస్, మహ్మద్ రస్దీన్‌లుగా గుర్తించారు. గుజరాత్ ఉగ్రవాద నిరోధక స్క్వాడ్ కీలక అరెస్టులు చేసింది. నిషేధిత ఉగ్రవాద సంస్థ ఇస్లామిక్ స్టేట్ ఆఫ్ ఇరాక్ అండ్ సిరియా తో సంబంధాలున్నట్టు అనుమానిస్తున్న నలుగురు ఉగ్రవాదులను అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రంలో సోమవారంనాడు అరెస్టు చేసింది. వీరిని శ్రీలంక జాతీయులుగా గుర్తించారు. వీరి కార్యకలాపాలు, వ్యూహాలపై మరింత సమాచారాన్ని రాబట్టేందుకు అధికారులు ప్రశ్నిస్తున్నారు. 02

లోయలో పడ్డ వ్యాన్ 18మంది కూలీల దుర్మరణం

రాయపూర్, నినాదం:
ఛత్తీస్‌గఢ్ లోని కవార్ధా జిల్లాలో విషాద ఘటన చోటుచేసుకుంది. ప్రయాణికులతో వెళ్తున్న పికప్ వాహనం బోల్తాపడి 18 మంది దుర్మరణం పాలయ్యారు. మరో 10 మంది గాయపడ్డారు. సోమవారం తెల్లవారుజామున ఈ ఘటన చోటుచేసుకుంది. అతివేగం కారణంగా వాహనం అదుపు తల్లి బోల్తాపడినట్టు ప్రాథమిక విచారణలో తెలిసింది.

వచ్చే సీజన్ నుంచి రూ.500 పంట బోనస్

- యాసంగిలో 35 లక్షల టన్నుల ధాన్యం సేకరణ
- మూడు రోజుల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ
- తడిసిన ధాన్యం కూడా మద్దతు ధరలకే సేకరణ
- స్కూళ్ల ఆధునీకరణకు 600 కోట్లు కేటాయింపు
- మంత్రి శ్రీధర్ బాబు అధ్యక్షతన కమిటీ ఏర్పాటు
- కాళేశ్వరంపై ఎన్‌డిఎస్‌ఎ ఆదేశాల మేరకు చర్యలు
- జూన్ 2న రాష్ట్ర అవతరణ వేడుకలకు సోనియాకు ఆహ్వానం
- కేబినేట్ భేటీ నిర్ణయాలను వెల్లడించిన మంత్రులు

హైదరాబాద్,మే 20(నినాదం):

రైతులకు వచ్చే సీజన్ నుంచి రూ.500 పంట బోనస్ ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. యాసంగిలో రైతుల పండిరచిన ధాన్యం సుమారు 36 లక్షల మెట్రిక్ టన్నులు పౌరసరఫరాల శాఖ సేకరించింది. ఈ సేకరించిన ధాన్యానికి 3 రోజులలోపే గతంలో రైతులకు ఎన్నడూ లేనట్లుగా బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేశామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ సర్కార్ ఎప్పుడూ ధాన్యాన్ని ఇలా సేకరించలేదు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో ధాన్యం వేగంగా సేకరించడంతో పాటు 3 రోజుల్లోపే నగదు జమ చేశామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన మూడు గంటలకు పైగా కొనసాగిన ఈ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. జూన్ 2న రాష్ట్ర అవతరణ వేడుకల్ని ఘనంగా నిర్వహించాలని, ఈ వేడుకలకు ఏఐసీసీ అగ్రనాయకురాలు సోనియా గాంధీని ఆహ్వానించాలని కేబినెట్ నిర్ణయించింది. ధాన్యం కొనుగోళ్లపై పూర్తి బాధ్యత కలెక్టర్లకే అప్పగించారు. రైతులకు నష్టం జరగకుండా చివరి గింజ వరకూ కొనాలని సీఎం ఆదేశించారు. 02

ఫెడెక్స్ పార్సిల్స్ పేరుతో వచ్చే మోసపూరిత కాల్స్

ప్రజలను హెచ్చరించిన ఆర్టీసీ ఎండి సజ్జన్నార్

హైదరాబాద్:
ఇటీవల ఫెడెక్స్ కొరియర్ పేరుతో చాలా మందికి కాల్స్ వస్తున్నాయి. ఆధార్ నెంబర్‌తో పార్సిల్ వచ్చిందని.. అందులో అక్రమంగా రవాణా చేస్తున్న మాదక ద్రవ్యాలు పట్టుబడ్డాయని భయాందోళనకు గురి చేస్తున్నారు. డ్రగ్స్ రవాణా కేసులో శిక్షలు కఠినంగా ఉంటాయని.. కేసుల నుంచి తప్పించుకునేందుకు రూ.లక్షల్లో డబ్బులు డిమాండ్ చేస్తున్నారు. 02

బడి పంతుళ్లపై లారీలు.. బడుగు జీవులకు జూటా హామీలు..

కాంగ్రెస్ వంద రోజుల హామీల అమలు

అంతా జూఠా అని తేలిందన్న హరీష్ రావు

నల్లగొండ,మే 20(నినాదం):

బడి పంతుళ్లపై లారీలు.. బడుగు జీవులకు జూటా హామీలు.. ఇదీ రేవంత్ పాలన అంటూ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. దేవరకొండలో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ వంద రోజుల హామీ అమలు కాలేదు.. విద్యార్థి భరోసా కార్డు రాలేదు.. స్కూటీ, నిరుద్యోగ భృతి ఇవ్వలేదు.. 02

దేశవ్యాప్తంగా ఐదో దశ పోలింగ్

పలు ప్రాంతాల్లో ఓటేసిన ప్రముఖులు

అమేఠీలో స్మృతి, లక్నోలో రాజ్‌నాథ్, మాయావతిలో ఓటు

ముంబైలో ఓటేసని అక్షయ్ కుమార్, జాన్వీ

న్యూఢిల్లీ, నినాదం:

దేశ వ్యాప్తంగా 5వ దశ లోక్ సభ ఎన్నికలకు పోలింగ్ సోమవారం ఉదయం ప్రారంభమయ్యింది. ఆరు రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాల్లోని మొత్తం 49 నియోజకవర్గాలకు పోలింగ్ నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో పలువురు సినీ రాజకీయ ప్రముఖులు తమ నియోజకవర్గాల్లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రస్తుత బీజేపీ సిట్టింగ్ ఎంపీ స్మృతి ఇరానీ అమేఠీ లోక్‌సభ స్థానం నుంచి మరోసారి లోక్ సభ స్థానానికి పోటీ చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె అమేఠీలోని పోలింగ్ కేంద్రంలో ఓటు వేశారు. ఓటు వేసిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. 'ఈరోజు తన గ్రామం గౌరీగంజ్‌లో వికసిత్ భారత్ సంకల్పంతో తన ఓటు వేయడం జరిగిందన్నారు. ఇది తన అదృష్టంగా భావిస్తున్నా అన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోండి.. దేశ భవిష్యత్తుకు బాధ్యతగా ఓటు వేయమని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అలాగే ఉత్తరప్రదేశ్ లో కూడా పలు స్థానాలకు పోలింగ్ పక్రియ ప్రారంభమైంది. మాజీ సిఎం, బిఎస్పి అధినేత్రి మాయావతి లక్నోలోని పోలింగ్ స్టేషన్‌లో ఓటు వేశారు. అనంతరం సిరా వేలును చూపి అందరినీ ఓటు వేయమని సందేశం ఇచ్చారు. 02

ఇళ్లు లేని వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు

మొదటిపేజీ తరువాయి

సోమవారం నేలకొండపల్లి మండలం గువ్వలగూడెంలో నిర్వహించిన ప్రజల వద్దకె శ్రీనన్న కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ.. మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో రఘురాం రెడ్డి గెలుపు కోసం కూడా అందరూ కృషి చేశారన్నారు. ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారం లేకుండానే ఈ ఐదు సంవత్సరాలు ప్రజలకు సేవ చేస్తానని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం పేదలకు ఒక్క ఇళ్ళు కూడా ఇవ్వలేదని విమర్శించారు. పాలేరు నియోజకవర్గం తన సొంత ఇల్లు అని తెలిపారు. రాబోయే మూడు సంవత్సరాల్లో పాలేరు నియోజకవర్గంలో ఉన్న అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు ఇస్తామని మంత్రి హామీ ఇచ్చారు.పార్టీలకు అతీతంగా పేద వాళ్లలో అతి పెదవాళ్ళకి ఇళ్ళు ఇవ్వాలన్నది ఈ ప్రభుత్వ లక్ష్యమన్నారు. పాలేరులో ఏ ఒక్కరూ మంచినీటికి ఇబ్బంది పడకుండా చర్యలు చేపడతామన్నారు. పాలేరు నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి సీసీ రోడ్లు నిర్మాణం చేస్తామని చెప్పారు. గత పది సంవత్సరాలుగా బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదన్నారు. నిజమైన పేదవారికి సేవ చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని మరోసారి స్పష్టం చేశారు. వైద్యం, విద్యకు ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందన్నారు. పాలేరు ప్రజల నమ్మకాన్ని, విశ్వాసాన్ని పోగొట్టుకోనన్నారు. ఎన్నికలు ఉన్నా.. లేకపోయినా నిత్యం పాలేరు ప్రజల మధ్యే ఉంటానని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

కవితకు జ్యుడిషియల్ రిమాండ్ పొడిగింపు

మొదటిపేజీ తరువాయి

తాజా ఛార్జ్ షీట్‌ను పరిగణనలోకి తీసుకునే అంశంపై కోర్టు విచారణ జరుపుతుంది. తాజా ఛార్జ్ షీట్‌లో కొన్ని అంశాలపై సీబీఐ అధికారులను జడ్జి కావేరి బవేజా వివరణ అడిగారు. 15 నిమిషాలు కేసు విచారణను కోర్టు వాయిదా వేసింది. కాగా.. మార్చి 26 నుంచి జ్యుడీషియల్ కస్టడీలో కవిత ఉన్న విషయం తెలిసిందే. ఢల్లీ మద్యం పాలసీ అక్రమాలపై సీబీఐ, ఈడీ నమోదు చేసిన రెండు కేసుల్లోనూ నేటితో రిమాండ్ ముగుస్తోండటంతో కవితను ఈరోజు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరు పరిచారు. కవిత బెయిల్ కోసం ఆమె తరుపు న్యాయవాదులు చాలా ప్రయత్నించారు. ఇప్పటికే కోర్టు పలుమార్లు ఆమెకు బెయిల్ రిజెక్ట్ చేసిన విషయం తెలిసిందే.

ఆరు నెలలకే కాంగ్రెస్‌పై అసంతృప్తి

మొదటిపేజీ తరువాయి

మంత్రులు స్కూల్, కాలేజీ యాజమాన్యాలతో సమావేశాలు పెట్టి ఓట్లు వేయాలని బలవంతం చేస్తున్నారన్నారు. కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు జీతాలు రాక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎన్నికల సమయంలో అండగా ఉన్నవారికి జీతాలు ఇవ్వకుండా ఉండటం సమంజసం కాదన్నారు. జీవో నెంబర్ 317 విషయంలో కేసీఆర్‌ను తప్పు పట్టామని.. నేడు ఉద్యోగుల మీద లాఠీ ఛార్జ్ చేసే పరిస్థితి ఏర్పడిరదన్నారు. ఈ ప్రభుత్వం అతికొద్ది కాలంలోనే ప్రజలతో ఛీ కొట్టించుకున్న ప్రభుత్వం అని వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఏం మాట్లాడతాడో ఆయనకే తెలియదన్నారు. ప్రతి నెలా ప్రతి మహిళకు 8 వేల భృతి ఇస్తా అని కాంగ్రెస్ పార్టీ అమలు కానీ హామీలు ఇచ్చిందని విమర్శించారు. ? నేడు తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీకి మనుగడ లేదన్నారు. రాష్ట్రంలో ఉన్న ఏ సమస్యపై అయిన కొట్లాడే పార్టీ బీజేపీ అని స్పష్టం చేశారు. అందుకు బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమెందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఈటెల రాజేందర్ కోరారు.

నలుగురు ఇస్లామిక్ ఉగ్రవాదుల పట్టివేత

మొదటిపేజీ తరువాయి

ఐఎస్ఎస్ఎస్ టెర్రరిస్టుల అరెస్టు నేపథ్యంలో విమనాశ్రయం చుట్టూ భద్రతను మరింత పెంచారు. కాగా, అరెస్టు అయిన నలుగురు ఐఎస్ ఉగ్రవాదులను ఇంటరాగేషన్ కోసం గుర్తుతెలియని ప్రాంతానికి తీసుకువెళ్లినట్టు సమాచారం. అహ్మదాబాద్ ఎయిర్‌పోర్ట్ వద్ద ఉగ్రవాదుల సంచారం వెనుక కారణం ఏమిటనేది వెంటనే తెలియలేదు. క్వాలిఫయర్, ఎలిమినేటర్ మ్యాచ్‌ల కోసం మూడు ఐపీఎల్ టీమ్‌లు విమానాశ్రయానికి చేరుకోవడానికి ముందు ఐఎస్ ఉగ్రవాదులను గుజరాత్ ఏటీఎస్ ఈ అరెస్టులు చేయడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ నలుగురు ఐఎస్ఐఎస్ ఉగ్రవాదులు తొలుత కొలంబో నుంచి చెన్నై చేరుకున్నారని, ఆ తర్వాత అక్కడి నుంచి అహ్మదాబాద్‌కు చేరుకున్నారని సంబంధిత వర్గాలు తెలిపాయి. మూలాల ప్రకారం.. వారు అహ్మదాబాద్ విమానాశ్రయంలో తమ పాకిస్థానీ హ్యాండ్లర్ల నుండి సందేశం కోసం ఎదురు చూస్తున్న సమయంలో గుజరాత్ పోలీసుల యాంటీ టెర్రరిజం స్క్వాడ్ వారు పట్టుకున్నారు. ఈ క్రమంలో.. వారి నుంచి కొన్ని పాక్ తయారీ ఆయుధాలు కూడా లభించాయి. ఇదిలా ఉంటే.. అంతకుముందు ఏప్రిల్‌లో గుజరాత్ ఏటీఎస్ , నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో గుజరాత్ తీరంలో 14 మంది పాకిస్తానీ పౌరులను అరెస్టు చేసింది. వారి వద్ద నుండి 602 కోట్ల రూపాయల విలువైన 86 కిలోల నిషిద్ధ డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. గుజరాత్, రాజస్థాన్‌లలో 'మియావ్ మియావ్'గా ప్రసిద్ధి చెందిన నిషేధిత డ్రగ్ మెఫెడ్రోన్‌ను తయారు చేస్తున్న మూడు ల్యాబ్‌లను నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో ఛేదించింది. ఈ క్రమంలో ఏడుగురిని అరెస్టు చేసింది.

బడి పంతుళ్లపై లాఠీలు.. బడుగు జీవులకు జూటా హామీలు..

మొదటిపేజీ తరువాయి

నిరుద్యోగ భృతి అమలు పట్ల డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చేతులెత్తేశారు అని హరీశ్‌రావు తెలిపారు. ఎన్నికల ముందు ప్రియాంక, రాహుల్, రేవంత్ ఇచ్చిన ఏ హామీ కూడా అమలు కాలేదన్నారు. ఉద్యోగులకు మూడు డీఏలు అన్నారు.. ఒక్క డీఏ కూడా రిలీజ్ చేయని కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగులను మోసం చేసింది. రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్ బెనిఫిట్ ఇవ్వలేదు. మెరుగైన పీఆర్‌సీని ఉద్యోగులకు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. విద్యావంతులు, నిరుద్యోగుల్లారా.. ఆలోచన చేసి ఓటు వేయాలి.. మీ ఓటుతో గుణపాఠం చెప్పండి. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రశ్నించే గొంతు రాకేష్ రెడ్డిని గెలించాలి అని హరీశ్‌రావు కోరారు.కాంగ్రెస్‌కు ఓటేయడమంటే కాంగ్రెస్ మోసాన్ని బలపరిచినట్లవుతుంది. ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వకపోవడంతో కాలేజీ యాజమాన్యాలు ఇబ్బందులు పడుతున్నాయి. యాజమాన్యాలు, విద్యావంతులు ఆలోచన చేసి ఓటు వేయాలి. జర్నలిస్టులకు వంద కోట్లు ఇస్తామని, వంద పైసలు కూడా ఇవ్వలేదు. వంద పైసలు ఇవ్వని కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి. కాంగ్రెస్ ప్రభుత్వ మాటలు కోటలు దాటుతున్నాయి.. చేతలు మాత్రం గడప దాటడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి కనువిప్పు కలగాలంటే? రాకేష్ రెడ్డిని గెలిపించాలని హరీష్ రావు విజ్ఞప్తి చేశారు.దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ తండ్రి కానిలాల్ నాయక్ ఇటీవల మృతి చెందారు. ఈ నేపథ్యంలో సోమవారం దేవరకొండకు హరీశ్‌రావుకు చేరుకుని రవీంద్ర కుమార్ తండ్రి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

వచ్చే సీజన్ నుంచి రూ.500 పంట బోనస్

మొదటిపేజీ తరువాయి

కేబినెట్ తీసుకున్న నిర్ణయాలను మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, శ్రీధర్‌బాబు మీడియాకు వెల్లడిరచారు.అకాల వర్షాలతో ప్రభుత్వం చర్యలు తీసుకున్నా ధాన్యం తడిచి పోయింది. తడిచిన ధాన్యాన్ని మద్దతు ధరకే కొనుగోలు చేయాలని కేబినెట్ భేటీలో నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. ధాన్యం తడిచిన రైతులు ఆందోళన చెందవద్దని, కనీస మద్దతు ధరకే కొంటామని భరోసా ఇచ్చారు.

ఎలక్షన్ కోడ్ ఉండటంతో ఎన్నికల సంఘం అనుమతితో తెలంగాణ మంత్రివర్గం సోమవారం సమావేశమైంది. రాష్ట్ర రైతులకు సీజన్ ప్రారంభం కాబోతోంది, పండిరచిన ధాన్యం సమస్య ఉంది, స్కూల్స్ ప్రారంభం కానున్నాయి, కాళేశ్వరం ప్రాజెక్టుపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఓ నివేదిక ఇచ్చింది. దానిపై చర్చించేందుకు కేబినెట్ భేటీ అయినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మధ్యాహ్న భోజన పథకం, హాస్టల్స్, రేషన్ బియ్యం, ఇతర పథకాలు 36 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం అవసరం. ఎన్నికల సమయంలో సన్న బియ్యం ఇస్తామని చెప్పినట్లు చేస్తామన్నారు. సన్న వడ్లు పండిరచిన రైతులకు వచ్చే సీజన్ నుంచి రూ.500 పంట బోనస్ ఇస్తామని ప్రకటించారు. విత్తనాలు, ఎరువులు, రైతులకు సంబంధించి ఇతరత్రా అంశాలపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. నకిలీ విత్తనాలపై ఉక్కుపాదం మోపుతాం. అధికారిక కంపెనీల ద్వారా విత్తనాలు కొనుగోలు చేయాలని, రిసీప్ట్ ను పంట వచ్చే వరకు భద్రపరుచుకోవాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచించారు. జూన్ 12న స్కూళ్లు ప్రారంభం కానున్నాయి. సుమారు రూ.600 కోట్లు వెచ్చించి అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా స్కూళ్లను ఆధునీకరిస్తున్నామని చెప్పారు. స్కూళ్లను మోడ్రన్ పాఠశాలలుగా చేసి చూపించడం ఇందిరమ్మ పాలన అన్నారు. దీనిపై కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేసి శ్రీధర్ బాబును అధ్యక్షుడిగా నియమించామని చెప్పారు. కాళేశ్వరంపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ రిపోర్ట్ ప్రకారం.. మేడిగడ్డ పగుళ్లు, అన్నారం లీకేజీ, మూడో డ్యామ్ ప్రమాదం ఉందని కనుక.. చుక్క నీరు ఆపోద్దని గేట్లు తెరవాలని రిపోర్టులో ఉందన్నారు. అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని కూడా మద్దతు ధరకే సేకరించాలని నిర్ణయించామని అన్నారు. ఎంఎస్‌పీ కంటే ఒక్క రూపాయి కూడా తక్కువ చెల్లించకూడదని నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రానికి అవసరమైన సన్న బియ్యం అంతా రాష్ట్రంలోనే సేకరిస్తాం అన్నారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టులపై నిపుణుల కమిటీ ఏం చెప్తే అది చేయాలని నిర్ణయం తీసుకున్నామని అన్నారు.మంత్రివర్గంలో మేడిగడ్డపై ఎన్‌డీఎస్‌ఏ ఇచ్చిన మధ్యంతర నివేదికపైనా చర్చించినట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. కాళేశ్వరం విషయంలో ఎన్‌డీఎస్‌ఏ సూచనలకనుగుణంగా వ్యవహరిస్తామని చెప్పారు. 'మేడిగడ్డకు మరమ్మతులు చేస్తే.. సరి అవుతుందన్న గ్యారెంటీ లేదని, నీరు నిల్వ చేసే పరిస్థితి కూడా లేదని ఎన్‌డీఎస్‌ఏ కమిటీ చెప్పింది. అందుకే, తాత్కాలికంగా ఏమైనా ఏర్పాటు చేసైనా సరే రైతులకు నీరు ఇవ్వాలని భావిస్తున్నాం' అన్నారు.బ్యారేజ్‌ల సేఫ్టీపై ఎక్స్‌పర్ట్ కంపెనీలతో పరిశీలన చేయించి రిపోర్ట్ తీసుకుంటామన్నారు. ఆ రిపోర్ట్ ఆధారంగానే మరమ్మతులు చేపడుతామన్నారు. తక్కువ ఖర్చుతో నీటిని లిఫ్ట్ చేసేందుకు అవకాశం ఉంటే పరిశీలించాలని కేబినెట్ నిర్ణయించిందన్నారు. జూన్ 2తో తెలంగాణ ఏర్పడి పది సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా పబ్లిక్ మీటింగ్ ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సభకు సోనియా గాంధీతో పాటు తెలంగాణ ఏర్పాటుకు కృషి చేసిన వారిని ఆహ్వానిస్తామన్నారు. వేడుకల నిర్వహణకు ఈసీకి లేఖ రాయాలని నిర్ణయించామన్నారు.

పీవోకెను విలీనం చేయడం ఖాయం

మొదటిపేజీ తరువాయి

ఈ క్రమంలో కేంద్రమంత్రి అమిత్ షా ఈ విషయాన్ని మరోసారి ప్రస్తావించారు. కచ్చితంగా పీవోకే మన దేశంలో విలీనం అవుతుందని పేర్కొన్నారు. హరియాణాలోని కర్నల్‌లో సోమవారం ఏర్పాటుచేసిన బహిరంగ సభలో పాల్గొన్న షా.. కాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించిన 'ఆర్టికల్ 370'ను కాంగ్రెస్ తన హయాంలో రద్దు చేయలేకపోయింది. అందుకు కారణం బుజ్జగింపు రాజకీయాలే. అక్కడ ఉగ్రవాద చర్యలు పెరిగిపోయినప్పటికీ అడ్డుకోలేపోయింది. కానీ, మోదీ రెండోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆ ఆర్టికల్‌ను రద్దు చేశారు. ప్రస్తుతం కశ్మీర్‌లో మన త్రివర్ణ పతాకం సగర్వంగా రెపరెపలాడుతోంది. మళ్లీ వచ్చేది మోదీ సర్కార్. త్వరలో పీవోకే భారత్‌లో విలీనం అవుతుందని అమిత్ షా పేర్కొన్నారు. మైనారిటీ ఓటు బ్యాంకును పొందేందుకే కాంగ్రెస్ అగ్రనేతలైన మల్లికార్జున ఖర్గే, రాహుల్‌గాంధీ, సోనియాగాంధీ బాల రాముడి ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొనలేదని షా ఆరోపించారు. ఖర్గే జీ.. మీరు ఎనిమిది పదుల వయసులో ఉన్నా.. దేశ పరిస్థితి గురించి సరిగా అర్థం చేసుకోలేపోయారు. కానీ, హరియాణా యువత కశ్మీర్ కోసం తమ ప్రాణాలు ఇవ్వగలరు' అని విమర్శించారు.

ఫెడెక్స్ పార్సిల్స్ పేరుతో వచ్చే మోసపూరిత కాల్స్

మొదటిపేజీ తరువాయి

ఇలా ఎందరో సైబర్ నేరగాళ్ల బారినపడి లక్షల్లో సొత్తును నష్టపోయారు. ఈ క్రమంలో తెలంగాణ ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ ప్రజలకు కీలక సూచనలు చేశారు. ఫెడెక్స్ పార్సిల్స్ పేరుతో వచ్చే మోసపూరిత కాల్స్‌ని నమ్మొద్దని.. పోలీసులమని చెప్పగానే భయపడి డబ్బులు ఇవ్వొద్దని చెప్పారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏదైనా అనుమానం వచ్చినా.. మోసపోయినా వెంటనే 1930 నంబర్‌కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. అయితే, సైబర్ నేరగాళ్ల బారినపడ్డ వారిలో ఎక్కువ మంది విద్యావంతులే ఉండడం ఆందోళనకరమన్నారు. సైబర్ నేరగాళ్లు మోసాలకు కొత్త కొత్త వాటిని ఎంచుకుంటున్నారన్నారు. ఇంతకు ముందు ఓటీపీ, ఓఎల్ఎక్స్, రెంట్ పేరుతో సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడ్డారన్న ఆయన.. తాజాగా ఫెడెక్స్ పేరుతో మోసాలకు తెరలేపారని చెప్పారు. తాము పోలీస్‌స్టేషన్ నుంచి మాట్లాడుతున్నామని.. మీరు పంపిన పార్సిల్‌లో డ్రగ్స్ ఉన్నాయంటూ బెదిరింపులకు పాల్పడుతూ డబ్బులు గుంజుతున్నారని అన్నారు. ఎవరూ పార్సిల్స్ పంపనప్పుడు ఎందుకు భయందేనికని ప్రశ్నించారు. మోసాల బారినపడుతున్న వారిలో విద్యావంతులే ఎక్కువ ఉన్నారన్నారు. అవతలి వ్యక్తులు భయపడితే భయపెడతారనే విషయాన్ని గుర్తుంచుకోవాలని సూచించారు. అలాగే, పెట్టుబడులు పెడితే లక్షల్లో ఆదాయం వస్తుందని ఆశపడొద్దని సూచించారు. అన్ని వివరాలు తెలుసుకున్న తర్వాతే పెట్టుబడులు పెట్టడం మంచిదని చెప్పారు.

ఒడిషాలో మోడీ విస్తృత ప్రచారం

పూరీలో 2కిలోమీటర్ల రోడ్ షో
పూరి జగన్నాథ ఆలయంలో పూజలు
భాండాగారం తాళం చెవులు మాయంపై ఘాటు విమర్శలు

పూరి:

సార్వత్రిక ఎన్నికలు ముగింపు దశకు చేరుకుంటున్న తరుణంలో ప్రధాని మోదీ విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. సోమవారం ఒడిశాలో పర్యటించిన ఆయన.. ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పూరీ జగన్నాథ ఆలయాన్ని దర్శించుకున్నారు. అనంతరం బీజేడీ ప్రభుత్వ పనితీరుపై ధ్వజమెత్తారు. ఆ పార్టీ పాలనలో దేవాలయానికి కూడా రక్షణలేకుండా పోయిందన్నారు. ఈ ప్రభుత్వ హయాంలో జగన్నాథుడి ఆలయం సురక్షితంగా లేదు. గత ఆరేళ్ల నుంచి రత్న భాండాగారం తాళం చెవులు కనిపించడం లేదు' అని మోదీ విమర్శించారు. కొద్దిరోజుల క్రితం కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఇదే విషయంపై స్పందించిన సంగతి తెలిసిందే. 'కొన్నాళ్లుగా కోట్లాదిమంది పూరీ జగన్నాథ్ స్వామి భక్తులు రత్నభాండాగారం గురించే ఆలోచిస్తున్నారు. ఈ భాండాగారం తాళం చెవుల మిస్టరీని బయటపెట్టాలని కోరుకొంటున్నారు. నవీన్ పట్నాయక్ ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తున్నారు. వారి నమ్మకాలు, విశ్వాసాలతో ఆడుకుంటున్నారు. నకిలీ తాళాలు ఎవరు తయారుచేశారని ప్రశ్నించారు. ఆ భాండాగారంలో అప్పటి రాజులు, భక్తులు దేవతా మూర్తులకు కానుకగా సమర్పించుకున్న విలువైన ఆభరణాలు ఉన్నాయి. దీనిని 1985లో చివరిసారిగా తెరిచారు. చాలా కాలంగా దానిని తెరవనందున లోపల పరిస్థితి ఎలా ఉందన్న దానిపై స్పష్టత లేదు. దాంతో 2018 ఏప్రిల్ 4న భాండాగారం పరిశీలనకు వెళ్లిన నిపుణుల బృందం రహస్య గది తాళం చెవి లేకపోవడంతో లోపలికి వెళ్లలేకపోయింది. ఆ విషయం బయటకు తెలియడంతో ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమైంది. 2009 నుంచి ఒడిశాలో నవీన్ పట్నాయక్ (బీజేడీ) ప్రభుత్వం అధికారంలో ఉంది. 2014లో మోదీ నాయకత్వంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నవీన్ లోపాయికారీగా మద్దతు ఇస్తూ వస్తున్నారు. పార్లమెంటులో మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లులన్నింటికీ బీజేడీ మద్దతిచ్చింది. దీనికి బదులుగా కేంద్రం ఆ రాష్ట్రానికి అన్నివిధాలా సహకరించింది. ప్రస్తుత ఎన్నికల్లో రెండు పార్టీలు ఒంటరిగా పోటీ పడుతున్న సంగతి తెలిసిందే. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సోమవారం ఒడిశాలో పర్యటించారు. ఈ సందర్భంగా.. పూరీలోని ప్రసిద్ధ జగన్నాథ ఆలయంలో ప్రార్థనలు చేశారు. అనంతరం ప్రధాని మోడీ ట్వీట్ చేస్తూ.. 'పూరీలో మహాప్రభు జగన్నాథుడిని ప్రార్థించాను. ఆయన ఆశీర్వాదం ఎల్లప్పుడూ మాపై ఉండాలి మమ్మల్ని పురోగతి కొత్త శిఖరాలకు తీసుకువెళ్లాలని' తెలిపారు. పూజలు నిర్వహించిన తర్వాత.. మార్చికోట్ చౌక్ నుండి పూరీలోని మెడికల్ స్క్వేర్ వరకు రెండు కిలోమీటర్ల రోడ్ షోలో పాల్గొన్నారు. బీజేపీ పూరీ లోక్‌సభ అభ్యర్థి సంబిత్ పాత్రతో కలిసి రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ.. రత్న భాండార్ తాళాలు మిస్ కావడంపై అధికార బీజేడీ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. 25 ఏళ్లుగా బిజూ జనతా దళ్ ప్రభుత్వం ఉన్నా రాష్ట్రం ఏ మాత్రం అభివృద్ధి చెందలేదని విమర్శించారు. బీజేడీ హయాంలో పూరీలో ఉన్న జగన్నాథ ఆలయం కూడా సురక్షితం లేదని ఆరోపించారు. రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పడ్డాక అన్ని సమస్యలకూ పరిష్కారం దొరుకుతుందని వెల్లడిరచారు. గత పదేళ్లలో దేశం ఏ విధంగా అభివృద్ధి చెందిందో దేశ ప్రజలంతా చూశారన్నారు. 21వ శతాబ్దపు ఒడిశా అభివృద్ధిలో వేగం కావాలని, అది కేవలం బీజేపీ ద్వారా మాత్రమే సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. గత 10 రోజుల్లో ప్రధాని మోదీ ఒడిశాలో పర్యటించడం ఇది రెండోసారి. ఒడిశాలో ఎన్నికల ముందు బీజేపీ, బీజేడీ పొత్తు పెట్టుకున్నాయి. ఆ తర్వాత విఫలమవడంతో ఆ పార్టీల మధ్య పోరు మరింత ముదిరింది. 2009లో తమ భాగస్వామ్యాన్ని ముగించడానికి ముందు బీజేపీ`బీజేడీ తొమ్మిదేళ్ల పాటు ఒడిశాను పొత్తుతో పాలించాయి.

దేశవ్యాప్తంగా ఐదో దశ పోలింగ్

మొదటిపేజీ తరువాయి

ముంబై నార్త్ నుంచి బీజేపీ ఎంపీ అభ్యర్థిగా పీయూష్ గోయల్ బరిలో నిలిచారు. ఈ సందర్భంగా ఆయన తన ఓటు హక్కును వినియోగించుకుని ముంబై ప్రజలు దేశానికి మంచి భవిష్యత్తు కోసం ఓటు వేస్తున్నారని తెలిపారు. కేంద్ర మంత్రి పీయుష్ గోయల్ కుటుంబ సమేతంగా పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు వేశారు. ఓటు వేసిన తర్వాత సిరా వేసిన వేలిని కూడా చూపించారు. ఉత్తరప్రదేశ్లో కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ కూడా పోలింగ్ కేంద్రం వద్ద క్యూలో నిలబడి ఓటు వేశారు. లోక్‌సభ ఎన్నికల్లో ఐదవ దశ పోలింగ్ సందర్భంగా నటి సన్యా మల్హోత్రా ముంబైలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈమెతో పాటు పారిశ్రామికవేత్త అనిల్ అంబానీ కూడా ముంబైలో ఓటు వేశారు. అలాగే బాలీవుడ్ నటుడు అక్షయ్ కుమార్ కూడా తన ఓటు హక్కును ముంబై నగరంలో వినియోగించు కున్నారు. పౌరసత్వం వచ్చిన తరువాత తాను వేసిన తొలిఓటుగా పేర్కొన్నారు. నటి జాన్వీ తదితరులు కూడా ఓటేశారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ శక్తికాంత్ దాస్ కూడా తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.

అత్యధికంగా బెంగాల్లో 73శాతం పోలింగ్

లోక్ సభ ఐదో విడత పోలింగ్ ముగిసింది. 6 రాష్ట్రాల్లో 2 కేంద్ర పాలిత ప్రాంతాల్లో 49 లోక్ సభ స్థానాలకు పోలింగ్ ముగిసింది. ఇప్పటి వరకు 5 విడతల్లో 430 లోక్ సభ స్థానాలకు పోలింగ్ పూర్తయింది. మే 25న ఆరో విడత, జూన్ 1న ఏడో విడత పోలింగ్ జరగనుంది. జూన్ 4న కౌంటింగ్ జరగనుంది. ముంబైలో పలువురు ప్రముఖులు, సినీ సెలబ్రిటీలు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్ ముంబైలోని పోలింగ్ బూత్‌లో ఓటు వేశాడు. నటి ఐశ్వర్య రాయ్ బచ్చన్, అమితాబచన్,జయాబచన్ క్యూ లైన్లో నిలబడి ముంబైలోని పోలింగ్ కేంద్రంలో ఓటు వేశారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ ఛైర్మన్, ముఖేష్ అంబానీ,నీతా అంబానీ కొడుకుతో కలిసి ముంబైలో ఓటు వేశారు. రతన్ టాటా, గాయకుడు ఉదిత్ నారాయణ్ ముంబైలో తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. నటి మాధురీ దీక్షిత్ ముంబైలోని పోలింగ్ బూత్ లో లైన్లో నిలబడి ఓటు వేశారు. నటి సోనాక్షి సిన్హా తన తల్లి పూనమ్ సిన్హాతో కలిసి ఓటు వేశారు. సారా అలీఖాన్, అమృతా సింగ్ తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.దేశవ్యాప్తంగా ఐదో దశ ఎన్నికల్లో భాగంగా పోలింగ్ జరుగుతోంది. ఉదయం నుంచి ఓటర్లు బారులుతీరి తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. దాంతో సాయంత్రం 5 గంటల వరకు సగటున 56.68 శాతం పోలింగ్ నమోదైంది. పశ్చిమబెంగాల్‌లో రికార్డు స్థాయిలో 73 శాతం పోలింగ్ జరిగింది. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం డాటాను షేర్ చేసింది. పశ్చిమబెంగాల్‌లో 73 శాతం, లఢక్‌లో 67.15 శాతం, జార్ఖండ్‌లో 61.90 శాతం, ఒడిశాలో 60.55 శాతం, ఉత్తరప్రదేశ్‌లో 55.80 శాతం, జమ్ముకశ్మీర్‌లో 54.21 శాతం, బీహార్‌లో 52.35 శాతం, మహారాష్ట్రలో అత్యల్పంగా 48.66 శాతం పోలింగ్ నమోదైంది. ముంబైలో ఉదయం నుంచి కూడా పోలింగ్ నిరాశాజనకంగానే సాగుతున్నది. అక్కడ సాయంత్రం 5 గంటల వరకు కూడా పోలింగ్ 50 శాతానికి మించలేదు. ముంబై నార్త్‌లో 46.91 శాతం, ముంబై నార్త్ సెంట్రల్‌లో 47.32 శాతం, ముంబై నార్త్ ఈస్ట్ 48.67 శాతం, ముంబై నార్త్ వెస్ట్ 49.79 శాతం, ముంబై సౌత్‌లో అత్యల్పంగా 44.22 శాతం, ముంబై సౌత్ సెంట్రల్‌లో 48.26 శాతం పోలింగ్ నమోదైంది.

అరణ్యంలో అడవి బిడ్డలు

- రాఘవపురం గొత్తి కోయ ప్రాంతం అంధకారంలోనే
- కష్టాలతో ఆదివాసులు సావాసం
- కన్నెత్తి చూడని అధికార ఘణం
- మినీ అంగన్వాడి సైతం నోచుకుని దౌర్భాగ్యం
- ఆదివాసి గొత్తి కోయ ప్రజలపై "నినాదం"ప్రత్యేక కథనం

ఆళ్లపల్లి మే 20 (నినాదం న్యూస్): ఆధునిక యుగంలో నాగరికత వైపు అడుగులు వేసి అంతరిక్షంలో విహరిస్తుంటే కొందరు మాత్రం బాహ్య ప్రపంచానికి దూరంగా ఇంకా అడవి తల్లిని నమ్ముకుని జీవనం సాగిస్తూ కష్టాలతో సావాసం చేస్తూ మనుగడ సాగిస్తున్నారు. అభివృద్ధికి దూరంగా అనాగరికులుగా బ్రతుకును వెళ్ళదీస్తున్నారు. సుమారు 15-20 సంవత్సరాల క్రితమే అరణ్యానికి చేరువయ్యారు. అడవి తల్లి పై మక్కువతో జీవనం గడుపుతున్నారు. ఇప్పపువ్వు, చింతపండు లాంటి అడవి ఉత్పత్తులను సేకరిస్తున్నారు. చెలమల్లో నీటిని సేకరించి తాగుతూ పశు పక్షాదులతో కాలం వెళ్లదీస్తూ సోలార్ కరెంటు గుడ్డి దీపాలతో సౌకర్యానికి దూరంగా పేదరికాన్ని అనుభవిస్తున్నారు. సుమారు నేడు 30 -40 కుటుంబాల మంది ఉన్న ఆ గ్రామంలో ఇప్పటికి సరైన రహదారి లేక విద్య, వైద్యం, విద్యుత్ అందక ఇక్కట్లు పడుతున్నారు. సకాలంలో వైద్యం అందాలంటే భూసరాయి గొత్తి కోయ గ్రామంలో మాకు ఒక ఏఎన్ఎం ఆశ వర్కర్ నియమించాలని కోరుతున్నారు. ప్రభుత్వాలు మారిన ప్రజాప్రతినిధులు మారిన ఎప్పటికైనా వారి తలరాతలు మారుతాయనే గుడ్డి నమ్మకంతో ప్రభుత్వ సాయం కోసం దీనంగా ఎదురుచూస్తున్నారు. వృక్షాలను ఆసరా చేసుకుని 40 డిగ్రీల ఎండలో గంపుగా సేద తీరుతున్న అమాయక ఆదివాసులను పలకరించింది నినాదం ప్రతినిధి బృందం. జనాలను వీడి వనంలోకి బయలు ఎల్లిన వీరి 15 సంవత్సరాల ప్రయత్నాన్ని.. జీవన స్థితిగతులను తెలుసుకునే ప్రయత్నం చేసింది. రోజురోజుకు పెరుగుతున్న ఆధునికరణ సాంకేతిక సదుపాయాలను కాదని అరణ్యంలో జీవనం గడుపుతూ 2024లో కూడా 1980 నాటి జీవనాన్ని కొనసాగిస్తున్నారు. అక్కడి ఆదివాసి గొత్తి కోయలు, పల్లెలు దేశానికి పట్టుకొమ్మలు అన్నాడు మహాత్ముడు. కానీ అటువంటి ఆదివాసి గ్రామం పాలకులచే నిర్లక్ష్యానికి గురవుతుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆళ్లపల్లి మండల పరిధిలోని భూసరాయి, పెద్ద వెంకటాపురం, అడవి రామవరం, రాఘవపురం, గ్రామ ఆదివాసులు 15 సంవత్సరాల క్రితం బ్రతుకుతెరువుకు వలస వచ్చారు. ఐదు పది కుటుంబాలతో ప్రారంభమై వారి ప్రస్థానం నెలది 40 కుటుంబాలకు ఏర్పడి జనాభా కు చేరువైంది. ప్రపంచం నలుమూలల నుండి క్షణాల్లో వాట్స్అప్ ద్వారా ఇతర సామాజిక మాధ్యమాల ద్వారా సమాచారం అందుకుంటున్న నేటి తరుణంలో ఎవరైనా వెళ్లి సమాచారం ఇస్తే తప్ప తెలుసుకోలేని దీనవ్యవస్థలో నేటికీ బ్రతుకులు వెల్లదీస్తున్నారు అక్కడి ఆదివాసులు.

- వైద్యం అందక ఇబ్బంది పడుతున్నాం : రహదారి మాలిక సదుపాయాలు కల్పించండి

అనారోగ్యం పాలైతే వైద్యం కోసం త్రీవ సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని ఆదివాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సరైన రోడ్డు మార్గం లేక ఆసుపత్రికి చేరుకోవాలంటే వారికి డోలి లేదా ద్విచక్ర వాహనమే దిక్కు, గర్భిణీలు, వృద్ధులను ఇబ్బందులు పడుతున్నారు. అడవి ప్రాంతం కావడంతో నిత్యం విష ప్రాణులు సంతరించడంతో ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని బ్రతుకు వెలదీస్తున్నారు. తమకు రోడ్డు సౌకర్యం కల్పిస్తే ప్రాణపాయ సమయాల్లో 108 వాహనం రావడానికి వీలుగా ఉంటుందని, రావణ సౌకర్యం మెరుగుపడుతుందని తమ ప్రాణాలు నిలుస్తాయని ఆశ బాగా వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం వచ్చిందంటే విష జ్వరాలు వచ్చి ప్రాణాలు పోగొట్టుకోవాల్సిందేనని తమ కనీస వైద్య సౌకర్యాలు అందుబాటులో ఉండవని అడవి బిడ్డలు ఆవేదన చెందుతున్నారు. గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు ,చంటి పిల్లలకు పౌష్టికాహారం పొందేందుకు భూసరాయి గొత్తి కోయ కుటుంబాల ప్రజలు సైతం పక్క గ్రామానికి పెద్ద వెంకటాపురం వెళ్లాల్సి వస్తుందని తమ గ్రామంలోని మినీ అంగన్వాడి సెంటర్ ఏర్పాటు చేయాలని ఆదివాసులు కోరుతున్నారు. స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు గడుస్తున్న తమ బతుకులు మారలేదని ఆదివాసులు ఆవేదన చెందుతున్నారు.

- పనిచేయని సోలార్లు... రాఘవపురం గ్రామంలోని వలస వచ్చిన 12 ఆదివాసి గొత్తి కోయ కుటుంబాలు సోలార్లు పనిచేయక కరెంటు లేక అంధకారంలోనే జీవిస్తున్నామని ఇటువైపు ఏ అధికారులు ప్రజాప్రతితులు కన్నెత్తి చూడడం లేదని కేవలం ఎన్నికలు వచ్చినప్పుడు ప్రధాన పార్టీలు అభ్యర్థులు ఓట్ల కోసం తమ ప్రాంతానికి వస్తారని తమ బ్రతుకులు మారుస్తామని సదుపాయాలు కల్పన కృషి చేస్తామని ప్రభుత్వ పలాలను అందిస్తామని వాగ్దానాలు ఇచ్చి తర్వాత ముఖం చాటేస్తారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వ తమ ప్రాంతాన్ని గ్రామంగా గుర్తించి సోలార్ లను మరమ్మత్తులు చేయించి ఉపయోగంలోకి తేవాలని ఆదివాసి అడవి బిడ్డలు కోరుతున్నారు.

బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేసే వ్యక్తి మనకు అవసరమా

విద్యావంతుడైన రాకేష్ రెడ్డికి పట్టబడులు మద్దతు ఇవ్వాలి : మాజీ మంత్రి కేటీఆర్

ఖమ్మం మే 19, (నినాదం న్యూస్): బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేసే వ్యక్తి కన్నా, విద్యావంతుడైన రాకేశ్ రెడ్డి ని పట్టబద్దుల సభకు పంపేందుకు విద్యావంతులు సహకారం అందించాలని మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. సోమవారం శాసనమండలికి నల్లగొండ-ఖమ్మం-వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా విద్యావంతులు, ఉత్సాహవంతులు ఏనుగుల రాకేష్ రెడ్డి గెలుపును కాంక్షిస్తూ ఖమ్మం ఎస్బిఐ టి కళాశాల ప్రాంగణంలో జరిగిన సభలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారరామారావు ముఖ్య అతిథి గా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాసనసభలో లోక్ సభలో ప్రజలు ఏకపక్ష ధోరణి ఇస్తే ప్రజాస్వామ్యాన్ని సమతుల్యంగా కొలిచేందుకు శాసనమండలి ఏర్పాటు చేశారని అన్నారు. పట్టభద్రుల తరఫున, తెలంగాణ నిరుద్యోగుల తరఫున పోరాడేందుకు ఏ విధంగా ఉండాలి మీరే నిర్ణయించుకోవలని అన్నారు. మీరు పట్టం కట్టే వ్యక్తి బ్లాక్మెయిల్ రాజకీయాలు, బూతు పురాణం మాట్లాడే వ్యక్తి ఉండాలా మీరే నిర్ణయించు కొండి. రాజేష్ రెడ్డి ఒక రైతు కుటుంబం నుండి వచ్చి అందరికీ తన వంతు సహకారం అందిస్తూ స్వతహాగా ఎదిగిన వ్యక్తి. రాకేష్ రెడ్డి అమెరికాలో ఫేస్బుక్ లాంటి పెద్ద కంపెనీల్లో పని చేసిన వ్యక్తి. మనకోసం మనకు సేవ చేసేందుకు రాకేష్ రెడ్డి రాజకీయాల్లోకి వచ్చాడు.టిఆర్ఎస్ తరఫున గోల్డ్ మెడల్ సాధించిన రాకేష్ రెడ్డి ఉంటే, కాంగ్రెస్ పార్టీ తరఫున బ్లాక్ మెయిలర్ బూతులు మాట్లాడే వ్యక్తి జైలుకు వెళ్లిన వ్యక్తి ఉన్నాడు. ఆడపిల్లల గౌరవాలకు భంగం కలిగేలా చండాలం పని చేసిన వ్యక్తి పట్టభద్రులకు వెళ్లకూడదు.. ఆలోచించుకోండి. ప్రశ్నించే గొంతు శాసనమండలిలో ఉండాలి అది రాకేష్ రెడ్డి తోనే సాధ్యం.కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పే ప్రయత్నం చేస్తుందిని అన్నారు. మాజీమంత్రి పువ్వాడ కష్టపడి ఐదేళ్లు పనిచేశాడు దురదృష్టవశాత్తు ఆయన ఈ ఎన్నికల్లో ఓడిపోయారు. రాజేష్ రెడ్డి ని గెలిపించి శాసనమండలికి పంపించాలని అన్నారు.ప్రభుత్వం ఇస్తా అన్న నిరుద్యోగ భృతి, రెండు లక్షల ఉద్యోగాల గురించి రాకేష్ రెడ్డి పోరాడతారు.సమాజంలో మంచికంటే చెడు ఎక్కువగా వ్యాప్తి చెందుతుంది. సోషల్ మీడియాలో మంచి మాటలు చెప్పే రాకేష్ రెడ్డి లాంటి వ్యక్తి మాటలు ఎవరు చూడరు, తీన్మార్ మల్లన్న లాంటి వ్యక్తి బూతులు మాట్లాడితే ఎక్కువ మంది చూస్తారు. ఖమ్మం నగరం గత పదేళ్లలో సర్వాంగ సుందరంగా మారింది. 9 ఏళ్లలో మనం ఒక్క ఉద్యోగం ఇవ్వలేదని ప్రచారం చేస్తున్నారు, దేశంలో అత్యధిక ప్రభుత్వ

ఉద్యోగాలు ఇచ్చిన రాష్ట్రం తెలంగాణ. నేను రాహుల్ గాంధీ, బిజెపి నాయకులను ప్రశ్నిస్తున్న.. మేము ఇచ్చినన్ని ఉద్యోగాలు ఏ రాష్ట్రమైనా ఇచ్చిందా, ఇస్తే చూపించండి అని. రేవంత్ రెడ్డి వచ్చిన దగ్గరి నుండి ఒక్క నోటిఫికేషన్ అయిన ఇచ్చాడా.రెండు లక్షల ఉద్యోగాలు ఏమయ్యాయి అని గల్లాపట్టి అడిగే వ్యక్తి రాకేష్ రెడ్డిని అన్నారు.మనం వరంగల్ ఖమ్మం సాఫ్ట్వేర్ కంపెనీలు తీసుకొచ్చాం, వరంగల్ కు టెక్ మహీంద్రా వంటి కంపెనీలు వస్తే రేవంత్ రెడ్డి వచ్చాక అవి తిరిగి వెళ్ళిపోతున్నాయి. 2014లో మనం వచ్చేనాటికి తెలంగాణలో ఐటి విలువ 55వేల కోట్లు, మన ప్రభుత్వం దిగిపోయే నాటికి ఐటీ విలువ 2 లక్షల కోట్లు. కెసిఆర్ పంపిన చక్కటి గ్రాడ్యుయేట్ రాకేష్ రెడ్డిని ఆశీర్వదించి గెలిపించండి. ఓటు ఉన్న ప్రతి ఒక్కరూ ఓటింగ్ లో పాల్గొని మీ అభిప్రా యాన్ని, విలువైన ఓట్లు వినియోగించుకోండి. విద్యావంతులు ఓటు వేయక పోతే బ్లాక్ మెయిలర్లు, దొంగలు రాజ్యమేలుతారు. మొదటి ప్రాధాన్యత ఓటు బ్యాలెట్లో మూడో నెంబర్ లో ఉన్న రాకేష్ రెడ్డి పై వేసి గెలిపించల ని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి అజయ్ కుమార్, రాజ్యసభ సభ్యుడురవిచంద్ర,మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ తాత మధుసూదన్, మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, ఆర్ జె సి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇళ్లు, రేషన్ కార్డులు అందజేస్తాం

- సంక్షేమ పథకాల అమలులో రాజీ పడం
- తాగునీటి సమస్య లేకుండా పరిష్కరిస్తాం
- పాలేరు నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకుంటా
- రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి
- రెండో రోజు ముమ్మరంగా కొనసాగిన ప్రజల చెంతకే మీ శీనన్న కార్యక్రమం

పాలేరు మే 20(నినాదం న్యూస్): నేలకొండపల్లి మండలంలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ పక్కా ఇళ్లను మంజూరు చేస్తామని, తెల్ల రేషన్ కార్డులు అందజేస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ప్రజల చెంతకే.మీ శీనన్న కార్యక్రమంలో భాగంగా సోమవారం నేలకొండపల్లి మండలంలోని గువ్వల గూడెం, ముజ్జు గూడెం, అనాసాగరం, సదాశివపురం, పాత కొత్తూరు, నాచేపల్లి గ్రామాల్లో ప్రజలతో సమావేశమై.. స్థానిక సమస్యలు తెలుసుకున్నారు. మహిళలు, రైతులు, గ్రామ ప్రజా ప్రతినిధులతో మాట్లాడి.. ప్రధానంగా చేపట్టాల్సిన పనుల వివరాలు తెలుసుకున్నారు. గత బీఆర్ఎస్ పాలనలో కక్షపూరితంగా చాలా పనులు ఆపేశారని, ముఖ్యంగా సీసీ రోడ్లు, డ్రెయినేజీలు, ఇళ్ల స్థలాలు, పక్కా గృహాల అవసరం ఉందని ప్రజలు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే ఆయన స్పందించి.. ఎన్నికల కోడ్ ముగిశాక ఆయా పనుల నిర్వహణకు సత్వర చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజల చల్లని దీవెనలతో అసెంబ్లీ ఎన్నికల్లో మంచి విజయాన్ని అందించారని, రాష్ట్ర మంత్రిని అయ్యానని, పాలేరు నియోజకవర్గం తనకు సొంతూరు లాంటిదని.. అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టి రుణం తీర్చుకుంటానని అన్నారు.

నీటి ఎద్దడి రానీయం.. నియోజకవర్గంలో యుద్ధ ప్రాతిపదికన నీటి ఎద్దడి నివారణ చర్యలు చేపడతామని రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ముఖ్యంగా తాగునీటి సమస్య రానీయకుండా.. పనులు చేయిస్తామని తెలిపారు. ప్రజలకు సత్వర సేవ చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని, ప్రభుత్వ పథకాల అమలులో రాజీ పడకుండా ముందుకెళతామని తెలిపారు.

గత ప్రభుత్వంలో లాగా కాకుండా పేదలందరికీ ఇందిరమ్మ గృహాలు బీఆర్ఎస్ ప్రభుత్వం పేదల గూడు.. గోడును పట్టించుకోలేదని రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలోని ప్రస్తుత ఇందిరమ్మ రాజ్యంలో.. పైరవీలకు తావు లేకుండా అర్హులందరికీ గృహాలు కట్టిస్తామని అభయమిచ్చారు. ఇంటి స్థలాలు మంజూరు చేస్తామని, పట్టాలు అందజేస్తామని తెలిపారు.రాబోయే మూడు సంవత్సరాల్లో పాలేరు నియోజకవర్గంలో పేదలంతా పక్కా ఇళ్లలో ఉండాలనేదే తన లక్ష్యమని తెలిపారు. ప్రతి ఊరిలోనూ పథకాల ఫలాలు కనిపిస్తాయి.సీసీ రోడ్లు, డ్రెయినేజీల నిర్మాణం చేస్తామని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గత పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, ఎన్నికల కోడ్ ముగిశాక అర్హులను ఎంపిక చేస్తామని తెలిపారు. వైద్యం, విద్యకు ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని చెప్పారు.

ప్రజలే నా బలం.. తాను ఎప్పుడూ ప్రజల్లోనే ఉంటానని, వారే తన బలమని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.ఎన్నికలు, ఉన్నా లేకపోయినా.. జనం బాగోగులు తెలుసుకుంటానని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మాదిరిగా కక్షపూరిత రాజకీయాలు ఉండవని అన్నారు.

మానరసన్న కళ్యాణానికి రండి

విప్‌కు ఆహ్వానం పలికిన ఆలయ కమిటీ

ధర్మారం మే 20 (నినాదం న్యూస్): మండలంలోని పత్తిపాక గ్రామంలో ప్రతి ఏట నిర్వహిస్తున్న లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణం ఈ సంవత్సరం తో 25 సంవత్సరాలు పూర్తి కొంటోంది. మంగళవారం కళ్యాణానికి పాలపోరక బుధ వారం రోజు స్వామివారి కల్యాణం , గురువారం రోజు రథోత్సవం కార్యక్రమాలు జరుగుతాయని ఈ కళ్యాణానికి మీరు తప్పకుండా రావాలని గ్రామస్తులు ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు ,స్వామివారి పత్రిక అందజేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పత్తిపాక సింగిల్ విండో చైర్మన్ నోముల వెంకటరెడ్డి , ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు ఏదుల్ల అంజయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బద్దం నరసింహారెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ బద్దం రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ నీలం నరసయ్య, కాంగ్రెస్ నాయకులు బద్దం మోహన్ రెడ్డి, నాయకం పల్లె మాజీ ఉపసర్పంచ్ రవి నాయక్ , కొమరయ్య నాయక్ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

అన్న ప్రసాదన్న వితరణ

అల్వాల్, మే 20 (నినాదం న్యూస్): అల్వాల్ పట్టణంలో టెంపుల్ అల్వాల్లో గల ఉమాచంద్రమౌళీశ్వర శివాలయంలో సోమవారం అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. ప్రతి సోమవారం అన్న ప్రసాద వితరణ ఉంటుందని భక్తులు ఎవరైనా విరాళాలు అందజేయదలుచుకుంటే ఆలయంలో సంప్రదించాలని నిర్వాహకులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

కన్నుల పండుగగా శ్రీ మల్లికార్జున స్వామి వార్షికోత్సవ వేడుకలు

ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆలయ కమిటీ సభ్యులు

కుత్బుల్లాపూర్, మే 20 (నినాదం న్యూస్) :కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ మెట్కాని గూడలో వెలసిన శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ 12వ వార్షికోత్సవ వేడుకలు కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఆలయ కమిటీ సభ్యులు తమ కుల బాంధవులతో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు, హోమము క్రతువు వంటి కార్యక్రమాలు పూర్తి చేశారు. శ్రీ మల్లికార్జున స్వామి వారి కరుణాకటాక్షాలతో ప్రజలందరూ సుభిక్షంగా ఆయురారోగ్యాలతో ఉండేలా ఆశీస్సులు అందించాలని ప్రజలకు కావలసిన నీటి ఎద్దడి లేకుండా ఉండుటకు కావలసిన వర్షాలు కురిసేలా చూడాలని మల్లికార్జున స్వామి వారిని ఆలయ కమిటీ సభ్యులు వేడుకున్నట్లు పిఎసిఎస్ సభ్యులు పరుశ శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు శ్రీనివాస్ యాదవ్, మల్లేష్ యాదవ్, నాగేష్, గోపాల్ యాదవ్, బాల మల్లేష్ యాదవ్, అశోక్ యాదవ్, యాదవ కుల బాంధవులు, భక్తులు పాల్గొన్నారు.

అలయన్స్ క్లబ్ రీజినల్ చైర్మన్‌గా తాళ్లపల్లి సురేందర్ గౌడ్

ధర్మారం అలయన్స్ క్లబ్ అధ్యక్షునిగా మామి డి శెట్టి శ్రీనివాస్

ధర్మారం మే 20 (నినాదం న్యూస్): మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన తాళ్లపల్లి సురేందర్ గౌడ్ మంచిర్యాల జిల్లా 258 రీజనల్ చైర్మన్గా మరియు ధర్మారం మండల కేంద్రానికి చెందిన మామిడిశెట్టి శ్రీనివాస్ మండల అధ్యక్షునిగా నిన్న రాత్రి కరీంనగర్ కోతి రాంపూర్ లో 24 25 సంవత్సరానికి ?137 కరీంనగర్ ప్రావిన్స్ గాను మంచిర్యాల జిల్లా సంయుక్తంగా నిర్వహించిన నూతన క్యాబినెట్ ప్రమాణ స్వీకారోత్సవం కార్యక్రమం ఇన్స్టాలేషన్ కమిటీ చైర్ పర్సన్ మరియు కార్యక్రమం ముఖ్య అతిథి అలయన్స్ అంతర్జాతీయ కమిటీ చైర్మన్ డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్ మరియు బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ సిరిపురం సత్యనారాయణ ఆధ్వర్యంలో బాధ్యతలు చేపట్టారు. నూతనంగా రీజినల్ చైర్మన్ గా పదవి భద్రి చేపట్టి సందర్భంగా తాళ్లపల్లి సురేందర్ గౌడ్ మాట్లాడుతూ అంచలంచలుగా అనతి కాలంలోనే ఎన్నో సేవలు అందిస్తూ క్లబ్ అధ్యక్షులుగా జిల్లా 258 జోన్ చైర్మన్గా మూడు సంవత్సరాల కాలంలోనే రీజినల్ చైర్మన్ పదవి బాధ్యతలు చేపట్టడం చాలా సంతోషంగా ఉందని ఆయన ఈ సందర్భంగా అన్నారు. అలాగే మండల అలయన్స్ క్లబ్ అధ్యక్షులు మామిడి శెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ క్లబ్ కు రెండుసార్లు సెక్రెటరీ బాధ్యతలు చేపట్టి ఈ సంవత్సరం క్లబ్ అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించినందుకు చాలా సంతోషంగా ఉందని ధర్మరం మండలానికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు బైరి శివ నేత బైరి చంద్రమౌళి నేత కోలా అన్నారెడ్డి ఈద కుమారస్వామి పసుల సతీష్ పు లాల శ్యామ్ డాక్టర్ గాలిపెల్లి నాగేశ్వర్ శరిమల వెంకటేశ్వర్లు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నాగులవంచ వాసికి బంగారు పతకం

ఖమ్మం ప్రతినిధి మే 20(నినాదం న్యూస్): నాగులవంచ గ్రామానికి చెందిన చెట్టు పోగు.. సింహాద్రి తన ఊరు పేరు ను యావత్ భారతదేశానికి పరిచ యం చేశాడు, ఖమ్మం జిల్లా చింతకాని మండలం కు చెందిన చెట్టు పోగు సింహాద్రి కు జాతీయ స్థాయిలో నిర్వహించిన పరుగు పందేంలో ఎబవ్ 19 , 1600 మీటర్ల పరుగుపందెంలో బంగారు పతకం దక్కింది , చెట్టు పోగు వీరబాబు దేవమణి దంపతుల కుమారుడు సింహాద్రి పదో తరగతి వరకు గవర్నమెంట్ పాఠశాలలో చదివాడు ఇంటర్ నాగలవంచ గవర్నమెంట్ కళా శాలలో చదివాడు ఇటీవల కాలం లో వరంగల్ లో అగ్నివీర్ డిఫెన్స్ అకాడమీ లో ఆర్మీ శిక్షణ పొందుతూ ఈ తరుణంలో ఢిల్లీ లో నిర్వహించిన ఫిట్ ఇండి యా ఫెడరేషన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో పరుగు పందెం పోటీలు నిర్వహిస్తున్నట్లు తన అకాడమీ, కోచ్ ద్వారా.తెలుసుకొని ఢిల్లీ కి వెళ్లి పోటీలో పాల్గొన్నాడు. మే 18 నుండి 21 వరకు ఢిల్లీలో పోటీలు జరిగాయి ,దేశం లో వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన యువకుల తో పోటీ పడి తన ప్రతిభ తో మొదటి స్థానం లో నిలిచిన చెట్టు పోగు సింహాద్రికి జాతీయ స్థాయి లో పరుగు పందెం లో మొదటి స్థానం సాధించినందుకు అంతర్జాతీయ పరుగుపందెంలో ను జూన్ 20 నుండి 25 వరకు జరుగుతున్న అంతర్జతీయ స్థాయిలో సెలెక్ట్ అయ్యానని సంతోషం వ్యక్తం చేశారు.

అనారోగ్య బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

బాధిత కుటుంబానికి ప్రమాద బీమా చెక్కు అందజేత

కొల్చారం 20 మే నినాదం న్యూస్: పలు కారణాలతో ఇటీవల తీవ్ర అస్వస్థతకు గురైన పలువురు బిఆర్ఎస్ నాయకులను నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి పరామర్శించారు. మెదక్ జిల్లా మండల కేంద్రమైన కొల్చారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు పిఎసిఎస్ చైర్మన్ నాగూరి మనోహర్, నాయకుడు చౌరి గారి నర్సింలు ఇటీవల అనారోగ్య బారిన పడగా, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఉపసర్పంచ్ ఎండుగుల కృష్ణ తండ్రి సత్యనారాయణ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. కాగా సోమవారం కొల్చారంలో పర్యటించిన నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి బాధిత కుటుంబాలను పరామర్శించింది. ఇదే గ్రామానికి చెందిన మాజీ వార్డు మెంబర్ ఎండి మహమ్మద్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మోటార్ సైకిల్ పై నుండి పడి మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే మృతుని భార్య బిబి బేగం కు రెండు లక్షల రూపాయల బి ఆర్ ఎస్ పార్టీ సభ్యత్వ భీమా చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు మాజీ ఉపసర్పంచ్ లు చెన్నయ్య, చౌరి గారి రాములు, ఎండుగుల కృష్ణ, పాండ్ర వెంకటేశం, వడ్ల ప్రభాకర్, నేరళ్ల చంటయ్య, చౌరి గారి భాస్కర్, శేకులు తదితరులు ఉన్నారు.

ప్రేమేందర్ రెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపించాలి

- బొలిశెట్టి కృష్ణయ్య

మునగాల,మే 20 (నినాదం న్యూస్): నల్గొండ, వరంగల్, ఖమ్మం ఎమ్మెల్సీ బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న ప్రేమేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓ బి సి రాష్ట్ర అధికార ప్రతినిధి, మునగాల మండల బిజెపి కోఆర్డినేటర్ బొలిశెట్టి కృష్ణయ్య అన్నారు. సోమవారం మునగాల మండల కేంద్రంలో బిజెపి పార్టీ కార్యాలయంలో క్రియాశీల కార్యకర్తలకు ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో దిశా నిర్దేశం చేశారు. ఈకార్యక్రమానికి మునగాల మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు బద్రంరాజు కృష్ణప్రసాద్, మండల ప్రధానకార్యదర్శి వేముల వీరబాబు,మండల ఉపాధ్యక్షులు మండవ సైదులు,మైలారిశెట్టి నాగేశ్వరరావు,గోవిందచారి, తదితరులు పాల్గొన్నారు.

సంపాదకీయం

గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేయాలి

తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు, ఆ తరవాత పార్మలెంట్ ఎన్నికలు కూడా ముగిసాయి. జూన్ 4న ఫలితాలు వెలువడనున్నాయి. ఈ క్రమంలో తెలంగాణ మరో ఎన్నికల సమరానికి తెరలే వనుంది. స్థానిక సంస్థల ఎన్నికలు జరుగనున్నాయి. సర్పంచ్, మంగలాలు, జడ్పీల ఎన్నికలు జరుగనున్నాయి. ఈ ఎన్నికలు కూడా అధికార కాంగ్రెస్‌కు, విపక్ష బిజెపి, బిఆర్ఎస్‌లకు కీలకం కానున్నాయి. కిందిస్థాయిలో పట్టు సాధించాలంటే ఈ ఎన్నికల్లో సీట్లు సాధించాల్సి ఉంటుంది. ఈ క్రమంలో అధికార కాంగ్రెస్ పాలనాతీరులో మార్పు రావాల్సి ఉంది. మూస పాలనకు, తాయిలాలకు దూరంగా ఉండాలి. గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేసేలా కార్యక్రమాలు ఉండాలి. కొత్తగా రేషన్ కార్డులు ఇస్తామంటున్న ప్రభుత్వం..ఉన్న రేషన్ కార్డుల్లో నకిలీవెన్ని అన్న గుర్తింపు చేయాలి. రేషన్ కార్డుల ఏరివేత తరవాతనే కొత్త రేషన్ కార్డులు చేపట్టాలి. లాగే బియ్యం ధరలు మండిపోతున్న వేళ..కిలో రూపాయి బియ్యం పథకాన్ని సమీక్షించాలి. రూపాయికి కొత్తిమీర కూడా రాని ఈ రోజుల్లో ఇంకా ఈ పథకాలన్ని కొనసాగించడం సరికాదు. ఇకపోతే గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు పట్టుగొమ్మగా ఉన్న గ్రామలను అభివృద్ధి పరచి, సర్పంచ్‌లను బాధ్యులను చేసేలా కార్యక్రమాల రచన జరగడం లేదు. గ్రామస్థాయి నుంచి ప్రణాళిక సాగివుంటే గ్రామాలు బాగుపడి రాష్ట్రం, దేశం బగుపడేది. కానీ అలాంటి ఆలోచన కార్యరూపం దాల్చడం లేదు. అన్నీ సచివాలయం నుంచి సిఎంల పర్యవేక్షణలో జరగడం వల్ల గ్రామాలు వట్టిపోవడానికి కారణం అవుతున్నాయి. గ్రాసమస్థాయిలో ప్రణాళికలు రచించి అమలయ్యేలా కార్యాచరణ సాగేలా కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యంగా సిఎం రేవంత్ రెడ్డి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి. ఆర్థికంగా పంచాయితీలు బలోపేతంగా లేకపోవడంతో పాటు, సర్పంచ్‌లు కూడా బాధ్యతారహితంగా వ్యవహరించడం వల్ల గ్రామాల్లో పక్కాగా ప్రణాళికలు జరగడం లేదు. కేంద్రం నేరుగా నిధులు ఇస్తోంది. అయినా వాటిని పక్కదారి పట్టిస్తున్నారు. వివిధ పథకాలతో సర్పంచ్‌లకు బాధ్యత లేకుండా చేస్తున్నపెత్తనాన్ని తగ్గించుకుని, స్థానిక సంస్థలకు రాజీవ్ హయాంలో ఇచ్చి సవరణల ప్రకారం అధికారాలను బదిలీ చేయాలి. సమాంతర వ్యవస్థలను ఏర్పాటు చేయడం సరికాదు. ఎపిలో వలంటీర్ల వ్యవస్థ ద్వారా గ్రామా సర్పంచ్ వ్యవస్థను భ్రష్టు పట్టించారు. సర్పంచ్‌లకు బాధ్యతలు లేకుండా చేయడం సరికాదు. ఎపిలో ఆర్బీకెలతో పెత్తనం సాగిస్తున్నారు. ఎన్నికైన సర్పంచ్‌లను డమ్మీలుగా చేస్తూ..వారికి నిధులు కేటాయించకుండా..వారిని పనిచేయనీయకుండా పెత్తనం చెలాయిస్తున్న తీరు వల్ల గ్రామాల సమగ్ర అభివృద్ధికి నోచుకోవడం లేదు. గ్రామాలకు ఏమి అవసరమన్నది గుర్తించి నిధులు విడుదలచేసి, అమలు చేయించేలా కార్యాక్రమాలు సాగివుంటే ఆర్థికవ్యవస్థ ఎప్పుడో బలోపేతం అయ్యేది. గ్రామాల్లో సర్పంచ్‌లు పటిష్టంగా పనిచేయడంతో పాటు ప్రణాళికలు సిద్ధం చేసేలా అధికారులు కార్యాచరణ సిద్ధం చేయాలి. అప్పుడే ఆశించిన లక్ష్యం నెరవేరుతుంది. గ్రామాలను పటిష్టపాలనా కేంద్రలుగా తీర్చి దిద్దాలి. గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి ఉద్యోగులను పనిచేసేలా చేయాలి. అలాగే పనులకు సంబంధించి గ్రామాల్లో తీర్మానం చేయించి అమలు చేయించాలి. సిఎం స్థాయిలో కేవలం పర్యవేక్షణ మాత్రమే ఉండాలి. కార్యక్రమాలు నిరంతరాయంగా జరిగేలా అవసరమైతే ప్రణాళికలను అమలు చేయాలి. అందుకు అనుగుణంగా కార్యాచరణ ఉండాలి. గ్రామాలను యూనిట్‌గా కార్యక్రమాల రచన సాగాలి. ప్రతి పనికీ సర్పంచ్‌లను, గ్రామ వార్డు సభ్యులను బాధ్యులను చేయాలి. అప్పుడే ఏ పథకం అయినా ఆశించన ఫలితం సాధిస్తుంది. అలాగే ఎన్ని కార్యక్రమాలు చేపట్టినా పారిశుధ్య కార్యక్రమాలు ముందుకు సాగడం లేదు. ప్రధానంగా పారిశుధ్యం అన్నది పంచాయితీల సామాజిక బాధ్యతగా చేయాలి. స్వచ్ఛత అన్నది వ్యక్తిగతమైన శ్రద్ధకు సంబంధించినదే అయినా ఇతర దేశాలతో పోలిస్తే భారత్‌లో ఇలాంటి శ్రద్ధ తక్కువనే చెప్పాలి. ఇప్పటికీ ఆరుబయట మల విసర్జన అన్నది అలవాటుగా కొనసాగుతోంది. నిత్యం టీవీల్లో పత్రికల్లో ప్రకటనల ద్వారా ప్రజల్లో చైతన్యానికి కృషి చేస్తున్నా వ్యక్తిగత మరుగదొడ్ల నిర్మాణాలు పూర్తి కావడం లేదు. అనారోగ్యాల బారిన పడుతున్నా ప్రజలు ఇందుకు కారణాలు అపరిశుభ్రత అని గ్రహించడం లేదు. వ్యక్తిగత మరుగుదొడ్ల కు 12వేల ఆర్థిక సాయం అందిస్తున్నా గ్రామాల్లో ప్రజలు వెంటనే మరుగదొడ్లు నిర్మించుకునేందుకు ముందుకు రావడం లేదు. దీనికి ప్రజలతో పాటు ప్రభుత్వాల వైఫల్యం కూడా ఉంది. గ్రామాలను యూనిట్‌గా చేసి సర్పంచ్‌లకు బాధ్యత అప్పగించి ఉంటే ఇది వందశాతం సక్సెస్ అయ్యి ఉండేది. కానీ గ్రామస్థాయిలో పనులకు సర్పంచ్a`లను బాధ్యులను చేయడం లేదు. అందుకే వ్యక్తిగత మరుగుదొడ్లకు ఆర్థిక చేయూత నిచ్చినా గ్రామాల్లో ప్రజల్లో పెద్దగా స్పందన రావడం లేదు. సర్పంచ్‌లకు బాధ్యతలు అప్పగించి గ్రామకమిటీ ద్వారా ఈ వ్యవహారం నడిపించివుంటే బాగుండేది. ఈ విషయంలో ఇరు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు విఫలం అయినట్లే. ఏ గ్రామానికి ఆగ్రామ సర్పంచ్‌ను బాధ్యుడిని చేస్తే సరిపోయేది.పారిశుద్యం, వీధులు శుభ్రంగా ఉంచుకోవడం, చెత్తాచెదారం ఎక్కడపడితే అక్కడ వేయడం, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించడం తదితర అంశాలు సామాజిక బాధ్యత కావాలి. ఈ రకమైన చైతన్యం కోసం ఉద్యమించాల్సి ఉంది. పంచాయతీల్లో జనాభాకు సరిపడా పారిశుధ్య కార్మికులు లేకపోవడంతో పల్లెలో పారిశుద్యం పడకేసింది. ప్రధానంగా అన్ని పనులను ప్రభుత్వంమే చేస్తుందన్న ధీమాలో ప్రజలు ఉన్నారు. పరిశుభ్రత లోపించిన కారణంగానే వ్యక్తిగతంగానే గాక పరిసరాల శుభ్రతా లోపించి అతిసారం, కలరా వంటి వ్యాధులు పెచ్చరిల్లుతున్నాయి. మురికివాడల వద్ద ఖాళీ ప్రదేశాలు, పొలం ప్రాంతాలు, గ్రామాల శివారు స్థలాలు, రైలు పట్టాల పరిసరాల్లో కాలకృత్యాలు హానికరంగా పరిణమిస్తున్నాయి. గ్రామ పంచాయతీల్లో సరిపడా పారిశుధ్య సిబ్బంది లేకపోవడం సమస్యలకు కారణమవుతోంది. ఎక్కడి చెత్త అక్కడే పేరుకు పోతోంది. చాలా పంచాయతీల్లో పారిశుధ్య కార్మికులకు ప్రతినెలా వేలాది రూపాయల వేతనాలుగా అందిస్తున్నారు. అయినా మార్పులు కానరావడం లేదు. ఓటుబ్యాంక్ రాజకీయాల కారణంగా ప్రజలు అచేతనంగా తయారయ్యారు. వారిని బాధ్యులను చేసేలా చర్యలు ఉండడం లేదు. సర్పంచ్‌లను, పంచాయితీల పాలకవర్గాలను విశ్వాసంలోకి తీసుకుని వారిని బాధ్యులను చేసినప్పుడే గ్రామాల రూపురేఖలు మారగలవు. ఆర్థికంగా బలోపేతం కాగలవు.

పంచాయతీలను బలోపేతం చేయాలి

సర్పంచ్‌లను విశ్వాసంలోకి తీసుకోవాలి

గ్రామాల్లో ఉపాధి పనులను జోడించాలి

హైదరాబాద్:

పంచాయితీరాజ్ చట్టాన్ని బలోపేతం చేసి, పంచాయితీ రాజ్ విధులను సర్పంచ్‌కు బదిలీ చేసి గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పరిపుష్టం చేసేలా చూడాల్సిఉంది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో సమాంతర వ్యవస్థలను ఎత్తివేయాలి. కమిటీలు, వలంటీర్లతో సర్పంచ్‌ల బాధ్యత పూర్తి తగ్గిపోయింది, కులవృత్తులను,గ్రామాల్లో ఉపాధి అవకాశాలను పెంపొదిస్తే తప్ప మార్పు కానరాదని పలువురు ప్రముఖులు చెబుతున్నారు. వ్యవసాయాధారిత పరిశ్రమలను పెద్ద ఎత్తున ప్రోత్సహించారు. గ్రామాలకు ముఖ్యంగా సర్పంచ్‌లకు విధులు,నిధులు ఇస్తేనే ఇది సాధ్యమని గుర్తించాలి. గ్రామాలను యూనిట్‌గా చేసి కార్యక్రమాలను రూపొందించుకునే వెసలుబాటు సర్పంచ్‌లకు ఉండాలి. పల్లెలో చేపడుతున్న ఏ కార్యక్రమం అయినా, అంతా అధికారుల పర్యవేక్షణలోనే సాగుతోంది. గ్రామాల్లో సర్పంచ్‌ల బాధ్యత నామమాత్రంగా ఉంటోంది. వారికి బాధ్యత అప్పగిస్తే పన్నుల వసూళ్లు మొదలు కార్యక్రమాల అమలు వరకు వారికి స్వేచ్ఛతో పాటు బాధ్యత కూడా ఉంటుంది. పనులు చేయని సర్పంచ్‌లను చట్టబద్దంగా శిక్షించేలా చట్టం రూపొందించిన ప్రభుత్వం నిధుల కోసం కేంద్రంపై ఆధారపడాల్సి వస్తోంది. గ్రామాల్లో పన్నులు ఇతరత్రా రూపంలో వస్తున్న ఆదాయం సరిపోవడం లేదు. గ్రామాల్లో ఆర్థిక కార్యకలాపాలు పెరిగితే తప్ప నిధులు సమకూరవు. అలాగే కేంద్రం అమలు చేస్తున్న ఉపాధి హామీలో పారిశుద్ధ్య పనులు చేర్చడంతో గ్రామ పంచాయతీలకు ఆర్థిక భారం తప్పుతుంది. గ్రామాల పరిధిలో అన్నీ సర్పంచ్‌ల ఆధ్వర్యంలో జరిగేలా చట్టసవరణ జరగాలి. గ్రామాల్లో జరిగే ప్రతి పని పంచాయితీల ఆధ్వర్యంలో జరిగేలా, దాని పరిధిలోనే అధికారులు పనిచేసేలా చూడాలి. అప్పుడే గ్రామాలు ఆర్థికంగా బలపడడంతో పాటు కార్యక్రమాలు ముందుకు సాగుతాయి. గ్రామాలు స్వయం సమృద్ధి సాధిస్తాయి. ఇకపోతే పారిశుద్ధ్య పనుల్లో ఉపాధి కూలీల ఏర్పాటుతో పంచాయతీలకు ఆర్థిక భారం తగ్గుతుంది. పంచాయతీలకు వచ్చే నిధులు, ఆదాయాన్ని గ్రామాభివృద్ధికి వినియోగించుకోవచ్చని నిపుణులు అంటున్నారు. ఉపాధిహామీ పథకాన్ని సద్వినియోగం చేసుకుకోవాలన్న సర్కార్ నిర్ణయంతో గ్రామాల్లో పారిశుద్యం వెల్లివిరియనుంది. ఈ పథకంలో ఇప్పటి వరకు చేస్తున్న పనుల్లో గ్రామీణ పారిశుధ్యాన్ని జోడిరచడం ద్వారా గ్రామాల్లో విప్లవాత్మక మార్పులకు నాంది పలకాలి. ఉపాధి హామీ పనుల్ని విస్తృతం చేయాలని, అందులో భాగంగా పంచాయతీల్లో పారిశుద్ధ్య పనులను ఉపాధి కూలీలతో నిర్వహించాలని ఎప్పటినుంచో కోరుతున్నారు. ఫలితంగా ప్రస్తుతం గ్రామాల్లో నెలకొన్న అస్తవ్యస్త పరిస్థితుల్లో మార్పు రానుంది. వాస్తవానికి పంచాయతీలకు లభించే సాధారణ నిధుల నుంచి 30 శాతం వరకు పారిశుద్ధ్యానికి ఖర్చు చేయాలనే నిబంధన గతంలో ఉండేది. తర్వాత దాన్ని 50 శాతానికి పెంచారు. అంటే పంచాయతీకి వస్తున్న ఆదాయంలో సగం పారిశుద్ధ్యానికే వెచ్చిస్తున్నారు. ఫలితంగా గ్రామాల్లో అభివృద్ధి పనులు జరగడంలేదు. అధికారులు తాజాగా తీసుకున్న నిర్ణయంతో పంచాయతీలు బలోపేతం కావడం తోపాటు వాటికి ఆర్థిక భారం కూడా తప్పుతుంది. కొత్తగా ఉపాధి కూలీలను పారిశుద్ధ్య పనుల్లోకి తీసుకుంటే గ్రామాల్లో పేరుకుపోతున్న చెత్త నిల్వలను తరలించే వీలుంటుంది. ఈక్రమంలో అధికారులు పారిశుద్ధ్య పనుల్లో ఉపాధి కూలీలను వినియోగించుకోవాలని కోరుతున్నారు.ఈ నిర్ణయంతో అటు కూలీలకు పని దొరకడంతో పాటు పల్లెలు పరిశుభ్రంగా మారే అవకాశం ఉంది. గ్రామాల పరిధిలో కూలీలకు ఏం పని చూపించాలని భావిస్తున్న ఉపాధి సిబ్బందికి అధికారుల నిర్ణయం ఊరటనిస్తోంది. అంతేకాకుండా చెరువుల్లో గుర్రపు డెక్క తొలగింపు, పూడికతీత, భూములు చదును చేయడం, నీటి తొట్లు, పొలాల్లో కుంటలు, చెక్‌డ్యాంల నిర్మాణం తదితర పనుల ద్వారా ఉపాధి కూలీలకు వంద రోజుల పనులు కల్పించ వచ్చని అధికారులు పేర్కొంటున్నారు. ఉపాధి హామీ పథకంలో పారిశుద్ధ్య పనులు చేయించాలనే ఆలోచన మంచి నిర్ణయమని సర్పంచులు సైతం అంగీకరిస్తున్నారు. దీనివల్ల ప్లలెలు పరిశుభ్రంగా మారతాయి. పంచాయతీలకు ఆర్థిక భారం తప్పుతుంది. గ్రామ పంచాయతీల్లో ఇదివరకే డంపింగ్ యార్డుల నిర్మాణ పనులను ఉపాధి కూలీలతో చేపడుతున్నారు. పంచాయతీ పారిశుద్ధ్య పనులనూ పథకం పరిధిలోకి తీసుకొచ్చేందుకు అధికారులు నిర్ణయం తీసుకోవడంతో కూలీలకు వంద రోజులు సమృద్ధిగా పనులు కల్పించవచ్చని ఉపాధి సిబ్బంది చెబుతున్నారు. ఇంతకాలం వంద రోజుల పనులు చేపట్టని కూలీలకు ఏవిధంగా పని చూపించాలనే ఆలోచిస్తున్న ఉపాధి సిబ్బందికి అధికారుల నిర్ణయం వూరటనిస్తోంది. కూలీలకు ప్లలెల్లోనే పారిశుద్ధ్య పనులు చూపించవచ్చు. అలాగే చెరువుల్లో గుర్రపుడెక్క తొలగింపు, పూడికతీత, భూములు చదును చేయడం, నీటి తొట్లు, పొలాల్లో కుంటలు, చెక్‌డ్యాంల నిర్మాణం తదితర పనులతో ఉపాధి కూలీలకు వంద రోజుల పనులు కల్పించవచ్చని అధికారులు పేర్కొంటున్నారు.

సేంద్రీయ ఎరువుల సేద్యంతోనే భూసారం

వర్మీ కంపోస్టుకు ప్రాధాన్యం ఇవ్వాలి

సాగు ఖర్చులు తగ్గించుకోవచ్చంటున్న అధికారులు

గుంటూరు:

రసాయన ఎరువుల వినియోగం తగ్గించి మట్టిలో పోషకాలను పెంచేందుకు కృషిచేయాలని జిల్లా వ్యవసాయా అధికారులు సూచిస్తున్నారు. రసాయన ఎరువుల వినియోగం పెరిగి భూమికి తీవ్ర నష్టం ఏర్పడుతుందన్నారు. అన్నదాతలు ఈ విషయాన్ని గుర్తించి రసాయన ఎరువులకు బదులు సేంద్రీయ ఎరువులతో పంటలు సాగు చేయాలన్నారు. రైతన్నలు మట్టిని కాపాడితే సమాజాన్ని కాపాడినవారు అవుతారన్నారు. అవసరమైన దానికంటే ఎక్కువ మోతాదులో రసాయన ఎరువులు వాడకం వల్ల భూసారం కోల్పోయి పంట నాణ్యత హీనంగా వస్తుందన్నారు. తద్వారా ఆ పంటను స్వీకరించిన ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారన్నారు,. వ్యవసాయ శాఖ ద్వారా భూసార పరీక్షలు చేయించుకుని రైతులు తమ పోలాల్లో ఏ పోషకాలు లోపించాయో తెలుసుకోవచ్చన్నారు. అవసరమైనంత మేరకు నత్రజని పోటాష్‌లు, వినియోగించాలన్నారు అంతేకాకుండా భూమి యొక్క బౌతిక రసాయన స్థితిని బట్టి ఆభూమిలో ఏయే పంటలు పండుతాయి అనే విషయాన్ని కూడా తెలుసుకునే వీలుకలుగుతుందన్నారు. అధిక మొత్తంలొ రసాయనాలు వాడి భూమిలోని పోషకాలు తగ్గించకుండా భూమిని జాగ్రత్తగా కాపాడు కోవాల్సిన అవసరం రైతులపై ఉందన్నారు. భూసారం తగ్గకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు ముందుగానే తెలుసుకుని వాటిని అవలంబించాలన్నారు. భూమి ఆరోగ్యంగా ఉంటేనే నాణ్యమైన పంటు పండే అవకాశం ఉందన్నారు. పంటకు కావాల్సిన పోషకాలను భూమి ఇస్తుందని భూమిని ఆరోగ్యంగా ఉంచేందుకు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వర్మికంపోస్ట్ సబ్సిడీని వినియోగించుకోవాలన్నారు. ఇదిలావుంటే మండల స్థాయిలో, గ్రామీణ స్థాయిలో కూడా ప్రైవేట్ వ్యక్తులు మట్టి తవ్వేందుకు ప్రయత్నాలు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అంటున్నారు. వర్మికంపోస్టు యూనిట్లు కావల్సిన రైతులు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఉద్యాన పంటల సాగులో రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రియ ఎరువులను వాడేందుకు ప్రభుత్వం రాయితీపై వర్మీకంపోస్టు యూనిట్లను మంజూరు చేస్తోంది. ప్రధానంగా ఆకుకూరలు, పండ్లు, కూరగాయల పంటలలో రసాయనాల వాడకం తగ్గించడం ద్వారా ప్రజలకు మేలైన కూరగాయలు అందేలా చేయాలని చూస్తున్నారు. ఈ విషయాన్ని వ్యవసాయ శాస్త్రవేత్తలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. దీనికి స్పందించిన ప్రభుత్వం ఉద్యాన పంటలు సాగులో కంపోస్టు ఎరువుల వాడకాన్ని పెంచేందుకు చర్యలు చేపట్టింది. ముందుగా ఉద్యాన పంటలు సాగు చేస్తున్న ఎస్సీ, ఎస్టీ వర్గానికి చెందిన రైతులకు రాయితీపై వర్మికంపోస్టు యూనిట్లను మంజూరు చేస్తున్నట్లు వరంగల్ అర్బన్, రూరల్ జిల్లాల ఉద్యానశాఖ అధికారి తెలిపారు. ముందుగా దరఖాస్తు చేసుకున్న వారికి ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు. దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వ్యక్తిగత మరుగుదొడ్లపై అవగాహన కరవు

ప్రకటనలు ఇస్తున్నా ఫలితం రావడం లేదు

ప్రజల్లో కానరాని నిత్య చైతన్యం

హైదరాబాద్, నినాదం:

దేశవ్యాప్తంగా వ్యక్తిగత మరగుదొడ్ల నిర్మాణం కోసం ప్రచారం ఉధృతం చేసినా ఆశించన లక్ష్యాన్ని చేరుకోవడం లేదు. గ్రామసీమల్లోని 42 శాతం జనాభాకు నేటికీ మరుగుదొడ్లు కరవైన పరిస్థితిలో, కేంద్రంతో పాటు రాష్ట్రప్రభుత్వాలూ వాటి నిర్మాణ నిర్వహణల్ని ఓ సవాలుగా భావిస్తున్నాయి. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ముఖ్యంగా తెలంగాణలోని మెదక్‌తో సహా ఎనిమిది జిల్లాల్ని ఓడీఎఫ్‌లుగా ప్రకటించింది. వార్డు కమిటీలు, స్వయంసహాయక సంఘాలు, పట్టణ సమాఖ్యల ఉమ్మడి కృషితో జనగామ అనతికాలంలోనే లక్ష్యం సాధించింది. కూలిపనులు చేసి సంపాదించిన సొమ్ముతో మరుగుదొడ్లు నిర్మించుకొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందు వాసులు ఇతర ప్రాంతాలవారికి ఆదర్శ ప్రాయులయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో 46శాతం ప్రజలు మరుగుదొడ్లు ఉపయోగిస్తున్నారు. దీనికి తోడు పరిశుభ్రతకు సంబంధించిన పనులు తమకు సంబందించినవి కావన్న ధోరణిలో ప్రజలు ఉన్నారు. పరిశుభ్రతా సాధనలో భాగంగా, శౌచాలయ వ్యవస్థపై ఎనలేని కేంద్రం శ్రద్ధ చూపుతోంది. బహిరంగ మలవిసర్జన రహిత ఊళ్లు, ఇంటింటా మరుగుదొడ్లు' ధ్యేయంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్యక్రమాలు చేపట్టి ఇప్పటికి మూడేళ్లు గడిచాయి. ఏపీ ప్రభుత్వం వివిధ విభాగాలతో ప్రచార బృందాల్ని ఏర్పాటు చేసి, మారుమూల గ్రామాలకీ పంపించీ అవగాహన పెంచేందుకు కృషిచేసింది. ఏపీలోని 1410 గ్రామాలు బహిర్భూమి సమస్య నుంచి సంపూర్ణంగా బయట పడ్డాయని కేందప్రభుత్వ ఆధ్వర్యంలోని పారిశుద్ధ్య మంత్రిత్వశాఖ ఇదివరకే వెల్లడిరచింది. ఏపీలో ఇప్పటికే లక్షల నిర్మాణాలు పూర్తయ్యాయి. వాటి ఏర్పాటు తో పాటు వినియోగమూ ముఖ్యమంటూ వందల సంఖ్యలో సదస్సులు నిర్వహించారు. పాఠశాలల్లో మరుగదొడ్ల ఏర్పాటును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తొలి ప్రాథమ్యంగా ప్రకటించింది. నాడునేడుతో పాఠశాలలను అభివృద్ధి చేసింది. ప్రభుత్వాల, ప్రజల ఆలోచనా ధోరణిని బట్టే శౌచాలయ నిర్మాణ పక్రియ ముందుకు సాగుతుంది. ఉమ్మడి భాగస్వామ్యమే స్వచ్ఛతను, శుభ్రతను సాకారం చేస్తుంది.అందుకు అనుగుణంగా అవసరమైతే కఠినచర్యలు తీసుకోవాలి. స్వచ్ఛతకు సంబంధించి ప్రజల్లో చైతన్యంతో పాటు కఠిన నిబంధనలు అమల్లోకి రావాలి. దీనిని తప్పనిసరి చేయడం ద్వారానే లక్ష్యం సాధించగలం. ప్రజల్లో నిర్లిప్తత తొలగాలి. పరిశుభ్రత పాటించకపోతే వ్యక్తిగతంగా తమకు, తద్వారా సమాజానికి చేటు జరగుతుందన్న విషయం ప్రచారం చేయాలి. ప్రజలను నిరంతర చైతన్యం చేయడం ద్వారానే సంపూర్ణ స్వచ్ఛత సాధించగలమని గుర్తించాలి.

పోలవరంతోనే సమస్యలు తీరుతాయి

సీమ నీటి అవసరాలను గుర్తించాలి

కడప:

రాయలసీమవాసుల ఉద్యమ ఫలితంగానే పోలవరం ప్రాజెక్టు వచ్చిందని రాయలసీమ సాగునీటి సాధన సమితి అన్నారు. అందువల్ల రాయలసీమలోని ప్రాజెక్టుల నిర్మాణం పూర్తయి నీటి వాటా పొందే వరకు నిరంతర పోరాటాన్ని చేయాలన్నారు. రాయలసీమకు సాగునీటిపై చట్టబద్ధ హక్కు కల్పించాలని, సీమ ప్రాజెక్టులను నిర్మించాలని ఉద్యమాన్ని తీవ్రతరం చేసినప్పుడు ఏవో ఒక ప్రాజెక్టును ప్రారంభించడం ప్రభుత్వానికి ఆనవాయితీగా మారిందన్నారు. కొత్తగా ఏర్పడే ప్రభుత్వం పోలవరంపై ముందు శ్రద్ధ పెట్టాలని అన్నారు. ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం కూడా అలాంటిదేనన్నారు. ఈ పథకం ద్వారా రాయలసీమ శాశ్వతంగా సస్యశ్యామలం అవుతుందని పేర్కొనడం అవాస్తమన్నారు. రాయలసీమ సాగునీటి సాధన ఉద్యమ ప్రభావాన్ని నీరుగార్చేందుకే జగన్ ప్రభుత్వం తాత్కాలిక పథకాలను హడావుడిగా ప్రారంభించిని విమర్శించారు. తెలుగుగంగ, ఎస్సార్బీసీ, కేసీ కెనాల్, కుందూ, ఆయకట్టు పరిరక్షణకు హామీ దక్కాల్సి ఉందన్నారు. ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం ద్వారా అనంతపురం జిల్లాలోని 1.18 లక్షల ఎకరాలు, జిల్లాలోని 80 వేల ఎకరాలు, హెచ్చెల్సీ కింద 2.95 లక్షల ఎకరాలకు, కేసీ కెనాల్ కింద 2.65 లక్షల ఎకరాలకు నీరందుతుందా అని ప్రశ్నించారు. గోదావరికి, కృష్ణా జలాలను మళ్లించే దుమ్ముగూడెం ప్రాజెక్టు గురించి ఎవరూ ప్రశ్నించడం లేదని విమర్శించారు.

(ఆధ్యాత్మిక చింతన)

అందరిలో మనం ఉండాలి!

సర్వ ప్రాణికోటికీ నేను మిత్రుణ్ని అని తెలిసిన వాడు శాంతి పొందుతాడు' అని శ్రీకృష్ణ ఉవాచ. ' ఎందుకంటే ఈ భూమండలం మీదున్న ప్రాణకోటితోనే మన జీవనం పెనవేసుకుని ఉంది. అలాగా తోటివారిని గౌరవిస్తూ వారితో కలసిమెలసి బతకడం నేర్చుకోవాలి. నాకు వారంతా తెలుసు' అనే అహంభావం కాదు, 'వారందరికీ నేను తెలుసు' అనుకోవడంలో ఎంతో సంతోషం ఉంటుంది. నిస్వార్థమైన ప్రేమ గల హృదయ కవాటాలు ఎప్పుడూ తెరుచుకునే ఉంటాయి. అసంఖ్యాక మిత్రుల్ని అవి ఆహ్వానిస్తాయి. నాలుగు మంచి మాటల వల్ల పోయేదేముంది` అహం తప్ప! బాధాతప్త హృదయానికి ఊరట కలిగించేది స్నేహస్పర్శ ఒక్కటే. అది ఆర్ద్రమైన్ర సానుభూతికి స్పష్టమైన సంకేతం. అటువంటి విజయం సాధించిన వారికి` ఒక్క అభినందన, మెచ్చుకోలు నిరంతర విజయ పరంపర కలిగిస్తాయి. సమస్తమూ శుభంగా సుఖంగా ఉండాలన్న అభిలాషను మన సనాతన ధర్మం ప్రస్ఫుటం చేస్తుంది. నలుదిశలా జ్ఞానకాంతులు ప్రసరించినప్పుడు, మనిషిలో ఆ తేజం ప్రతిఫలిస్తుంది. అటువంటి వికాసాన్నే అతడు ఆహ్వానించాలి. సానుకూల దృక్పథాన్ని అలవరచుకుంటే` మనసులో స్వార్థానికి, ద్వేషానికి తావు ఉండదు. కాలం ఇచ్చే అవకాశాల్ని అందిపుచ్చుకోవాలే తప్ప, సాటివారివి దోచుకోకూడదు. అదే విశ్వహిత కాంక్ష!శ్రీకృష్ణ పరమాత్మ గోవర్ధన గిరిని తన చిటికెన వేలితో ఎత్తి పట్టుకున్నప్పుడు, అక్కడి జనమంతా నిశ్చింతగా ఆ పర్వతం కిందకు వెళ్లి తలదాచుకున్నారు. అది తమమీద పడుతుందని అనుమానించినవారు బయటే ఉండిపోయి, ఇంద్రుడు సృష్టించిన రాళ్లవాన బారిన పడ్డారు. కృష్ణభక్తులకు నమ్మకమే శ్రీరామరక్ష అయింది. విశ్వాసాన్ని మనిషి ఇతరుల నుంచి సాధించుకోగలగాలి.



ఐటిఐ కోర్సులలో మొదటి విడత ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలి

-జిల్లా కన్వీనర్ ఐటిఐ ప్రిన్సిపాల్ నరేంద్ర బాబు

వికారాబాద్ జిల్లా ప్రతినిధి మే 20 నినాదం న్యూస్:

ఐటిఐ మొదటి విడత అడ్మిషన్స్ కొరకు వికారాబాద్ జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ఐటిఐ కోర్సులలో 2024-25/26(1సంవత్సరం మరియు 2 సంవత్సరం) విద్యా సంవత్సరానికి గాను కళాశాలలో చేరేందుకు విద్యార్థిని, విద్యార్థుల నుండి దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు ఆయన తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు https://iti. Telangana.gov.in వెబ్సైట్ నందు ఆన్లైన్ లో మే 21 నుండి జూన్ 16 వరకు దరఖాస్తు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఇట్టి సదా అవకాశాన్ని ఆసక్తిగల 10వ తరగతి, 8వ తరగతిలో ఉత్తీర్ణులైన అభ్యర్థులు సద్వినియోగం చేసుకోగలరని ఆయన తెలిపారు. ఒరిజినల్ సర్టిఫికెట్లను స్కాన్ చేసి వెబ్సైట్ నందు అప్లోడ్ చేయవలసిందిగా ఆయన తెలిపారు. మరిన్ని వివరముల కోసం 9177472488 / 8555865421 నెంబర్లను సంప్రదించవలసిందిగా ఆయన పేర్కొన్నారు.

బీరప్ప, కామరాతి దేవతల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ మే 24 (నినాదం న్యూస్)

మేడ్చల్ లోని శ్రీ బీరప్ప, కామరాతి దేవతల కళ్యాణ మహోత్సవం సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్ శ్రీ బీరప్ప ఆలయాన్ని సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు శ్రీశైలం గౌడ్ ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులు, చల్లని దీవెనలు ప్రజలందరీ పై ఉండాలని, ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని శ్రీశైలం గౌడ్ ఆకాంక్షించారు.

సకలంలో ఉపాధి హామీ కూలీలకు డబ్బులు చెల్లించాలి

-స్థానిక సంస్థలు పి.శ్రీజ

నినాదం ములుగు ఇంచార్జి: ఉపాధి హామీ పథకం లో పనులు చేసిన కూలీలకు సకలం లో డబ్బులు చెల్లించే విధంగా చూడాలని జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థ పి.శ్రీజ అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో స్థానిక సంస్థలు పి.శ్రీజ డి ఆర్ డి ఏ శ్రీనివాస్ కుమార్ తో కలిసి ఉపాధి హామీ పథకం పనులపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పని లో కూలీల సంఖ్య పెంచే విధంగా చూడాలని, దినసరి వేతనం 250 రూపాయలు కల్పించే విధంగా చూడాలని అన్నారు. ఉపాధి హామీ పనుల పెండింగ్ బిల్లులన్నీ చెల్లించాలని, అర్హతలు ఉన్న వారందరికీ పనులు కల్పించాలని తెలిపారు. ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులను ఫీల్డ్ కు వెళ్లి తనిఖీ చేయాలని , ఎలాంటి అవకతవకలు లేకుండా ఉపాధి హామీ పనుల్లో పాల్గొన్న కూలీల లెక్కలు ఉండాలని ఉపాధి హామీ పనులు జరిగే ప్రాంతంలో కూలీలకు తాగునీరు, ఎండ వేడిమి తగలకుండా సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏపీడీ వెంకట నారాయణ , ఎంపీడీవో లు, ఎపిఓ లు , ఈ సి లు, టెక్నికల్ అసిస్టెంట్ లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

బిజెపి శ్రేణులంతా గెలుపే ధ్యేయంగా పనిచేయాలి

- కార్పొరేటర్ రావుల శేషగిరి సమీక్ష

కుత్బుల్లాపూర్, మే 20 (నినాదం న్యూస్) :

బిజెపి శ్రేణులంతా గెలుపే ధ్యేయంగా పనిచేయాలని గాజుల రామారావు డివిజన్ కార్పొరేటర్ బిజెపి నాయకులు రావుల శేషగిరి పార్టీ శ్రేణులకు సూచించారు. సోమవారం గాజుల రామారం డివిజన్ బిజెపి ముఖ్య నాయకులతో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఈ నెల 13వ తారీకున జరిగిన మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికలలో డివిజన్ నాయకులందరూ ఎంతో శ్రమించారని, సమర్థంగా పని చేశారని వారి శ్రమను కొనియాడారు. ఎన్నికల ఫలితాలు త్వరలో వస్తుందని, ఎప్పుడు ఎన్నికలు జరిగినా ఇదే స్ఫూర్తితో కార్యకర్తలు ముందుకు వెళ్లాలని వివరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సాయినాథ నేత, డివిజన్ నాయకులు, బూత్ అధ్యక్షులు, కోఆర్డినేటర్లు, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అంతిమయాత్రలో పాల్గొన్న కార్పొరేటర్ రావుల శేషగిరి

కుత్బుల్లాపూర్, మే 20 (నినాదం న్యూస్) :

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ సుభాష్ చంద్రబోస్ నగర్ నివాసి బాబా తండ్రి అంతిమయాత్ర అంతక్రియలో బిజెపి నాయకులు కార్పొరేటర్ రావుల శేషగిరి పాల్గొన్నారు. 2) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట డివిజన్ మగ్దుమ్ నగర్ వాస్తవ్యులు జోగి డానియల్ కుమారుడు జోగి సందీప్(సన్నీ) అంతిమయాత్ర, అంతక్రియల్లో బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి, రావుల శేషగిరి యువసేన సభ్యులు పాల్గొన్నారు

ఏజెన్సీ గోదావరిలో ఇసుక తోడేళ్లు

- పేరు ఒకరిది సంపద మరొకరిది
- గిరిజన ఇసుక సొసైటీల పేరిట కోట్లు సంపాదిస్తున్న రేసింగ్ కాంట్రాక్టర్లు
- నిబంధనలు పాతరేస్తు కొల్లగొడుతున్న ప్రకృతి సంపద

ములుగు నినాదం న్యూస్ :

గోదావరి పరివాహక ప్రాంతమైన ములుగు జిల్లా ఏటూరు నాగారం, మంగపేట, కన్నయ్య గూడెం,వాజేడు,వెంకటాపురం మండలాలలోని గోదావరిలో ఇసుక తోడేళ్లు పడ్డాయి. కోట్లాది రూపాయల విలువ చేసే ప్రకృతి ఇసుక సంపదను కొల్లగొడుతూ గిరిజన సొసైటీల పేరిట రేజింగ్ కాంట్రాక్టర్లు కోట్లాది రూపాయలు కూడా పెట్టుకుంటున్నారు. ఏజెన్సీ ప్రాంత చట్టాల ప్రకారం గిరిజనులకు ఆదాయం సమకూర్చి పెట్టాల్సి ఉండగా అందుకు విరుద్ధంగా ఇక్కడ అధికారులు పనిచేస్తున్నారనే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ఒక సొసైటీ ద్వారా లక్ష క్యూబిక్ మీటర్ల ఇసుకను తీయాలని అనుమతులు ఉంటే సంబంధిత రేసింగ్ కాంట్రాక్టర్లు రెండు మూడు లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుకను తోడేస్తున్నారు. గోదావరిలోని ఇసుకను గిరిజనుల ద్వారా ఇసుకను ట్రాక్టర్లలో నింపి డంప్ చేయాల్సి ఉండగా అందుకు విరుద్ధంగా గోదావరిలో రహదారులు ఏర్పాటు చేసి జెసిబిల ద్వారా టిప్పర్ లోకి నింపి రాత్రి పగలు అనే తేడా లేకుండా డంపింగ్ చేస్తున్నారు ప్రకృతి సంపదను కొల్లగొడుతున్నారు. ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిన మైనింగ్ అధికారులు రేజింగ్ కాంట్రాక్టర్ల చెప్పు చేతుల్లో పనిచేయడంతో ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతుంది. ఈ తతంగం గత కొద్ది నెలలుగా ములుగు జిల్లా వెంకటాపురం వాజేడు మంగపేట ఏటూరు నాగారం కన్నయ్య గూడెం మండలాలలోని ఇసుక సొసైటీలలో, కొనసాగుతుంది. అయినప్పటికీ సంబంధిత శాఖ మైనింగ్ అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడకపోవడంతో పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిన అధికారులు పట్టించుకోకపోవడంతో రేజింగ్ కాంట్రాక్టర్లు ఆడింది ఆట పాడిందే పాటగా మారింది.

పేరు ఒకరిది సంపద మరొకరిది :

గిరిజన ఇసుక సొసైటీ అని పేరు ఒకరిది అయితే సంపద మాత్రం మరొకరు అర్జిస్తున్నారు ఆదివాసీలను అడ్డం పెట్టుకొని రేసింగ్ కాంట్రాక్టర్లు కోట్లాది రూపాయలు సంపాదించుకుంటున్నారని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ఇసుక సొసైటీల వలన కొన్ని గ్రామాలలో అమాయక ఆదివాసి కుటుంబాలలో కలహాలు చిచ్చులు రేపుతున్నాయని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి గిరిజనులకు అందే ఆదాయం గింజంతైతే రేసింగ్ కాంట్రాక్టర్లు పొందే ఆదాయం కొండంత అనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి ఇసుక సొసైటీ పరిధిలోని గిరిజనులకు ఉపాధి కల్పిస్తూ ఆదాయం పెంపొందించాల్సిన అధికారులు అతరహాలు ఆలోచించకపోవడంతో గిరిజన కుటుంబాలు ఆర్థికంగా వెనుకబాటుకు గురవుతున్నాయి ఇకనైనా ఉన్నతాధికారులు దృష్టి సారించి ఇసుక సొసైటీలలో అక్రమాలకు అడ్డుకట్ట వేసి అక్కడి గిరిజనులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

బీరప్ప కామరతి కళ్యణోత్సవంలో

పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

కాప్రా, మే 20(నినాదం న్యూస్):

మల్లాపూర్ లోని కురుమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బీరప్ప, కామరతి కళ్యాణ మహోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజంలో కురుమలు నీతి నిజాయితీపరులని మాట తప్పనివారుగా కురుమలు ఉన్నారని పదేళ్ల కెసిఆర్ ప్రభుత్వంలో కురుమలకు కెసిఆర్ ఉన్నత స్థానం కల్పించాడన్నారు.బీరప్ప దేవాలయాలు ఫంక్షన్ హాల్స్ కుల సంఘ భవనాలు ఏ ప్రభుత్వం చేయనంత అభివృద్ధి బిఆర్ఎస్ కురుమలకు చేసిందని తిన్నరేవు తలిసే వారిగా కురుమలు ఉంటారన్న నమ్మకం సమాజంలో ఉందన్నారు. బీరప్ప కామరతి కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న కురుమ కులస్తులకు అభినందనలు తెలిపారు. పెద్ద ఎత్తున బంధువులతో నిర్వహించే పండుగలో ప్రేమాభిమానాలతో పాటు విలువలు భవిష్యత్ తరాలకు అందించడం లో బీరప్ప పండుగలు దోహదపడతాయన్నారు. హైదరాబాదు కోకాపేటలో 5 ఏకరాల్లో అత్యాధునిక కురుమల ఆత్మీయ భవనం దొడ్డి

కొమురయ్య భవనంను కెసిఆర్ కట్టించాడని కురుమలు నిత్యం కెసిఆర్ తో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి ఆలయ కమిటీ చైర్మన్ హమాలీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

"అ"పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

చేవెళ్ల మే 20 (నినాదం న్యూస్):-

రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండలం మండల పరిధిలోని తాళ్లపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల 2005-2006 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక నాగర్ గూడ పి ఎస్ ఆర్ గార్డెన్ లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 2005-2006 విద్యా సంవత్సరంలో టెన్త్ చదువుకున్న 100 మంది పూర్వ విద్యార్థులు అపూర్వ కలయికను నిర్వహించి సందడి చేశారు. పాఠశాలలో వారి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యార్థులు ఒకరిని ఒకరు కలుసుకొని వారి వారి కుటుంబాల పరిస్థితులను, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ పాఠశాలలో విద్యను అభ్యసించిన రోజుల్లో గత స్మృతులను నెమరు చేసుకున్నారు. పాఠశాల స్థాయి విద్యను అభ్యసించిన రోజులు ఎంతో విలువైన రోజులని ఈ సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు తమ మనోభావాలను వ్యక్తపరిచారు. తమ సహ విద్యార్థులు ఎవరైనా అనారోగ్యంతో, ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతుంటే వారికి అందరూ కలిసికట్టుగా ఆర్థిక సహాయం అందిస్తామని, అలానే పాఠశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.18 సంవత్సరాల తర్వాత ఈ పాఠశాలలో తమ విద్యార్థులను తోటి ఉపాధ్యాయులను కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు అనంతరం

ఉపాధ్యాయులు రాఘవేందర్, బద్రీనాథ్ సుధాకర్ రెడ్డి పిటి యాదయ్య, సతీ అనసూయ అరుంధతి సంధ్యారాణి గురువులకు విద్యార్థులు శాలువ పూలమాలతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు మన్సూర్ శివకుమార్ కుమార్ నరసింహ ఆంజనేయులు సుభాన్ యాదగిరి రామకృష్ణ బాల్రాజ్ మహేందర్ బిక్షపతి, రాజు శివశంకర్ సురేష్ నవీన్ శ్రీకాంత్, కవిత రాధిక మమత కవిత మాలతి దాదాపు 100 మంది విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

ఎసిబి వలలో మహిళా తహసీల్దార్

హన్మకొండ,మే 20(నినాదం న్యూస్):

అవినీతి నిరోధక శాఖకు మరో రెండు అవినీతి తిమింగలాలు చిక్కాయి. హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల తహసీల్దార్ మాధవి ఏసీబీకి చిక్కారు. ధరణి ఆపరేటర్ ద్వారా ఓ రైతు నుంచి లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండడ్ గా పట్టుకున్నారు అధికారులు. కన్నూరు గ్రామానికి చెందిన గోపాల్ ఈ నెల 9న మీసేవాలో విరాసత్ కోసం రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. గోపాల్ నుంచి 30 వేల రూపాయలు లంచం డిమాండ్ చేశారు ఎమ్మార్వో మాధవీ. ఎమ్మార్వోతో పాటు ధరణి ఆపరేటర్ రాకేశ్ రూ.5 వేలు డిమాండ్ చేశారు. దీంతో బాధిత రైతు ఏసీబీని ఆశ్రయించాడు. పక్కా ప్లాన్ ప్రకారం రంగంలోకి దిగిన అధికారులు.. ఎమ్మార్వో మాధవి రూ. 5వేలు, ధరణి ఆపరేటర్ వెయ్యి రూపాయలు లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు. ఇద్దరిని అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. గతంలోనూ ఎమ్మార్వోపై అవినీతి ఆరోపణలు ఉన్నట్లు తెలిపారు ఏసీబీ డీఎస్పీ సాంబయ్య. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లో లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కారు గ్రామ పంచాయతీ సెక్రటరీ రాధిక, బిల్ కలెక్టర్ బాలరాజ్. రూ.35 వేలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. నానాజీపూర్ గ్రామ పంచాయితీ ఆఫీస్ లో సోదాలు కొనసాగుతున్నాయి. మరోవైపు సెక్రటరీ రాధిక, బిల్ కలెక్టర్ బాలరాజ్ నివాసాల్లోనూ ఏసీబీ అధికారులు సోదాలు చేస్తున్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌దే విజయం

నల్లగొండ,మే 20(నినాదం న్యూస్): గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ వరుసగా నాలుగుసార్లు విజయధంకా మోగించిందని.. ఈ ఎన్నికల్లోనూ విజయం బీఆర్ఎస్‌దేనని మాజీ మంత్రులు జగదీశ్‌రెడ్డి, శ్రీనివాస్ గౌడ్ అన్నారు. నల్గొండ జిల్లా కేంద్రంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న మోసం అందరికీ అర్థమైందన్నారు. గుజరాత్‌లో సైతం పేదరికం పెరిగిందని.. దేశం యావత్ అంధకారంలోకి వెళ్లిందన్నారు. ఎన్నికలప్పుడే పాకిస్థాన్ గురించి బీజేపీ వాల్లు మాట్లాడుతారన్నారు. బీజేపీ అసలు రంగు బయటపడిందని.. కాంగ్రెస్ దేశవ్యాప్తంగా అట్టర్ ఎ÷-లాప్ అయ్యిందన్నారు. ఇక్కడ కూడా అబద్ధపు ప్రచారాలు చేస్తూ కాలం గడుపుతున్నదని విమర్శించారు. రుణమాఫీ చేస్తామని మభ్యపెడుతున్నారని.. బీసీ గణన తర్వాత స్థానిక ఎన్నికలు నిర్వహిస్తామని చెప్పిన కాంగ్రెస్ మాట మార్చిందన్నారు. యువత వీటిపై ఆలోచన చేయాలని.. యువతను నిలువునా ముంచింది కాంగ్రెస్సేనన్నారు. హాస్టల్స్‌లో విష ఆహారం తిని విద్యార్థులు చనిపోతున్నారని.. ఇంత కంటే దౌర్భాగ్యం ఇంకోటి ఉంటుందా? అని ప్రశ్నించారు. యువత విచక్షణతో ఓటు వేయాలని.. కోమటిరెడ్డిలాంటి చిల్లర వ్యక్తి గురించి మాట్లాడడం వృథా అని.. ఆయన నిలకడ లేని వ్యక్తి అటూ విమర్శించారు. గ్రాడ్యుయేట్ ఓటర్లు ఆలోచనతో ఓటు వేయాలన్నారు. కేసీఆర్ ఉద్యోగాలను భర్తీ చేస్తే అపాయింట్‌మెంట్ కాపీలను పంచుతూ రేవంత్‌రెడ్డి అబద్ధాలు ఆడుతున్నారన్నారు. బీజేపీ అన్ని వ్యవస్థలను చిన్నాభిన్నం చేసిందని.. కాంగ్రెస్ అన్ని వర్గాలను మోసం చేసిందన్నారు. పార్టీల అభ్యర్థులను చూసి ఓటయ్యాలని.. పోరాటం చేసే వారిని ప్రోత్సహించాలన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి పోరాట పటిమగల వ్యక్తి అని.. తొలి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.

కొలను శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలు తెలిపిన స్థానికులు

కుత్బుల్లాపూర్, మే 20 (నినాదం న్యూస్) :

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలను శ్రీనివాస్ రెడ్డిని సోమవారం ఉదయం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని వివిధ డివిజన్ల ప్రజలు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం వారు తమ సమస్యలని విన్నవించుకున్నారు. దానికి సానుకూలంగా స్పందించిన కేఎస్ఆర్ పరిష్కారం చూపిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో పితాని శ్రీనివాసరావు, ప్రభాకర రెడ్డి, సర్ల లక్ష్మణ్, ఎన్.బాలకృష్ణ, చిరంజీవి, సన్ని, తదితరులు పాల్గొన్నారు.

నూతన దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యేసునీత లక్ష్మారెడ్డి

కొల్చారం 20 మే నినాదం న్యూస్: మెదక్ జిల్లా మండల కేంద్రమైన కొల్చారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు, పిఎసిఎస్ డైరెక్టర్ పోతగల పోచమ్మ బాలయ్య దంపతుల కూతురు సరిత వివాహం సోమవారం గ్రామంలోని బాబా ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ వివాహ వేడుకలకు హాజరైన నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు మాజీ ఉపసర్పంచ్ లు చెన్నయ్య, చౌరి గారి రాములు, ఎండుగుల కృష్ణ, పాండ్ర వెంకటేశం, వడ్ల ప్రభాకర్, నేరళ్ల చంటయ్య, చౌరి గారి భాస్కర్, శేకులు తదితరులు ఉన్నారు.

23న "పెన్షన్ అదాలత్"

ఇల్లందు, మే 20(నినాదం న్యూస్): సింగరేణి ఉద్యోగులకు,మాజీ ఉద్యోగుల పెన్షన్,సియంపిఎఫ్ సంభందిత సమస్యల పరిష్కారం కొరకు ఈ నెల 23న పెన్షన్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు ఏరియా జిఎం జాన్ ఆనంద్ ఆదివారం ప్రకటనలో తెలిపారు.పట్టణంలోని స్థానిక వైసిఓఎ క్లబ్ లో ఉదయం 11 గంటలకు పెన్షన్ అదాలత్ కార్యక్రమాన్ని మొదలు అవుతుందని,కొత్తగూడెం అసిస్టెంట్ కమీషనర్ సియంపియఫ్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొననున్నారని తెలిపారు. ఉద్యోగులు,మాజీ ఉద్యోగులు సకాలంలో హాజరై పెన్షన్,సియంపిఎఫ్ సంబందిత సమస్యలు పరిష్కరించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

పంచాయితీలను బలోపేతం చేయాలి

హైదరాబాద్,మే20(నినాదం న్యూజ్): పంచాయితీ రాజ్ చట్టాన్ని బలోపేతం చేసి, పంచాయితీ రాజ్ విధులను సర్పంచ్‌కు బదిలీ చేసి గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పరిపుష్టం చేసేలా చూడాల్సిఉంది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో సమాంతర వ్యవస్థలను ఎత్తివేయాలి. కమిటీలు, వలంటీర్లతో సర్పంచ్‌ల బాధ్యత పూర్తి తగ్గి పోయింది, కులవృత్తులను,గ్రామాల్లో ఉపాధి అవకాశాలను పెంపొదిస్తే తప్ప మార్పు కానరాదని పలువురు ప్రముఖులు చెబుతున్నారు. వ్యవసాయాధారిత పరిశ్రమలను పెద్ద ఎత్తున ప్రోత్సహించారు. గ్రామాలకు ముఖ్యంగా సర్పంచ్‌లకు విధులు,నిధులు ఇస్తేనే ఇది సాధ్యమని గుర్తించాలి. గ్రామాలను యూనిట్‌గా చేసి కార్యక్రమాలను రూపొందించుకునే వెసలుబాటు సర్పంచ్‌లకు ఉండాలి. పల్లెలో చేపడుతున్న ఏ కార్యక్రమం అయినా, అంతా అధికారుల పర్యవేక్షణలోనే సాగుతోంది. గ్రామాల్లో సర్పంచ్‌ల బాధ్యత నామమాత్రంగా ఉంటోంది. వారికి బాధ్యత అప్పగిస్తే పన్నుల వసూళ్లు మొదలు కార్యక్రమాల అమలు వరకు వారికి స్వేచ్ఛతో పాటు బాధ్యత కూడా ఉంటుంది. పనులు చేయని సర్పంచ్‌లను చట్టబద్ధంగా శిక్షించేలా చట్టం రూపొందించిన ప్రభుత్వం నిధుల కోసం కేంద్రంపై ఆధారపడాల్సి వస్తోంది. గ్రామాల్లో పన్నులు ఇతరత్రా రూపంలో వస్తున్న ఆదాయం సరిపోవడం లేదు. గ్రామాల్లో ఆర్థిక కార్యకలాపాలు పెరిగితే తప్ప నిధులు సమకూరవు. అలాగే కేంద్రం అమలు చేస్తున్న ఉపాధి హామీలో పారిశుద్ధ్య పనులు చేర్చడంతో గ్రామ పంచాయతీలకు ఆర్థిక భారం తప్పుతుంది. గ్రామాల పరిధిలో అన్నీ సర్పంచ్‌ల ఆధ్వర్యంలో జరిగేలా చట్టసవరణ జరగాలి. గ్రామాల్లో జరిగే ప్రతి పని పంచాయితీల ఆధ్వర్యంలో జరిగేలా, దాని పరిధిలోనే అధికారులు పనిచేసేలా చూడాలి. అప్పుడే గ్రామాలు ఆర్థికంగా బలపడడంతో పాటు కార్యక్రమాలు ముందుకు సాగుతాయి. గ్రామాలు స్వయం సమృద్ధి సాధిస్తాయి. ఇకపోతే పారిశుద్ధ్య పనుల్లో ఉపాధి కూలీల ఏర్పాటుతో పంచాయతీలకు ఆర్థికభారం తగ్గుతుంది. పంచాయతీలకు వచ్చే నిధులు, ఆదాయాన్ని గ్రామాభివృద్ధికి వినియోగించుకోవచ్చని నిపుణులు అంటున్నారు. ఉపాధిహామీ పథకాన్ని సద్వినియోగం చేసుకుకోవాలన్న సర్కార్ నిర్ణయంతో గ్రామాల్లో పారిశుద్యం వెల్లివిరియనుంది. ఈ పథకంలో ఇప్పటి వరకు చేస్తున్న పనుల్లో గ్రామీణ పారిశుధ్యాన్ని జోడించడం ద్వారా గ్రామాల్లో విప్లవాత్మక మార్పులకు నాంది పలకాలి.

రాయల వెంకట శేషగిరి రావు కు ఘనంగా శ్రద్ధాంజలి గటించిన కేటీఆర్

ఖమ్మం ప్రతినిధి మే 20 (నినాదం న్యూస్):
రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్,మాజీ ఎమ్మెల్యేలు రేగా కాంతారావు,మెచ్చా నాగేశ్వరరావులతో కలిసి ఖమ్మం డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్ స్వర్గీయ రాయల వెంకట శేషగిరిరావుకు ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు.అనారోగ్యం కారణంగా ఈనెల 15వతేదీన సికింద్రాబాద్ యశోదా ఆసుపత్రిలో ఆయన మృతి చెందిన విషయం తెలిసిందే.రవిచంద్ర,కేటీఆర్,అజయ్ కుమార్ తదితర ప్రముఖులు ఖమ్మం జిల్లా తల్లాడ మండలం కొత్త మిట్టపల్లిలోని శేషగిరిరావు నివాసానికి సోమవారం మధ్యాహ్నం వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.వారు శేషగిరిరావు సతీమణి పద్మావతి, కుమారులు రఘు, రేవంత్, కుటుంబ సభ్యులను పరామర్శించారు, ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు.దివంగత నాయకుడు రాయల పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.

అధిక వడ్డీ ఆశతో శ్రీ ప్రియాంక దోపిడీ

హైదరాబాద్,మే 20(నినాదం న్యూస్): అధిక వడ్డీ ఆశ చూపి రూ.200 కోట్లతో ఉడాయించిన ఘటన హైదరాబాద్ లోని అబిడ్స్‌లో జరిగింది. అబిడ్స్ లోని శ్రీ ప్రియాంక ఎంటర్ ప్రైజెస్ డిపాజిట్ ల రూపంలో డబ్బులు తీసుకొని అధిక వడ్డీలు ఇస్తామని నమ్మబలికి 517 మంది దగ్గరి నుంచి దాదాపు రూ.200 కోట్లు వసూలు చేసి జెండా ఎత్తేసింది. దీంతో బాధితులు బషీర్ బాగ్ లోని హైదరాబాద్ సీసీఎస్ పోలీసు స్టేషన్ ముందు ఆందోళనకు దిగారు. తమకు న్యాయం చేయాలంటూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అబిడ్స్ లోని తెలంగాణ స్టేట్ కోఆపారేటివ్ బ్యాంక్ లో జనరల్ మేనేజర్ గా పనిచేస్తున్న నిమ్మగడ్డ వాని బాల,తన భర్త మేక నేతాజీ, కొడుకు మేక శ్రీహర్షలు తమని మోసం చేసారని ఫిర్యాదులో తెలిపారు. బ్యాంక్ లో డిపాజిట్ చేయడానికి వచ్చే వినియోగదారులను ఆకర్షించి వారికి అధిక వడ్డీ ఆశచూపి అదే బ్యాంక్ సమీపంలోని తన భర్త ఆఫీస్ ప్రియాంక ఎంటర్ ప్రైజెస్ లో నిమ్మగడ్డ వానిబాల డిపాజిట్ చేయించుకున్నట్లు ఆరోపించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అకడమిక్ ట్రాక్ ఉన్నవాళ్లనే విసిలుగా నియమించాలి

హైదరాబాద్,మే 20(నినాదం న్యూస్):
ఎలాంటి రాజకీయాల జోక్యం లేకుండా మంచి అకాడమిక్, పరిశోధనలో నైపుణ్యం ఉన్నవారినే వీసీలను నియమించాలని తెలంగాణ స్టేట్ ఆల్ యూనివర్సిటీ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ మామిడాల ఇస్తారి అన్నారు. ఆదివారం యూనివర్సిటీల అధ్యాపకుల బృందం ఉన్నత విద్య ప్రిన్సిపాల్ సెక్రెటరీ బుర్ర వెంకటేశాన్ని కలిసి వినతి పత్రం అందజేశారు.అనంతరం మామిడాల ఇస్తారి మాట్లాడుతూ గతంలో జరిగిన వీసీల నియామకాలపై హైకోర్టులో కేసులు నడుస్తున్నాయన్నారు. అక్రమాలకు పాల్పడిన ఆయా యూనివర్సిటీల వీసీలపై విచారణ జరిపించాలని, వీసీలుగా దరఖాస్తు చేసుకున్న వారి ఐదేండ్ల ఆడిట్ రిపోర్టు పరిశీలించి, వారి అప్లికేషన్లను పరిగణనలోకి తీసుకోవాలన్నారు.

జూన్ 8న చేపప్రసాదం పంపిణీ

హైదరాబాద్,మే 20 (నినాదం న్యూస్):
మృగశిర కార్తె సందర్భంగా ప్రతి ఏడాది.. బత్తిని కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో చేప ప్రసాదం అందిస్తున్నారు. ఈ ఏడాదికూడా చేప ప్రసాదం పంపిణీకి బత్తిని ఫ్యామిలీ సిద్ధమైంది. ఇందుకు సంబంధించిన వివరాలను వారు మీడియాకు వెల్లడించారు. ఈ ఏడాది మృగశిర కార్తె జూన్ 8న శనివారం ఉదయం పదకొండు గంటలకు ప్రవేశిస్తుంది. జూన్ 8 ఉదయం పదకొండు గంటల నుంచి జూన్ 9వ తేదీ ఉదయం పదకొండు గంటల వరకు నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో చేప ప్రసాదం పంపిణీ జరుగుతుందని తెలిపారు. చేప ప్రసాదం పూర్తిగా ఉచితంగా భక్తులకు అందిస్తామని అన్నారు. వివిధ ఫౌండేషన్ల సహకారంతో.. మెడికల్ సర్వీస్, భోజన సౌకర్యం, మంచి నీటి సరఫరా 24 గంటల పాటు ఉచితంగా భక్తులకు ఇస్తామని చెప్పారు.ఆస్తమా, ఉబ్బసం, దమ్ము, దగ్గు వంటి శ్వాస సంబంధ వ్యాధుల నివారణకు చేప మందు ప్రసాదాన్ని అందిస్తున్నామని పేర్కొన్నారు. చేప ప్రసాదం పంపిణీకి గత ప్రభుత్వాలు అన్ని ఏర్పాట్లు చేసిన విధంగానే.. ఈ ప్రభుత్వాన్నిసైతం తగిన ఏర్పాట్లు చేయాలని కోరారు. చేప ప్రసాదం కోసం వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

కిర్గిజ్‌స్థాన్‌లోని విద్యార్థులను రప్పించండి

హైదరాబాద్,మే 20(నినాదం న్యూస్):
కిర్గిజ్‌స్థాన్‌లోని తెలంగాణ విద్యార్థుల భద్రతపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాలని సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు కోరారు. అక్కడి వారిని క్షేమంగా రప్పించాలని అన్నారు. కిర్గిజ్‌స్థాన్ దేశంలో భారత్, పాకిస్తానీ విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని అక్కడి స్థానికులు దాడులకు తెగబడుతున్నారు. రాజధాని బిష్కెక్‌లో గత రెండు రోజులుగా స్థానికులు, విదేశీ విద్యార్థులకు మధ్య ఘర్షణలు తలెత్తుతున్నాయి. అక్కడ తెలుగు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు కూడా చాలా మంది ఉన్నారు. తెలంగాణలోని విద్యార్థులు కూడా చదువుతున్నారు. అక్కడ ఉన్న పరిస్థితులపై ట్విట్టర్(ఎక్స్) వేదికగా మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు ఓ ట్వీట్ చేశారు. కిర్గిజ్‌స్థాన్ రాజధాని బిష్కెక్‌లోని భారతీయ విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని జగుతున్న హింసాత్మక సంఘటనలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. హింసలో పలువురు భారతీయ విద్యార్థులు గాయపడ్డారు. భారతీయ విద్యార్థులతోపాటు వివిధ దేశాల విద్యార్థులపై స్థానికులు దాడులు చేయడంతో పరిస్థితి దిగజారింది. కిర్గిజ్‌లోని తెలంగాణ విద్యార్థుల భద్రత కోసం వెంటనే పటిష్ట చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయాన్ని, భారత ప్రభుత్వ అధికారులను గౌరవనీయులైన విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్‌ని, బిష్కెక్‌లోని భారత రాయబార కార్యాలయాన్ని కోరుతున్నాను. ఈ సంక్షోభాన్ని గట్టెక్కడానికి, విద్యార్థుల భద్రతపై వారి కుటుంబాలకు భరోసా ఇవ్వడానికి దౌత్యపరంగా పటిష్ట చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది' అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

పిడుగుపాటుకు గేదె మృతి

వికారాబాద్, మే 20(నినాదం న్యూస్): కొడంగల్ నియోజకవర్గం దౌల్తాబాద్ మండలం తిమ్మారెడ్డిపల్లి అనుసంధాన గ్రామమైన బంగ్లా తాండ కు చెందిన లక్ష్మీనాయక్ తండ్రి తిమ్మనాయక్ అనే రైతు గేదె సోమవారం మధ్యాహ్నం మూడు గంటలకు ఉరుము మెరుపులతోపాటు వర్షం రావడంతో పిడుగుపాటుకు గేదె మృతి చెందింది. ఈ సందర్భంగా రైతు బోరున విలపిస్తూ లక్ష రూపాయలు అప్పుచేసి తెచ్చుకున్నానని ఇప్పుడు ఆవు ఎలా తీర్చాలో తోచడం లేదని కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంత మయ్యారు. పరిస్థితిలో ఉన్న మాకు పిడుగుపాటుకు ఎలా బతకాలో అర్థం కాని స్థితిలో ఉన్నామని బోరున విలపించాడు.

రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలకు గాయాలు

ఆదిలాబాద్,మే 20(నినాదం న్యూస్):
ఆదిలాబాద్ జిల్లా మావల పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదంలో జరిగింది. ఈ ప్రమాదంలో ఇద్దరు గాయపడ్డారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నిర్మల్ జిల్లా కడెం గ్రామానికి చెందిన నర్సయ్య, ఆయన భార్య రాధ ద్విచక్ర వాహనంపై ఆదిలాబాద్ వైపునకు వెళ్తున్నారు. ఈ క్రమంలో మావల పోలీసు స్టేషన్ పరిధిలోని హరితవనం ఎదుట 44వ నంబరు జాతీయ రహదారిపై వీరిద్దరూ ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనం ముందు చక్రం రాడ్ విరిగిపోయింది. దీంతో ఇద్దరూ కిందపడి గాయపడ్డారు. ఘటనాస్థలికి చేరుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది కిషన్, ముజఫర్ క్షతగాత్రులకు ప్రథమ చికిత్స అందించి రిమ్స్‌కు తరలించారు.

అరచేతిలో వైకుంఠం చూపి అధికారంలోకి కాంగ్రెస్

- రేవంత్ రెడ్డి సింగరేణిని అమ్మేస్తాడు..
- తీన్మార్ మల్లన్న ఓ బ్లాక్ మెయిలర్..
- బీఆర్ఎస్ పాలనలో రెండులక్షల ఉద్యోగాలు భర్తీ..
- డిసెంబర్ 9న ఇస్తానన్న 2 లక్షల రుణమాఫీ ఉసే లేదు..
- నాట్లు వేసేటప్పుడు కాకుండా ఓట్లు వేసేటప్పుడే రైతుబంధు..
- ఒక్క నోటిఫికేషన్ సిఎం ఇవ్వలేక బుకాయిస్తూ..బకాయిస్తున్నాడు
- పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో కేటీఆర్..

ఇల్లందు,మే19(నినాదం న్యూస్): కేవలం అధికారమే లక్ష్యంగా..కాంగ్రెస్ ప్రభుత్వం అమలుకు సాధ్యం కానీ హామీలతో ప్రజలను నమ్మబలికించే అధికారంలోకి వచ్చి ఒక్కటంటే ఒక్క హామీ కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేదని బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రంగా మండిపడ్డారు.సోమవారం జెకే సింగరేణి గ్రౌండ్ లో నిర్వహించిన ఖమ్మం-వరంగల్-నల్గొండ ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ ఉపపోరు సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.ఎన్నికల సమయంలో రైతులకు రుణమాఫీ రెండు లక్షల ఉద్యోగాలు,రైతుబంధు వంటి పథకాలను అధికారంలోకి రాగానే అమలు చేస్తానన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖం చాటేసాడన్నారు.రైతు రుణమాఫీ,ఉద్యోగ నోటిఫికేషన్ పై మూటకో మాట చెప్తూ నిరుద్యోగులను రైతులను మోసం చేస్తున్నాడు అన్నారు.ఈ సమస్యలను పరిష్కారం కావాలంటే ప్రభుత్వాన్ని ప్రశ్నించాలంటే చట్టసభల్లో ప్రశ్నించే గొంతు కావాలని ఇది కేవలం విద్యావంతుడు రాకేష్ రెడ్డికే సాధ్యమన్నారు.కాంగ్రెస్ పార్టీ ఒక బ్లాక్ మెయిల్ అభ్యర్థిగా పోటీలో నిలిపిందని ఇతనిపై ఇప్పటికే 50 పైగా క్రిమినల్ కేసులు ఉన్నాయన్నారు.ఇలాంటి వ్యక్తిని చట్టసభల్లోకి పంపిస్తే నిరుద్యోగ యువత అన్యాయానికి గురవుతుందన్నారు.కేంద్రంతో కుమ్మక్కైన సీఎం రేవంత్ రెడ్డి మోదీని మేడే మియాగా ప్రస్తావిస్తూ తెలంగాణను బిజెపికి తాకట్టు పెట్టిందన్నారు.మోడీ సహకారంతో సింగరేణిని ప్రైవేటీకరణ చేస్తూ సింగరేణి కార్మికులను వీధిపాలు చేసేందుకు కుట్ర చేస్తుందని దీన్ని విద్యావంతులైన గ్రాడ్యుయేట్ ఓటర్లు గమనించి రాకేష్ రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మాజీ మంత్రి సత్యవతి రాథోడ్,ఎంపీ వద్దిరాజు రవిచంద్ర,ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్,మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు రేగా కాంతారావు,మహబూబాబాద్ జడ్పీ చైర్పర్సన్ బిందు,తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎంపిలకు శిక్షణ తరగతులు ప్రారంభించండి

ఖమ్మం ప్రతినిధి మే 20.(నినాదం న్యూస్):
ఉమ్మడి జిల్లాలో ఉన్న గ్రామీణ వైద్యులకు శిక్షణ తరగతులు ప్రారంభించాలని గ్రామీణ వైద్యుల సమాఖ్య సంఘాల జెఎసి నాయకులు ఆర్ఎంపిడబ్ల్యూఏ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బొమ్మినేని కొండలరావు బోయినపల్లి శ్రీనివాస్ రావు మైనారిటీ సంఘం రాష్ట్ర నాయకులు నజీర్ధున్ జిల్లా అధ్యక్షుడు హసన్ గ్రామీణ పట్టణ ఐక్యవేదిక అధ్యక్షుడు పిల్లలమర్రి సుబ్బారావు లు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం ఆర్ఎంపి ల ఫస్ట్ ఎయిడ్ సెంటర్ ల పై ఎన్ఎంసి టిఎస్ఎంఎసి లు కలిసి సంయుక్తంగా చేస్తున్న దాడులపై డిఎ అండ్ హెచ్ వో కార్యలయంలో అందుబాటులో ఉన్న ఏవో మోత్యానాయక్కివినతిపత్రంఅందజేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం లో తమకు శిక్షణ ఇచ్చారని తిరిగి అదే తరహ శిక్షణ ఇవ్వాలన్నారు.

ఆర్ఎంపిలకు అండగా నిలవండి...

నున్నా ని కలిసిన గ్రామీణ వైద్యుల సమాఖ్య (జెఎసి)సంఘాల నాయకులు. గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు అతీ తక్కువ ఖర్చుతో ఇరవై నాలుగు గంటలు అందుబాటులో ఉంటూ వైద్యం అందిస్తున్న తమ పై ఎన్ఎంసి టిఎస్ఎంఎసి చేస్తున్న దాడులతో ఇబ్బందులు పడుతున్నామని తమకు అండగా నిలవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ని సీపీఎం కార్యాలయంలో కలసి సమస్యలు వివరించారు.ప్రధాన సమస్య అయిన 428 జీవో ని

సవరించాలని అ జీవో సవరించే వరకు తమకు మద్దతుగా నిలవాలన్నారు. ఈ సందర్భంగా నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తో మాట్లాడి అందరం కలిసి రాష్ట్ర ప్రభుత్వం ద్రుష్టికి విషయాన్ని తీసుకెళ్దామని హమీ ఇచ్చారు. మీ వెంట సీపీఎం పార్టీ ఉంటుందన్నారు. పరిమితికి మించి వైద్యం చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే వైద్యం చేయకుండా ప్రాథమిక చికిత్స మాత్రమే చెయ్యాలన్నారు.ఈకార్యక్రమంలో గ్రామీణ వైద్యుల సమాఖ్య (జెఎసి)నాయకులు కొంగర గోపి ఎస్వీ రామారావు, షేక్ నాగుల్ మీరా ,గోపాల్, పుల్లారెడ్డి, రహీం, రబ్బానీ, ప్రచార కార్యదర్శి గండారపు రామారావు ,ఖదీర్ ,ఖాసీం ,పాషా, తదితరులు పాల్గొన్నారు.

తాతా మధు తీరుతోనే వైరాలో ఓటమి

కారేపల్లి, మే 20 (నినాదం న్యూస్):
బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తాతా మధు తీరుతోనే అసెంబ్లీ ఎన్నికల్లో వైరాలో బిఆర్ఎస్ ఓటమిపాలైందని మాజీ దిశకమిటీ సభ్యులు లాకావత్ లక్ష్మన్, మాజీ సర్పంచ్ గుగులోత్ సక్రు లు ఆరోపించారు. సోమవారం కారేపల్లిలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఆసెంబ్లీ ఎన్నికలలో తాను కోరుకున్న వ్యక్తి వైరా అభ్యర్థి కాలేదనే అక్కసుతో బానోత్ మదన్‌లాల్ ఓటమికి తీవ్ర కృషి చేశారన్నారు. మదన్‌లాల్ కు ఓటు వేయవద్దని మధు తన ముఠా నాయకులతో గ్రామ శాఖ అధ్యక్షులకు ఫోన్ చేయించారని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలలో పార్టీ పంపిన పైకాన్ని కారేపల్లి మండలానికి రాకుండా తాతా మధు అడ్డుకున్నారన్నారు. బూత్ కమిటీ ఖర్చుల పైకాన్ని మాజీ సర్పంచ్‌లు కిషోర్, బానోత్ కుమార్ లు కామేపల్లిలో దాచి కార్యకర్తలకు అగ్రహానికి గురైన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్‌ను వీడిన మాజీ ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ వెంటే ఉంటామని రహస్య మీటింగ్‌లు పెట్టుకున్నారని మండల ప్రజలు వీరి నాటకాన్ని గమనిస్తున్నారన్నారు. పార్టీకి విధేయుడిగా ఉన్న బానోత్ మదన్‌లాల్ పైనే అసత్యప్రచారాలు చేయిస్తూ కార్యకర్తలను గందరగోళంకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో బీఆర్ఎస్ ప్రభుత్వ పథకాలు, కేసీఆర్ ఆలోచన విధానాన్ని ఏనాడు వివరించలేదన్నారు. వైరా నియోజవర్గంలో కార్యకర్తలను కాపాడుకుంటూ పార్టీ జెండాను మోస్తూ

కార్యక్రమాలను విజయవంతం చేసిన చరిత్ర బానోత్ మదన్‌లాల్ దకుతుందన్నారు. జిల్లాలో బీఆర్ఎస్ మనుగడకు ప్రమాదకరంగా మారిన జిల్లా అధ్యక్షులుగా తాతా మధును తొలగించటంతో పాటు పార్టీ నుండి సస్పెండ్ చేయాలని పార్టీ పెద్దలను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మూతి కోటేశ్వరరావు, గుగులోత్ జుంకీలాల్, భూక్యా కోటేశ్వరరావు, దారావత్ వికాస్, భూక్యా మధు, గంగరబోయిన మురళి తదితరులు పాల్గొన్నారు..

ఎస్ఐ హామీతో రాయిగూడెం గ్రామానికి రోడ్డు సౌకర్యం

ఆళ్లపల్లి మే 20 నినాదం న్యూస్:
ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో రాయిగూడెం గ్రామస్తులకు ఇచ్చిన హామీ ప్రకారం ఆళ్లపల్లి మండల పరిధిలోని రాయిగూడెం గ్రామస్తులు ప్రభుత్వం తమ గ్రామానికి రోడ్డు ఇతర సౌకర్యాలు కల్పించడం లేదని ఎన్నికలు బహిష్కరించారు. రాజకీయ నాయకులు ఇచ్చిన హామీతో పాటు ఎస్సై రతీస్ రోడ్డు పనులు చేస్తామని, ఓట్లు వేసేందుకు రావాలని హామీ ఇచ్చారు. హామీతో గ్రామస్తులు ఓట్లు వేశారు. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న స్థానిక ఎస్సై రతీస్ మాట ప్రకారం జిల్లా పోలీసు అధికారుల సలహాలతో ఎస్సై ఆర్ అండ్ బి సహకారంతో మూడు రోజులుగా బాటనగర్ నుంచి రాయి గూడెం వెళ్లే మార్గంలోని ప్రధానంగా ఉన్న సమస్య ఊర వాగుపై తాత్కాలికంగా తూములు వేసి గ్రావెల్ పోసి రోడ్డు పనులు పూర్తి చేయించారు. దీంతో గ్రామస్తులు ఆళ్లపల్లి ఎస్సై రతీస్ జిల్లా పోలీస్ యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపేందర్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

తిరుమలలో మరోసారి చిరుతలు కలకలం

తిరుమల,మే20(నినాదం న్యూస్): తిరుమలలో మరోసారి చిరుతలు కలకలం రేపుతున్నాయి. అలిపిరి నడకదారిలో ఆఖరి మెట్ల వద్ద రెండు చిరుతలు సంచరిస్తున్నాయి. వాటిని చూసిన భక్తులు భయంతో కేకలు పెట్టారు. దీంతో చిరుతలు అడవిలోకి పారిపోయాయి. సమాచారం అందుకున్న తితిదే విజిలెన్స్ సిబ్బంది అక్కడికి చేరుకొని పరిస్థితిపై ఆరా తీస్తున్నారు. చిరుత జాడలను గుర్తించేందుకు అటవీశాఖ సిబ్బంది రంగంలోకి దిగారు. మరోవైపు, అప్రమత్తమైన భద్రతా సిబ్బంది భక్తుల్ని ఒంటరిగా కాకుండా గుంపులు గుంపులుగా పంపుతున్నారు.

కొత్త ప్రాంగణంలోకి విద్యానగర్ యూబిఐ -ప్రారంభించిన ఆర్టీసీ ఎండి సజ్జన్నార్

హైదరాబాద్,మే 20(నినాదం న్యూస్):
హైదరాబాద్ శంకర్ మఠ్ వద్ద ఉన్న యూనియన్ బ్యాంక్ ఆఫష్ ఇండియా బ్రాంచ్‌ను కొత్త ప్రాంగణంలోకి మార్చారు. ఓయూ రోడ్డులో ఉన్న పెట్రోల్ బంక్ పక్కన ఉన్న కొత్త ప్రాంగణంలోకి మార్చగా, దీనిని ఆర్టీసీ ఎండి సజ్జన్నార్ సోమవారం ప్రారంభించారు. ఆధునీకరించిన బ్రాంచ్‌లో లాకర్ రూమ్, ఎటిఎంలను కూడా యాన ప్రారంభించారు. ఈ సందర్భంగా సజ్జన్నార్ మాట్లాడుతూ బ్యాంక్‌లు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తున్నాయని అన్నారు. ఈ బ్యాంక్ గత కొన్నేళ్లుగా ప్రజలకు అందుబాటులో ఉండడం హర్షణీయమన్నారు. ఖాతాదారుల సేవలో యూబిఐ సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్నీతా సింగ్, బ్యాంక్ చీఫ్ జనరల్ మేనేజర్ కరె భాస్కర్ రావు,రీజినల్ హెడ్ బి, భాస్కర్, పలువురు ఖాతాదారులు పాల్గొన్నారు.

కిర్గిజ్‌స్థాన్ ఘటనలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరా

హైదరాబాద్,మే20(నినాదం న్యూస్):
కిర్గిజ్‌స్థాన్ ఘటనలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరా తీశారు. సీఎం ఆదేశాల మేరకు అధికారులు బిష్కెక్‌లోని భారత రాయబారితో మాట్లాడారు. అక్కడ జరిగిన ఘటనల్లో భారతీయ విద్యార్థులు ఎవరూ గాయపడలేదని.. అంతా క్షేమంగానే ఉన్నారని రాయబారి తెలిపారు. సోషల్ మీడియా పోస్టుల్లో నిజం లేదని స్పష్టంచేశారు. కిర్గిజ్‌స్థాన్ రాజధాని బిష్కెక్‌లో గత రెండు మూడు రోజులుగా భారత్, బంగ్లాదేశ్, పాకిస్థాన్ విద్యార్థులు ఉంటున్న హాస్టళ్లపై దాడులు జరుగుతున్న ఘటనలు కలవరపెడుతున్నాయి. ఈ గొడవలకు సంబంధించిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో వైద్య విద్యనభ్యసించేందుకు తెలుగు రాష్ట్రాల నుంచి కిర్గిజ్‌స్థాన్ వెళ్లిన విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనకు గురవుతున్న వేళ.. సీఎం రేవంత్ స్పందించారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో

దూసుకుపోతున్న బిజెపి, బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు

మణుగూరు మే 20(నినాదం న్యూస్) : పినపాక నియోజకవర్గం లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం వేడెక్కిపోయింది. కాంగ్రెస్ బిఆర్ఎస్ బిజెపి పార్టీలు విమర్శలు ప్రతి విమర్శలతో ప్రచారంలో దూసుకుపోతున్నారు. అభ్యర్థుల సామర్థ్యం విద్య అర్హతలు గత చరిత్రలు తిరగవేసుకుంటూ ఒకరినొకరు ప్రతి విమర్శలు చేసుకుంటూ ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఎన్నికల ప్రచారంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు పేదలకు అందే విధంగా యుహరచని చేసుకుంటూ ప్రచారంలో ముందుకు వెళ్తున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కేవలం గ్రాడ్యుయేట్స్ కి సంబంధించినవి కాబట్టి గ్రాడ్యుయేట్స్ దగ్గరికి వెళ్లి స్వయంగా అన్ని పార్టీలు ఓటును అభ్యర్థిస్తున్నారు. మార్నింగ్ వాక్ కి వెళ్లిన వాళ్ళు ప్రభుత్వ కార్యాలయంలో జూనియర్ కాలేజీలు డిగ్రీ కాలేజీల్లో గ్రాడ్యుయేట్స్ ని ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు. గ్రాడ్యుయేట్స్ ఓట్లు అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే ఉద్యోగ సమస్యలు ఉద్యోగస్తుల డిమాండ్లు ఉద్యోగస్తుల పిఆర్సి తదితర విషయాలపై పెద్దల సభలో చర్చించి న్యాయం చేస్తామని

ఉద్యోగస్తులకు గ్రాడ్యుయేట్స్ కి నమ్మ పలుకుతున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు వివిధ శాఖల్లో వివిధ వ్యవస్థలో పనిచేసే ఎమ్మెల్సీ అభ్యర్థులుగా పోటీలు ఉండటం ఎన్నికల ప్రచారంలో ప్రాధాన్యత పెరిగింది. గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపొందిన పల్లా రాజేశ్వర్ రెడ్డి పూర్తి వైఫల్యం చెందినట్లు కాంగ్రెస్ బిజెపి పార్టీలు సంయుక్తంగా పెద్ద ఎత్తున ప్రచార నిర్వహిస్తున్నారు. బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి యనమల రాకేష్ రెడ్డి విజయవంతుడు సాఫ్ట్వేర్ ఇంజనీర్ ఉద్యోగానికి రాజీనామా ఇచ్చి ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారని వారు ప్రచారంలో దూసుకుపోతున్నారు. గత ఎన్నికలు వైఫల్యం చెందిన అభ్యర్థి అయిన పల్లా రాజేశ్వర్ రెడ్డి వైఫల్యాలను కాంగ్రెస్ పార్టీ ప్రచార హస్తంగా ఎంచుకుంది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీల్లో ఉన్న తీన్మార్ మల్లన్న పై అనేక విమర్శలు చేస్తూ బిఆర్ఎస్ బిజెపి పార్టీలు సంయుక్తంగా ఆరోపణ చేస్తున్నారు.

అసిస్టెంట్ సెక్షన్ అధికారులు జిల్లాలో పర్యటన

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మే 20 (నినాదం న్యూస్): అసిస్టెంట్ సెక్షన్ అధికారులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేయు పథకాలపై సమగ్రమైన అవగాహన పెంపొందించుకోవాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో 5రోజుల పాటు జయశంకర్ భూపాలపల్లి జిల్పలాలో పర్యటనకు విచ్చేసిన 27 మంది అసిస్టెంట్ సెక్షన్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ప్రజల జీవన విధానంపై చిట్ట చివరి ఇంటిని కూడా పరిశీలించి అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో ప్రభుత్వ సిబ్బంది విధులు ఇలా అన్ని రకాల అంశాలపై శాఖల వారీగా అవగాహన కల్పించుకోవాలని తెలిపారు. గ్రామ స్థాయి పర్యటన భవిష్యత్ ఉద్యోగ జీవితానికి ఎంతో ఉపయోగపడుతుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రజాసేవలో మంచి ఉద్యోగులుగా రాణిస్తూ ప్రజల మన్ననలు పొందాలని ఆయన పేర్కొన్నారు. ఉత్తర రాష్ట్రా లకు తెలంగాణ రాష్ట్రానికి చాలా వ్యత్యాసం ఉంటుందని గ్రామీణ ప్రాంతాలు అత్యధికంగా కలిగిన టువంటి రాష్ట్రం కాబట్టి ప్రజల జీవన విధానంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ నెల 20వ తేదీ నుండి 24వ తేది వరకు కేంద్ర ప్రభుత్వ అసిస్టెంట్ సెక్షన్ అధికారుల బృందం జిల్లాలో పర్యటిస్తుందని, పర్యటనలో భాగంగా గ్రామాల్లో బస చేయాల్సి ఉన్నందున ఎలాంటి లోటుపాట్లు రాకుండా పర్యవేక్షణ చేయాలని ఎంపిడిఓ లకు సూచించారు. 27 మంది అధికారులు 5రోజులపాటు గన్‌పూర్ మండలంలోని చెల్పూర్, రేగొండ మండలంలోని కొడవటంచ, కాటారం మండలంలోని గంగారం, మహాదేవపూర్ మండలంలోని కాళే శ్వరం, భూపాలపల్లి మండలంలోని గొర్లవీడు గ్రామాల్లో అధికారుల బృందం పర్యటించనుం దని ఆయన తెలిపారు. అదే గ్రామాల్లో అధికా రులు బస చేయాల్సి ఉంటుందని అందువల్ల సౌకర్యాలు కల్పనలో ఎలాంటి లోటు పాట్లు రాకుండా ఏర్పాట్లు చేయాలని ఎంపిడిఓలను ఆదేశించారు. భౌగోళిక, సామాజిక, ఆర్థిక స్థితిగతులు, ప్రజల జీవన విధానం, పంటలు, ఎస్సి, ఎస్టీ ఆవాసాలు వారి జీవన ప్రమాణాలు తదితర అంశాలను క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని అన్నారు. ఆయా గ్రామాల్లో అధికారులు పరిశీలించే అంశాలపై ఎంపిడిఓలు కార్యాచరణ ప్రణాళికను అందచేయాలని తెలిపారు. ఈ సమావేశంలో డాక్టర్ మర్రిచెన్నారెడ్డి ఇన్స్టిట్యూట్ ట్రైనింగ్ మేనేజర్ కుమార స్వామి, సిపిఓ శామ్యూల్, డిఆర్డిఓ నరేష్, ఆయా మండలాల ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ జన్మదిన వేడుకలు

కేసముద్రం,మే 20 (నినాదం న్యూస్) : కేసముద్రం బిఆర్ఎస్ పార్టీ ఆఫీసులో మండల ప్రధాన కార్యదర్శి కముటం శ్రీనివాస్ ఆధ్వ ర్యంలో మానుకోట అభివృద్ధి ప్రదాత, జిల్లా సాధకుడు, ప్రజా జీవితమే తనజీవితమని నిత్యం ప్రజల్లో ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటున్న నిరాడంబరుడు, మహబూబాబాద్‌ను విద్యహబ్‌గా మార్చిన గిరిజన ముద్దు బిడ్డ మహబూబాబాద్ మాజీ శాసన సభ్యులు బానోత్ శంకర్ నాయక్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షుడు మేడం రవీందర్ గౌడ్, బొబ్బిలి మహేందర్ రెడ్డి, కొమ్ము రాహుల్, మాజీ మార్కెట్ డైరెక్టర్ కూన భద్రాది, మండల రైతు నాయకుడు సంక పెళ్లి శ్రీనివాస్ రెడ్డి, పిచ్చయ్య, మాజీ సర్పంచ్ ప్రభాకర్, మిట్టగడుపుల మహేందర్, బుర్ర కుమార్, బీమా నాయక్, కుమార్, మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు .

ప్రజల సమస్యలపై చిత్తశుద్ధితో పనిచేయాలి
భూపాలపల్లి జిల్లా ఎస్పి శ్రీ కిరణ్ ఖరే

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మే నినాదం న్యూస్): ప్రజల సమస్యల పరిష్కారానికి పోలీస్ అధికారులు, సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేసి బాధితులకు అండగా ఉంటూ, పిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదివాస్ కార్యక్రమంలో భాగంగా వివిధ మండలాల నుంచి వచ్చిన 13 మంది పిర్యాదుదారుల నుంచి ఎస్పి ఫిర్యాదులను స్వీకరించి, ఆయా ఫిర్యాదులను సంబంధిత పోలీసు స్టేషన్ల అధికారులు సత్వరంగా పరిష్కరించాలని ఎస్పి ఆదేశించారు. పోలీసు పరిధిలోని ప్రతి అంశాన్ని పరిష్కరించడం, బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. సివిల్ వివాదాలను కోర్టులోనే పరిష్కరిం చుకోవాలని సూచించారు. చట్ట వ్యతిరేకంగా వ్యవహరిస్తూ శాంతి భద్రతల పరిస్థితులకు భంగం కలిగించేవారి పట్ల కఠినంగా వ్యవహరించాలని ఎస్పి కిరణ్ ఖరే పోలిసు అధికారులను ఆదేశించారు.

సదరం స్లాట్ బుకింగ్‌పై సీఎం నిర్ణయం అభినందనీయం

చింతపల్లి, మే 20(నినాదం న్యూస్) దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సదరం క్యాంప్ కోసం స్లాట్ బుకింగ్ పట్ల తీసుకున్న నిర్ణయాన్ని పి ఆర్ ఆర్. ఫౌండేషన్ చైర్మన్ చల్లం పాండురంగారావు అభినందించారు. రాష్ట్రవ్యాప్తంగా వికలాంగులు సదరం సర్టిఫికెట్ కోసం గతంలో స్లాట్ బుకింగ్ కోసం అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నారని ఆయన అన్నారు. గతంలో స్లాట్ బుకింగ్ మాసానికొకసారి మాత్రమే రావడం వల్ల వికలాంగులు బుకింగ్ చేసుకోవడానికి వెళ్తే ఒక గంట వ్యవధి లోనే సర్వర్ క్లోజ్ కావడంతో దివ్యాంగులు ఎన్నో రకాల ఇబ్బం దులు ఎదురుకొన్నారని ఆయన అన్నారు. దివ్యాంగుల సమస్యలను గ్రహించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించి స్లాట్ బుకింగ్ ఎప్పుడైనా చేసుకోవచ్చన్న వెసులుబాటు కల్పించడం అభినందనీయమని ఆయన అన్నారు

బలమైన సంకల్పమే విజయానికి పునాది

కోదాడ మే 20: (నినాదం న్యూస్): స్థానిక ఎమ్మెస్ కళాశాలలో గత 45 రోజుల నుండి అంబేద్కర్ ఆశయ సాధన కేంద్రం ఆధ్వర్యంలో నడుస్తున్న పాలిసెట్ కోచింగ్ సెంటర్ లో విద్యార్థులు పోటీ పరీక్షలలో ఎలా ముందంజలో ఉండాలి అనే అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ వాణిజ్య పన్నుల శాఖ ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ సంఘ సభ్యులు,అసిస్టెంట్ కమిషనర్ కే నాగేందర్ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులకు పలు విలువైన సూచనలు చేశారు. విద్యార్థులు గట్టి సంకల్పంతో ఐదు ఆరు సంవత్సరాలు బాగా కష్టపడితే భవిష్యత్తు అంతా బంగారమయం అవుతుందని అన్నారు. ఎంట్రన్స్ టెస్ట్ కు వెళ్లే పిల్లలు ఎలాంటి భయాందోళనకు గురి కాకుండా మనోధైర్యంతో వెళ్లి ఎంట్రన్స్ ను చక్కగా రాసి ఉచితంగా విద్యను అందించిన అస్క్ సంస్థకు, మీ తల్లిదండ్రులకు మంచి పేరు ప్రశ్నిస్టలు తీసుకురావాలని అన్నారు. అనంతరం తెలంగాణ వాణిజ్య పన్నుల శాఖ ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ తరపున ఆస్క్ సంస్థకు కొంత ఆర్థిక సహాయాన్ని అందించినారు. ఆస్క్ ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు. ఆయనతోపాటు జీఎస్టీ ఏసిటిఓ రవీందర్ బాబును సన్మానించారు. ఈ కార్యక్రమంలో అస్క్ అధ్యక్షులు బలుగూరి స్నేహ దుర్గయ్య,ప్రధాన కార్యదర్శి మాతంగి ప్రభాకర్ రావు, కోర్సు డైరెక్టర్ శౌరి, ఫ్యాకల్టీ చెరుకుపల్లి కిరణ్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

డాక్టరేట్ పొందిన బోనగాని నరేష్‌ను సన్మానించిన స్థానిక కార్పొరేటర్

వరంగల్ జిల్లా ప్రతినిధి మే 20 (నినాదం న్యూస్) గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ 40వ డివిజన్ కరీమాబాదు లోని అతి సామాన్య కుటుంబంలో జన్మించిన బొనగాని నరేష్ కాకతీయ విశ్వవిద్యాలయం ద్వారా డాక్టరేట్ పొందడం డివిజన్ కే గర్వకారణం అని స్థానిక కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు. డాక్టరేట్ పొందిన బోనగాని నరేష్, సాగరిక దంపతులను కార్పొరేటర్ మరుపల్ల రవి శాలువాకప్పి బొకే ఇచ్చి ఘనంగా సన్మానించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పి హెచ్ డి చేసి నేడు బొనగాని నరేష్ ప్రతిభతో ఫార్మసీ విభాగంలో రాణించడం దేశానికి ఎంతో ఉపయోగపడే వ్యక్తి అని ఆయన అన్నారు. డివిజన్ లోని విద్యార్థులు అందరూ ఉన్నత చదువులు చదివి సమాజానికి దేశానికి ఉపయోగపడే విధంగా రాణించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు పూజారి విజయ్, కార్యదర్శి వనం కుమార్, నాయకులు కోరే కృష్ణ, మరుపల్ల గౌతం, శెట్టి మోహన్, కళ్యాణపు వెంకటేశ్వర్లు, చీర రమేష్, గజ్జి సాంబయ్య, ఇమ్రాన్, తదితరులు పాల్గొన్నారు.

పది ఫెయిలైన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు
సందర్శించిన జిల్లా విద్యాశాఖ అధికారి

కేసముద్రం మే 20 (నినాదం న్యూస్):జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేసముద్రం స్టేషన్ లో 2023 24 విద్యా సంవత్సరంలో ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేశారు.ఈప్రత్యేక తరగతులను జిల్లా విద్యాశాఖ అధికారి పబ్బరాజు రామారావు సంద ర్శించి విద్యార్థులను ప్రత్యేక తరగతులు వారికి ఎంత వరకు ఉప యోగపడుతున్నాయి అనే విషయాన్ని తెలుసుకున్నారు. అదేవిధంగా ఉపాధ్యాయులు ప్రత్యేక తరగతులకు హాజరవి విద్యార్థుల సందేహాలను తీరుస్తున్నారా లేదా అనే విషయాన్ని కూడా తెలుసుకోవడం జరిగింది.నోడల్ అధికారి జగన్మోహన్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి రాజు ఉపాధ్యాయులు సదయ్య, సురేష్,యాదగిరిలు పాల్గొన్నారు.

జాడి కీర్తి భాయి మరణం తీరని లోటు
జాడి కీర్తి భాయి దశ దిన కార్యక్రమంలో పాల్గొన దుద్దిల్ల శ్రీను బాబు

కాటారం మే 20 నినాదం న్యూస్): మహముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు జాడి కీర్తి భాయి రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా వారి దశదిన కార్యక్రమంలో పాల్గొనీ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేసిన దుద్దిల్ల శ్రీను బాబు కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంతాప సభలో పాల్గొనీ వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి శీను బాబు మాట్లాడుతూ కీర్తిబాయి మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు,పార్టీ కోసం ఎనలేని కృషి చేశారు.
కాంగ్రెస్ పార్టీ ఒక మంచి నాయకురాలిని కోల్పోయిందన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి: అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, మే 20 (నినాదం న్యూస్): జయశంకర్ భూపాలపల్లి కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలకు సంబంధించిన 15 దరఖాస్తులను ఆయన స్వీకరించారు. ప్రజల నుండి అందిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత శాఖలకు ఆయన ఎండార్స్మెంట్ చేశామని ఆయన పేర్కొన్నారు.శాఖల వారిగా పెండింగ్ లో ఉన్న సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు మాజీ మంత్రి ఆర్థికసాయం

తుంగతుర్తి,మే 20(నినాదం న్యూస్): నాగారం మండల కేంద్రంలో ఇటీవలే మరణించిన చిప్పలపెల్లి రాజు, చిప్పలపెల్లి రాములు, నిమ్మల పిచ్చయ్యల కుటుంబాలను సోమ వారం మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి మృతి చెందిన వారి చిత్రపటాలకు పూలమాల వేసే నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు రూ.10 వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు.అదేవిధంగా అనారో గ్యంతో బాధపడుతున్న బొబ్బలి అవిలయ్య ను పరామర్శించి వైద్యానికి సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట అంబయ్య,ఎలుక సైదులు చిప్పలపెల్లి సోమయ్య,చిరంజీవి, భద్రయ్య,మురళి, వెంకన్న,చంద్రయ్య,వంశి,సోమయ్య వెంకటేష్ తదితరులు ఉన్నారు.

బాల్నేపల్లి నివాసి మునీశ్వర్‌కు ఓయూ డాక్టరేట్

మిర్యాలగూడ మే 20 (నినాదం న్యూస్): నల్గొండ జిల్లా మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని అడవి దేవులపల్లి మండలంలోని బాల్నే పల్లి గ్రామ నివాసి రామావత్ మునీశ్వర్‌కు ఉస్మానియా యూని వర్సిటీ డాక్టర్ ప్రధానం చేశారు. ఏ స్టడీ ఆన్ పెర్ఫార్మన్స్ ఎవాల్యూ యేషన్ అఫ్ ఏ-నామ్ విత్ రిఫరెన్స్ టు సెలెక్ట్ డిస్ట్రిక్ట్స్ ఇన్ తెలంగాణ స్టేట్ అనే అంశంపై చేసిన పరిశోదనకు ఉస్మానియా యూనివర్సిటీ ఎగ్జామినేషన్ విభాగం నుంచి డాక్టరేట్ అందుకున్నారు. ఉస్మానియా యూనివర్సిటీ వాణిజ్య విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్ మాజీ వైస్ ఛాన్సలర్, సెంట్రల్ యూనివర్శిటీ ఆఫ్ కేరళ, ప్రొఫెసర్ కే.కృష్ణ చైతన్య ల పర్యవే క్షణలో స్టడీ చేసి డాక్టరేట్ పొందినట్లు పేర్కొన్నారు. అడవిదేవులపల్లి మండలం ,బాల్నేపల్లి గ్రామానికి చెందిన రామావత్ సేవ్య కుమారుడైన మునీశ్వర్ డాక్టరేట్ పొందడం అడవిదేవులపల్లి మండలానికే గర్వకారణం అని మండలానికి చెందిన వివి ధ పార్టీల నాయకులు, గిరిజన సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామీణ వ్యవసాయ కుటుంబ నేపథ్యంతో వచ్చిన రామావత్ మునీశ్వర్ చిన్న తనం నుండే విద్యలో ప్రతిభ చూపిస్తు ప్రాథమిక విద్య ను బాల్నేపల్లి ప్రభుత్వం పాఠశాలలో విద్యనభ్యసించారు. ఉస్మానియా యూనివర్సిటీ నుండి ఉన్నత విద్యలో ఎం కామ్, ఎంబీఏ, పీజీలు పూర్తిచేసి రెండింటిలో యు.జి.సి.నెట్, టీఎస్.సెట్, సాధించడంతోపాటు ఉస్మానియా యూనివర్సిటీ నుండి ఫాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్, నేషనల్, ఇంటర్నేషనల్ ఆర్టికల్స్ని ప్రచురణ చేశారు.ఈ సందర్భంగా యూనివర్సిటీ అధ్యాపకులు, రీసెర్చ్ స్కాలర్స్, బందుమిత్రులు, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

కోదాడ,మే 20(నినాదం న్యూస్): నడిగూడెం మండల కేంద్రంలోని కొల్లు కోటయ్య మెమోరియల్ స్కూల్ 2005-2006 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు సోమవారం శ్రీరంగాపురంలో ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. గత జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటు ఆనందంగా గడిపారు. జీవితంలో మంచి స్థానానికి వచ్చేలా తీర్చిదిద్దిన గురువులను ఘనంగా సన్మానించారు. ఉద్యోగ రీత్య క్షణం తీరికాలేకుండా ఉండే తమకు ఆత్మీయ సమ్మేళనంతో ఒక్కటి కలిసినందుకు సంతోషంగా ఉన్నట్లు పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు. పురుషోత్తమ రెడ్డి, చిరంజీవి, నాగప్రసాద్, రామకృష్ణ, నవీన్, నాగరాజు, నేతాజీ, వెంకటేశ్వర్లు, శ్వేత, భవాని తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు అండగా ప్రజావాణి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 20 (నినాదం న్యూస్) : బాధితుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ప్రజావాణి కార్యక్రమం అండగా నిలుస్తుందని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే తెలిపారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి 10 ఫిర్యాదులు అందాయని తెలిపారు. బాధితుల నుండి అందిన ఫిర్యాదులపై ఆయా అధికారులతో మాట్లాడి పోలీసు పరిధిలోని ప్రతి అంశాన్ని పరిష్కరించడంలో బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భూ సమస్యలు సామరస్యంగా పరిష్కరించుకోవాలని సూచించారు.

ముత్యాలమ్మ అమ్మవారి దేవాలయ నిర్మాణానికి కమిటీ సేవలు ప్రశంసనీయం

- **మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్**
- **రూ.1,54,116 ప్రకటించిన చంద**

మిర్యాలగూడ మే 20 (నినాదం న్యూస్):శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి దేవాలయ నిర్మాణ కమిటీ సభ్యుల సేవలు ప్రశంసనీయమని మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ అన్నారు. సోమవారం ఆలయ కమిటీ అధ్యక్షులు కోల సైదులు ముదిరాజ్ కమిటీ సభ్యులు చైర్మన్ భార్గవ్ ను కలిసి ఆలయం నిర్మాణం గురించి వివరించారు. ఆలయ కమిటీ సభ్యులం దరినీ చైర్మన్ భార్గవ్ ఘనంగా సన్మానిం చారు. అదే విధంగా రూ. 1,54, 116, రూపాయలు తిరునగర్ గంగాధర్, రమేష్, రాజేష్‌ల జ్ఞాపకార్థము తిరునగరు మల్లేశ్వ రమ్మ,తిరునగరు నాగలక్ష్మి భార్గవ్‌లు చందా ప్రకటించడం జరిగిందని పేర్కొన్నారు. వారికి గుడి కమిటీతరఫున ప్రత్యేక ధన్య వాదాలు అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు చేకూరాలని సభ్యులందరూ చల్లని తల్లి ముత్యాలమ్మ దీవెనలు ఉండాలని కోరుకో వడం జరిగిందని సైదులు ముదిరాజ్ పేర్కొన్నారు.కార్యక్రమానికి ఆలయ కమిటీ అధ్యక్షులు కోలా సైదులు ముదిరాజు, కోశాధికారి కోలా రామస్వామి ముది రాజు, కార్య నిర్వాహన అధ్యక్షులు, బిజెపి గౌరవ అధ్యక్షులు బంటు సైదులు ముది రాజ్, మాజీ మున్సిపల్ చైర్మన్ మెరుగు రోశయ్య ముదిరాజ్, గౌరవ సలహాదా రులు బంటు శ్రీనివాస్ ముదిరాజ్, బంటు లక్ష్మీనారాయణ ముదిరాజ్, పబ్లిసిటీ సెక్ర టరీ కొంక ఎంకన్న ముదిరాజ్, బంటు దుర్గయ్య ముదిరాజ్ లింగంపల్లి శ్రీనివాసు ముదిరాజ్, నక్క బిక్షం ముదిరాజ్,మెరుగు సంజీవ్ ముదిరాజ్, కోలా రవి ముదిరాజ్, బంటు సైదులు ముదిరాజ్, మామిడాల ఎల్లమ్మ ముదిరాజు, బంటు సైదులు ముదిరాజ్, దడవాయి పల్ల రాము ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

కనిలాల్ నాయక్ మృతి చాలా బాధాకరం

చింతపల్లి, మే 20(నినాదం న్యూస్): నల్లగొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ తండ్రి కనిలాల్ నాయక్ మృతి చాలా బాధాకరమని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. సోమవారం దేవరకొండ పట్టణంలో కనిలాల్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు.

శాసనమండలి పట్టభద్రుల ఎన్నికల పోలింగ్ కేంద్రాల పరిశీలన

మిర్యాలగూడ, మే 20(నినాదం న్యూస్) నల్లగొండ, వరంగల్, ఖమ్మం శాసనమండలి పట్టభద్రుల నియోజకవర్గం ఎన్నిక ఈ నెల జరగనుండగా మిర్యాలగూడ పట్టణంలోని పోలింగ్ కేంద్రాలను మిర్యాలగూడ తహసీల్దార్ ఎన్.హరిబాబు సోమవారం పరిశీలించారు. మిర్యాలగూడ పట్టణంలో సుమారు 13 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. అందులో జిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాలలోని 509, 510 నెంబర్ పోలింగ్ కేంద్రాలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బకాల్వాడలోని 511, 512, 513 నెంబర్ పోలింగ్ కేంద్రాలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తాల్లగడ్డలోని 515, 516, 517 కేంద్రాలు, నాగార్జున డిగ్రీ కళాశాలలోని 518, 519 కేంద్రాలు, ఈదులగూడలోని మండల పరిషత్ ప్రాథమికొన్నత పాఠశాలలోని 520, 521కేంద్రాలను మౌలిక వసతులు పరిశీలించారు,పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కల్పించిన సౌకర్యాలను కొనసాగించాలని కోరారు. అదే విధంగా ఈదులగూడ, సుందర్ నగర్, చైతన్య నగర్ లలో ఎమ్మెల్సి పోలింగ్ స్లిప్పుల పంపిణీ పరిశీలించి పంపిణీ చేశారు. ఆయన వెంట బిఎల్ఓ, అంగన్వాడీ టీచర్ బి.పార్వతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి, కరుణాకర్ రెడ్డి ఉన్నారు.

రూ.30 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన పంచాయతీ కార్యదర్శి

హైదరాబాద్ ,మే 20 (నినాదం న్యూస్): : ఓ ఇంటి నిర్మాణం కోసం రూ.30 వేలు లంచం తీసుకుంటుండగా పంచాయతీ కార్యదర్శి, బిల్ కలెక్టర్‌ని ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఏసీబీ డీఎస్పీ ఆనంద్ కుమార్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని నానాజీపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో హైదరాబాద్ నగరంలోని యాకత్‌పూర ప్రాంతానికి చెందిన భర్కత్ అలీ అనే వ్యక్తికి 500 గజాల ఫ్లాటు ఉన్నది. ఆ ఫ్లాటులో ఇంటి నిర్మాణంతో పాటు చుట్టు ప్రహరీ గోడ నిర్మాణం, ఇంటి నంబర్ ఇవ్వడానికి బాధితుడు నానాజీపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి రాధికా రెడ్డిని కలిశారు. ఇందుకు గాను 60వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బాధితుడు చేసేదిలేక ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. వారి సూచనల మేరకు సోమవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో డబ్బులు తీసుకుంటుండగా%%%. కార్యదర్శి, కారోబార్‌లను రెడ్ హ్యాండ్ హ్యాండ్‌గా పట్టుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని డీఎస్పీ తెలిపారు.

ఓయూలో 'డీబీటీ బిల్డర్' ప్రైమరీ సెల్ కల్చర్ ల్యాబ్ ప్రారంభం

ఉస్మానియా యూనివర్సిటీ : ఉస్మానియా యూనివర్సిటీ జెనెటిక్స్ విభాగంలో 'డీబీటీ %-% బిల్డర్' ప్రైమరీ సెల్ కల్చర్ ల్యాబ్‌ను అధికారులు సోమవారం ప్రారంభించారు. కేంద్రప్రభుత్వ డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయో టెక్నాలజీ పథకమైన బూస్ట్ టు యూనివర్సిటీ ఇంటర్‌డిసిప్లినరీ లైఫ్ సైన్స్ డిపార్ట్‌మెంట్స్ ఫర్ ఎడ్యుకేషన్ అండ్ రీసర్చ్ (డీబీటీ %-% బిల్డర్)కింద ఈ ల్యాబ్‌ను ఏర్పాటు చేశారు. దీని కింద ఓయూకు అయిదేళ్లకు గాను ఒక ప్రాజెక్టుకు రూ.8.03 కోట్లు మంజూరయ్యాయి. ఈ ప్రాజెక్టుకు కోఆర్డినేటర్‌గా ప్రొఫెసర్ స్మిత సి. పవార్, కోకోఆర్డినేటర్లుగా ప్రొఫెసర్ జితేందర్ నాయక్, ప్రొఫెసర్ కరుణ రూపాల వ్యవహరించనుండగా, మొత్తం వివిధ విభాగాలకు చెందిన 18 మంది అధ్యాపకులు ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్లుగా పనిచేయనున్నారు. ల్యాబ్‌లో అధునాతన పరికరాలను సమకూర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఓయూ వీసీ ప్రొఫెసర్ రవీందర్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ, ఓఎస్డీ ప్రొఫెసర్ రెడ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్ రెడ్డి వాకర్స్‌తో మీట్

బిఆర్ఎస్ పట్టభద్రుల నియోజకవర్గస్థాయి సన్నాహక సమావేశం కేటీఆర్ రాక

మిర్యాలగూడ, మే 20 (నినాదం న్యూస్): నల్లగొండ-వరంగల్-ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో భాగంగా బిఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి గెలుపు కోసం బిఆర్ఎస్ పార్టీ మిర్యాల గూడ నియోజవర్గ స్థాయి ఉపఎన్నికల సన్నాహక సమావేశం ఈ నెల 21 సాయంత్రం 4 గంటలకు స్థానిక ఎస్వి గార్డెన్స్ లో ఏర్పాటు చేసినట్లు మాజీ ఎమ్మెల్యే, సమన్వయకర్త నల్లమోతు భాస్కర్ రావు తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కెటీ రామారావు (కెటీఆర్) మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి పలువురు ముఖ్య నేతలు హాజరుకానున్నారని తెలిపారు. మిర్యాల గూడ బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, మిర్యాలగూడ నియోజక వర్గ పట్టభద్రులు, నాయకులు, కార్యకర్తలు, పట్టణ, అన్నీ మండలాల కమిటీ అధ్యక్షులు, కార్యవర్గం, గ్రామ, టౌన్ వార్డుల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు, రైతు విభాగం, మహిళా విభాగం, కార్మిక విభాగం, యువజన విభాగం, విధ్యార్థి విభాగం, బిసి విభాగం, ఎస్సి విభాగం, ఎస్టి విభాగం, మైనారిటీ, సోషల్ మీడియా విభాగాల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు, నియోజకవర్గ బిఆర్ఎస్ అభిమానులు సకాలములో హాజరై సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

నేడు ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్ రెడ్డి వాకర్స్ తో మీట్

నల్లగొండ-వరంగల్-ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా మిర్యాలగూడ నియోజకవర్గంలో మన బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి ఈనెల 21న ఉదయం 5.30 కు మిర్యాలగూడ టౌన్ ప్రభుత్వ జూనియర్ కళాశాల లో మార్నింగ్ వాకర్స్ తోటి మీట్ అవుతారని ఉదయం 6.15 కు మిర్యాలగూడ పట్టణంలోని క్యాంప్ మైదానం నందు మార్నింగ్ వాకర్స్ తోటి మీట్ కార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్ రెడ్డి తో పాటు మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ప్రచారంలో పాల్గొంటారని బిఆర్ఎస్ పార్టీ నాయకత్వం పేర్కొన్నారు.

జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు

వనపర్తి జిల్లా ప్రతినిధి మే 20 (నినాదం న్యూస్): సినీ నటుడు జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం వనపర్తి జిల్లా పెబ్బేరు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎన్టీఆర్ 41వ జన్మదిన వేడుకలు అభిమానులు ఘనంగా జరుపుకున్నారు అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కేక్ కట్ చేసిన అనంతరం కేంద్రంలో రోగులకు బ్రెడ్లు పండ్లు అందజేశారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు టి ఎన్ ఎల్లారెడ్డి మాట్లాడుతూ ఎన్టీఆర్ యాక్టింగ్ డాన్సు డైలాగుల్లో ఎవరెస్ట్ శిఖరాలకు ఎదిగిన తారకరాముడు ఈ తరం నటుల్లో తనను కొట్టే వారే లేరని నిరూపించుకున్నాడని నూనూగు మీసాల వయసులోనే స్టూడెంట్ నెంబర్ వన్ ఆది సింహాద్రి సినిమాల్లో రికార్డులు కొల్లగొట్టాడు అని చెప్పారు మధ్యలో ఫ్లాప్స్ వచ్చిన టెంపర్ మూవీ తో టాలీవుడ్ టెంపర్ లేపాడు త్రిబుల్ ఆర్ సినిమాల్లో గ్లోబల్ స్టార్ దేశవ్యాప్తంగా బెస్ట్ యాక్టర్ గా పేరు తెచ్చుకున్నాడని అన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బలపాల సుధాకర్ మండల ఉపాధ్యక్షులు పెద్దికోట్ల బుచ్చిబాబు భాస్కర్ గౌడ్ బలపాల రమేష్ రాంబాబు బాలరాజు తిరుమలేష్ శేఖర్ తారక రాముడు తదితరులు పాల్గొన్నారు.

సిపిఐ పోరాటంతో కూలీలకు సౌకర్యాలు ఏర్పాటు

కేసముద్రం మే 20 (నినాదం న్యూస్): మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో పనిచేస్తున్న కూలీలకు సౌకర్యాలుకల్పించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించడం వలన కూలీలకు అధికారులు కనీస సౌకర్యాలు కల్పించారని సిపిఐ మండల సహా య కార్యదర్శి మంద భాస్కర్ అన్నారు. సోమవారం మండల మండల కేంద్రంలో ఒక పత్రిక ప్రకటన విడుదల చేస్తూ అమీనాపురం గ్రామంలో ఉపాధి కూలీలు పనిచేస్తున్న ప్రదేశంలో కనీస సౌకర్యాలైన త్రాగునీరు, టెంటు (నీడ), ఫస్ట్ ఎయిడ్ బాక్స్ ,ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో లేకపోవడం వలన కూలీలు ఇబ్బందులకు గురవుతున్న నేపథ్యంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో పని ప్రదేశం దగ్గర వెళ్లి కూలీల సమస్యలను తెలుసుకొని వారి సమస్యల పరిష్కారం కోసం అధికారుల దృష్టికి పత్రికల ద్వారా తెలపడం జరిగిందన్నారు. ఉపాధి హామీ చట్టం ప్రకారం కూలీలకు సౌకర్యాలు తక్షణమే కల్పించకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరిక చేసిన నేపథ్యంలో స్పందించిన గ్రామపంచాయతీ కార్యదర్శి కందిపాటి శిరీష, ఫీల్డ్ అసిస్టెంట్ చీపిరి మల్లయ్య లు కూలీలకు సౌకర్యాలు కల్పించారన్నారు. భవిష్యత్తులో కూలీలకు ఏ సమస్యలు వచ్చిన సిపిఐ పార్టీ వారికి అండగా ఉండి సమస్యల పరిష్కారం కోసం పోరాడుతుందన్నారు. కనీससౌకర్యాలు కల్పించేందుకు కృషి చేసిన సిపిఐ పార్టీకి, అధికారులకు కూలీలు ధన్యవాదాలు తెలిపారు. ఈ ప్రకటన విడుదల చేసిన వారిలో సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి దాసరి లింగస్వామి పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే జయ రాములు విగ్రహానికి కౌన్సిల్ అనుమతి చేయాలి

అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్

వనపర్తి జిల్లా ప్రతినిధి మే 20 (నినాదం న్యూస్): స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే జయ రాములు విగ్రహ ఏర్పాటుకు కౌన్సిల్ తీర్మానం చేయాలని, మున్సిపల్ చైర్మన్ కౌన్సిలర్ల కు పత్రాన్ని అందించిన అఖిలపక్ష ఐక్యవేదిక. సోమవారం వనపర్తి మున్సిపాలిటీలో మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ కౌన్సిల్ సభ్యుల సమక్షంలో అఖిల పక్ష ఐక్యవేదిక నాయకులు సతీష్ యాదవ్, ఎస్సీ మానిటరింగ్ సభ్యులు గంధం నాగరాజు, సిపిఐ కార్యదర్శి రమేష్, టిడిపి నాయకులు కొత్త గొల్ల శంకర్, నాయకులు శివకుమార్ తదిత రులు ఈనెల 24 మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ మూలముల్ల జయ రాములు వర్ధంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, దానికి సంబంధించిన తీర్మానాలు చేయాలని కోరడం జరిగింది. దానికి స్పందించిన చైర్మన్ వైస్ చైర్మన్ ప్రస్తుతం ఎన్నికల కోడ్ ఉందని, దాని తర్వాత ఎమ్మెల్యే కలెక్టర్‌ని సంప్రదించి సానుకూలంగా నిర్ణయం తీసుకుంటామని తెలియజేయ డంతో వారికి ధన్యవాదాలు తెలిపిన అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు.అధ్యక్షులు సతీష్ యాదవ్ మాట్లాడుతూ గతంలో కౌన్సిల్ మీటింగ్ జరుగుతున్నప్పుడు ఈ విషయమై అప్పటి చైర్మన్ కౌన్సిల్ సభ్యుల సమక్షంలోనే వినతి పత్రం ఇవ్వడం జరిగిందని వారు దానికి స్పందించలేదని, ఇప్పటి వరకు స్వర్గీయ జయరాములు విగ్రహం నిర్మాణానికి తీర్మానం చేయకపోగా వారి పేరు మీద ఉన్న పంచాయతీరాజ్ గెస్ట్ హౌస్ లాక్కొని, ఆ పేరు తొలగించి ఆఫీసు భవనానికి తీసుకున్నారని ఇలాంటి చర్యల వలన ప్రజలకు నాయకులు దూరమవుతారని వెంటనే మూల మల్ల జయరాములు స్మారకార్థం నిర్మించిన పంచాయతీరాజ్ గెస్ట్ హౌస్ ను పునరుద్ధరించి వనపర్తి ప్రజలకు, ప్రజా సంఘాలకు సౌకర్యం కల్పించాలని కోరారు. స్థానిక ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డి జిల్లా కలెక్టర్ ఎన్నికల కోడ్ తర్వాత సంప్రదించి జయ రాములు స్మారక గెస్ట్ హౌస్‌ను పునరుద్ధరించి, వారి విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేయిస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు సిపిఎం మద్దతు

జిల్లా నాయకులు వెంకటేశ్వర్లు, రవినాయక్

మిర్యాలగూడ, మే 20(నినాదం న్యూస్) నల్గొండ- ఖమ్మం- వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మద్దతు ప్రకటిస్తున్నామని సిపిఎం జిల్లా నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి రవినాయక్ అన్నారు. మాట్లాడుతూ నల్లగొండ, వరంగల్, ఖమ్మం ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గానికి జరగనున్న శాసనమండలి ఎన్నికల్లో కాంగ్రెస్ కు మద్దతివ్వాలని సీపీఎం రాష్ట్ర పార్టీ నిర్ణయించిందన్నారు. లౌకిక విలువలు, ప్రజాస్వామ్యం కోసం, ఇండియా కూటమి భాగస్వామి అయిన కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తున్నామన్నారు. అదేవిధంగా బీజేపీని ఓడించటం కోసం ఇండియా కూటమి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మద్దతు ప్రకటిస్తున్నదని, పట్టభద్రులైన ఓటర్లు కాంగ్రెస్ అభ్యర్థికి ఓటేసి గెలిపించాలనీ, మతోన్మాద బీజేపీని ఓడించాలని సీపీఎం పిలుపు నిస్తుందని అన్నారు. వారి వెంట దేవీలాల్, సతీష్ ఉన్నారు.

గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో 4 సార్లు గెలిచి విజయడంఖా మోగించాం

- **ఈ సారి కూడా విజయం మాదే.**
- **కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న మోసం అందరికి అర్థం అయింది.**
- **మాజీ మంత్రి, సూర్యాపేట శాసన సభ్యులు జగదీశ్ రెడ్డి.**

నల్గొండ బ్యూరో, మే 20 (నినాదం న్యూస్): గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో 4 సార్లు గెలిచి విజయడంఖా మోగించాము.ఈ సారి కూడా విజయం మాదే. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న మోసం అందరికి అర్థం అయిం దని మాజీ మంత్రి, సూర్యాపేట శాసన సభ్యులు జగదీశ్ రెడ్డి విమర్శించారు.జిల్లా పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, జడ్పీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి, నల్గొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి లతో జిల్లా పార్టీ కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా, రేపు కేటీర్ జిల్లా లో నిర్వహించే ప్రచార సమావేశాల్లో పాల్గొంటారని,కేటీర్ సమావేశాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.గుజరాత్ లో కూడా పేదరికం పెరిగింది.దేశం యావత్తు అంధకారం లోకి వెళ్ళింది.ఎన్నికలప్పుడే పాకిస్థాన్ గురించి మాట్లాడుతారు ఈ బీజేపీ వాళ్ళు బీజేపీ అసలు రంగు బయటపడింది.కాంగ్రెస్ దేశ వ్యాప్తంగా అట్టర్ ప్లాప్ అయింది. ఇక్కడ కూడా అబద్ధపు ప్రచారాలు చేస్తూ కాలం గడుపుతున్నది ఈ ప్రభుత్వం.రుణమాఫీ చేస్తాం అంటూ మభ్యపెడుతున్నారని ఏద్దేవా చేశారు.బీసీ గణన చేసిన తర్వతే స్థానిక ఎన్నికల నిర్వహిస్తాం అని చెప్పిన కాంగ్రెస్ మాట మార్చిందన్నారు.యువత ఇవి అన్ని ఆలోచన చేయాలి. యువతను నిలువునా ముంచింది కాంగ్రెస్ అని , ప్రభుత్వ వసతి గృహాల్లో విష ఆహారం తిని విద్యార్థులు చనిపోతున్నారు. ఇంత కంటే దౌర్భాగ్యం ఇంకోటి వుంటాదా అని ప్రశ్నించారు.పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల లో యువత విచక్షణ తో ఓటయ్యాలని విజ్ఞప్తి చేశారు.కోమటిరెడ్డి లాంటి చిల్లర వ్యక్తి గురించి మాట్లాడటం సమయం దండగ అన్నారు.అతను నిలకడ లేని వ్యక్తి అని విమర్శించారు.మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గ్రాడ్యుయేట్ ఓటర్లు ఆలోచన చేసి ఓటయ్యాలి. టిఆర్ఎస్ పార్టీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఉద్యోగాలు భర్తీ చేస్తే,, వాటి అపాయిం ట్మెంట్ కాపీలను పంచుతూ రేవంత్ రెడ్డి పచ్చి అబద్ధాలు అడుతున్నాడు. బీజేపీ పార్టీ అన్ని వ్యవస్థ లను చిన్నాభిన్నం చేసింది. కాంగ్రెస్ అన్ని వర్గాలను మోసం చేసింది.పార్టీల అభ్యర్థులను చూసి ఓటయ్యాలి.పోరాటం చేసే వారిని ప్రోత్సహించాలని అభ్యర్థించారు.మా అభ్యర్థి పోరాట పటిమ కలవారని,.మొదటి ప్రాధాన్యత ఓటేసి గెలిపించాలన్నారు. సమావేశంలోమాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చీర పంకజ్ యాదవ్. విష్ణువర్ధన్ రావు,జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు మల్లికార్జున రెడ్డి నలగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి.కనగల్ ఎంపీపీ కరీం పాషా, బక్క పిచ్చయ్య. కంచనపల్లి రవీందర రావు. నల్గొండ పట్టణ పార్టీ అధ్యక్షులు,బోనగిరి దేవేందర్,సింగిల్ విండో చైర్మన్ వంగాల సహదేవరెడ్డి, నల్గొండ మండల పార్టీ అధ్యక్షుడు దేప వెంకట్ రెడ్డి, కౌన్సిలర్లు మారగోని గణేష్ వట్టిపల్లి శ్రీనివాస్. మెరుగు గోపి.పిన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి సుంకి రెడ్డి వెంకట్ రెడ్డి, బడుపుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

వాల్టాకు తూట్లు..!?

- **విచ్చలవిడిగా బోర్ వెల్ పనులు..**
- **భూగర్భ జలాల పెరుగుదలకు ఆటంకమే..**

కోదాడ,మే 20(నినాదం న్యూస్): ప్రకృతి సంపదను ధ్వంసం చేసేలా.. భూగర్భ జలాల పెరుగుదలకు అడ్డుకట్ట పడేలా.. బోర్ వెల్ పనులు ఉన్నాయి. అనంతగిరి మండలంలో విచ్చలవిడిగా బోర్ వెల్ పనులు నడుస్తున్నాయి. అనుమతులతో మాకు పని ఏంటి!? అనేలా బోర్వెల్ మిషన్లతో భూమాత గుండెల్లో యంత్రాల సాయంతో గునపాలు దించుతున్నారు. మండలంలో మారుమూల పల్లెలో అయితే పగలు రాత్రితో తేడా లేకుండా బోర్వెల్ పనులు నడుస్తున్నాయి అంటే అతిశయోక్తి కాదనే చెప్పాలి. ఇప్ప టికైనా అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని చెప్పవచ్చు. వాస్తవానికి త్రాగునీటి బోరు ఏర్పాటు చేయాలంటే స్థానిక తాసిల్దార్ అనుమతి ఉండాలి. అదే సాగునీరు బోరు ఏర్పాటు చేయాలంటే భూగర్భ జల శాఖ పేరిట 1500 రూపాయలు చలానా చెల్లిస్తే ఆ శాఖ వారు వచ్చి నీటి లభ్యత ప్రాంతాన్ని గుర్తిస్తారు. అప్పు డు స్థానిక రెవిన్యూ కార్యాలయంలో తాసిల్దారు దరఖాస్తు చేసి అనుమతి వచ్చిన తర్వాత సాగు నీరు బోరు ఏర్పాటు చేయాలి. అన్ని టికంటే ముఖ్యం బోరీబోర్కి మధ్య 100 మీటర్ల దూరం ఉండాలి. ఈ నిబంధ నలకు మండలంలో నీళ్లు పదిలారని చెప్పాలి. బోర్వెల్ పనులు విషయంలో నిబంధనలో అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకున్న దాఖలాలు లేవనే చెప్పాలి. బోర్వెల్ పనుల్లో ప్రభుత్వ నిబంధనలకు విరు ద్ధంగా పనులు నిర్వహిస్తే 50 వేల రూపాయల జరిమా నా, నెల నుంచి ఆరు నెలల పాటు జైలు శిక్ష విధించే 3 అవకాశాలు ఉన్నాయి.. మండలం లో మారుమూల పల్లెలోఅయితే పగలు రాత్రితో. తేడా లేకుండా బోర్సెల్ పనులు నడుస్తున్నాయి. అంటే అతిశయోక్తి కాదనే చెప్పాలి. ఇప్ప టికైనా.. అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవా ల్సిన అవసరం ఉందని చెప్పవచ్చు.

నిబంధనలు పాటించేదెవరూ!?

వాస్తవానికి త్రాగునీటి బోరు ఏర్పాటు చేయాలంటే స్థానిక తాసిల్దార్ అనుమతి ఉండాలి.. అదే సాగునీరు బోరు ఏర్పాటు చేయాలంటే భూగర్భ జల శాఖ పేరిట 1500 రూపాయలు చలానా చెల్లిస్తే శాఖ వారు వచ్చి నీటి లభ్యత ప్రాంతాన్ని గుర్తిస్తారు. అప్పుడు స్థానిక రెవిన్యూ కార్యాలయంలో తాసిల్దారు, దరఖాస్తు చేసి అనుమతి వచ్చిన తర్వాత సాగునీరు బోరు ఏర్పాటు చేయాలి.అన్నిటికంటే ముఖ్యం బోర్డ్ బోర్కి మధ్య 100 మీటర్ల దూరం ఉండాలి. ఈ నిబందనలకు మండలంలో నీళ్లు పదిలేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తప్ప నిసరిగా వాల్టా చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలుపరిచేలా తీసుకొచ్చేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజల కోరుతున్నారు.

వ్యవసాయ శాఖ మంత్రికి రైతుల సమస్యలు కనబడడం లేదా..?

- బోనస్, రుణమాఫీ, రైతు భరోసా , ధరణిలపై మాట మార్చారు
- కొత్తపల్లి ఎమ్మార్వోకు వినతి పత్రం సమర్పించిన పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు

కరీంనగర్, మే 20(నినాదం న్యూస్): రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సమస్యలు తమకు పట్టవు అన్నట్లు వ్యవహరిస్తుందని , ముఖ్యంగా.ఆశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వం రావుకు అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు భరోసా కల్పించి, వారి సమస్యలను పరిష్కరిం చాలనే చిత్తశుద్ధి లేకపోవడం దారుణమని , వ్యవసాయ మంత్రిగా తుమ్మల ఏం చేస్తున్నారని బిజెపి కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయి నపల్లి ప్రవీణ్ రావు ప్రశ్నించారు. రైతుల సమ స్యల పరిష్కారం కొరకు, అకాల వర్షాలతో నష్ట పోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ బిజెపి కొత్తపల్లి మండల శాఖ ఆధ్వర్యం లో సోమవారం స్థానిక ఎమ్మార్వోకు వినతిపత్రం సమర్పించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రవీణ్ రావు మాట్లా డుతూ అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని, పంటలపై ఎలాంటి కోతలు, కటింగ్‌లు విధించ కుండా మద్దతు ధరతో పూర్తి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ముఖ్యంగా ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను, గ్యా రంటీలను గాలికి వదిలేసిందన్నారు.

ఎన్నికల్లో రైతుల ఓట్లు దండుకోవడానికి కాం గ్రెస్ చేసిన ఎత్తుగడని స్పష్టంగా అర్థమవుతుం దన్నారు. అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు కావస్తున్న నేటికీ రైతుకి ఇచ్చిన ఏ ఒక్క హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చ లేదన్నారు.ముఖ్యంగా ఎకరా పంటకు ఇస్తామన్న 500 బోనస్, రెండు లక్షల రుణమాఫీ, రైతు భరోసా రూ.15000 , రైతు కూలీల 12,000, ధరణి రద్దుపై కాంగ్రెస్ ప్రభు త్వం పూటకో మాట మాట్లాడుతు, రైతాంగాన్ని మోసం చేసిం దని మండిపడ్డారు. రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభు త్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుం దని, రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలనే చిత్తశుద్ధి రేవంత్ రెడ్డి ప్రభు త్వానికి లేదని స్పష్టంగా అర్థమవుతుం దన్నారు. రైతులను గోసపెట్టిన ఏ ప్రభుత్వాలు మనగడ సాధించ లేదని, కాంగ్రెస్ ప్రభుత్వానికి, గత బిఆర్ఎస్ ప్రభుత్వానికి పెద్ద తేడా ఏమీ లేదని, త్వరలోనే రేవంత్ రెడ్డి సర్కార్ భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు.

రైతులు ఉద్యమిస్తే కార్లు,గుర్రాలతో

తొక్కించిన ఘనత బీజేపీది

- తప్పుడు ప్రచారాలు చేస్తే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదు
- సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఫైర్

కరీంనగర్, మే 20 (నినాదం న్యూస్): ఎటు వంటి కోతలు విధించ కుండా ధాన్యం కొనుగోలు చేస్తుంటే ఉనికి చాటుకోవ డానికి భాజపా నాయకులు డ్రామాలు చేస్తున్నారని సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ధ్వజ మెత్తారు.నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టంగా వర్షాకాలం పంట నుండి బోనస్ ఇస్తామని చెప్పినప్పటికీ భాజపా రాద్దాంతం చేస్తుందని ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తోందని అన్నారు.నల్లచెట్టాలు తీసుకువచ్చి రైతుల నడ్డి విరిచే ప్రయత్నం చేస్తే వాటిని రద్దు చేయాలని రైతులు ఉద్యమం చేస్తే రైతులను కార్లు,గుర్రాలతో తొక్కించిన భాజపా నాయకులకు రైతుల గురించి మాట్లాడే కనీస అర్హత లేదని నరేందర్ రెడ్డి అన్నారు.కోడిగుడ్డు మీద ఈకలు పీకినట్టు కల్లాలకు పోయి రైతులకు ఏదో అన్యాయం జరిగిపోతు న్నట్టు మాట్లాడుతున్నారని బిఆర్ఎస్ ప్రభుత్వంలో క్వింటాలుకు అయిదు నుండి పది కిలోలు కోతలు విధించిన రోజు వీళ్ళు ఎక్కడున్నారని నరేందర్ రెడ్డి ఎద్దేవా చేశారు.తప్పుడు ప్రచారాలు చేస్తే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షపాతి అని,రైతు లపై రబ్బర్ బుల్లెట్ల తో దాడి చేసి గాయపరిచిన చరిత్ర భాజపా ప్రభుత్వంది అని నరేందర్ రెడ్డి అన్నారు.ఈ విలేఖరుల సమావేశంలో శ్రవణ్ నాయక్,ఎండి చాంద్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి,దండి రవీందర్, షబానామహమ్మద్,జీడి రమేష్,మెతుకు కాంతయ్య, సతీష్ రావు, కూన దామోదర్,పొరండ్ల రమేష్, మేకల నర్సయ్య,మహమ్మద్ భారీ,జ్యోతి రెడ్డి,ఉప్పరి అజయ్, మాసుమ్ ఖాన్,మామిడి సత్యనారా యణ రెడ్డి,నాగులసతీష్,తిరుమల, హసీనా, ఆంజనేయులు, సర్వర్,హనీఫ్,మామిడి సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం వెంటనే చేయకపోతే

రాష్ట్రవ్యాప్త ఆందోళన

మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు చైతన్య

మల్యాల, మే 20(నినాదం న్యూస్) : కల్లాలలో ఉన్న దాన్యం వెంటనే కొనుగోలు చేయకపోతే బిజెపి రాష్ట్ర వ్యాప్త ఆందోళ నలు చేస్తుందని బిజెపి జగిత్యాల జిల్లా మహిళా మోర్చా ఉపా ధ్యక్షురాలు చైతన్య ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కల్లాలలో ఉన్న ధాన్యం వెంటనే కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలంటూ మల్యాల బిజెపి మండల శాఖ అధ్యక్షులు నేరెళ్ల శ్రావణ్‌తో కలిసి మల్యాల తహసిల్దార్ మునీందర్ కు వినతిపత్రం అందిం చారు.ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం దాన్యం కొనుగోలు చేయక రైతులను ఇబ్బందులకు గురి చేయడంతో పాటు తప్ప తాలు పేరుతో తేమ శాతం రావడంలేదని వడ్లు కొనడం ఆలస్యం చేస్తున్నారని, దానివల్ల వర్షాలు పడి దాన్యం తడిసి రైతులు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తడిసిన ధాన్యాన్ని బేషరతుగా కొనుగోలు చేయడంతోపాటు సన్నరకం, దొడ్డు రకంవడ్లకు ఐదు వందల బోనస్ వెంటనే ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో బిజెపి నాయకులు నులుగొండ సురేష్, కటకం లత,అవుదుర్తి రమ,కరబూజచక్రం, కొక్కెర మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

పంట కొనుగోలులో సీఎం ఆదేశాలు

క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదు

- ఎమ్మార్వోలకు, జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రాల సమర్పట
- కలెక్టరేట్ వద్ద మాజీ శాసనసభ్యురాలు బొడిగ శోభ , బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

కరీంనగర్, మే 20(నినాదం న్యూస్) అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని, కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా రైతులకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ కరీంనగర్ బిజెపి జిల్లా శాఖ గళమెత్తింది.జిల్లావ్యాప్తంగా వరు సగా గత రెండు రోజులుగా వడ్ల కల్లాల పరిశీలన కార్యక్రమాన్ని చేపట్టి ప్రభుత్వా నికి అధికారులకు పత్రికా సమా వేశాల రైతాంగ సమస్యలను విన్నవించారు. సోమవారం జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో బిజెపి మండల అధ్యక్షులు ఎమ్మార్వోలకు, జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు కలెక్టర్ కు వినతి పత్రాలు సమర్పించారు. కరీంనగర్లో జిల్లా కలెక్టర్ వినతి పత్రం సమర్పించిన అనం తరం మాజీ శాసనసభ్యురాలు బొడిగె శోభ, జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడారు.కరీంనగర్ జిల్లాలో అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులం దరికీ నష్టపరిహారం చెల్లించాలని డిమాం డ్ చేశారు.వడ్ల కొనుగోలు కేంద్రాలలో తూకంలో మోసాలకు పాల్పడ్డారనీ,. దీనిపై సమగ్ర విచారణ జరపాలన్నారు. వర్షాలకు తడిచిన పంట ఎలాంటి కండిషన్ లో ఉన్న పూర్తి మద్దతు ధరతో కొనుగోలు చేయాలనీ,కొనుగోళ్ల విషయం లో తాలు , తరుగు, తేమ పేరిట రైతాంగాన్ని ఇబ్బంది పెట్టొద్దన్నారు. తడిసిన పంట కొనుగోళ్ల విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలే క్షేత్రస్థాయిలో అమలు కావడం లేద న్నారు. ప్రధానంగా ఎన్నికల మేనిఫెస్టో, ఆరుగ్యారెంటులో భాగంగా కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన విధంగా క్వింటాల్ కు రూ .500 బోనస్ చెల్లించాలనీ,ప్రస్తుతం కొనుగోలు చేసిన పంటకు సైతం బోనస్ మొత్తాన్ని రైతుల అకౌంట్లో జమ చేయాలన్నారు.రైతులకు రెండు లక్షల రుణమాఫీ తో పాటు,హామీ ప్రకారం, ప్రస్తుత కాలానికి రైతు భరోసా కింద రైతులకు, కౌలు రైతులకు రూ.15000, రైతు కూలీలకు రూ .12000 వెంటనే అందించాలనీ డిమాండ్ చేశారు.నకిలీ విత్తనాలను అరికట్టాలనీ,రాబోయే వర్షాకాలం ని దృష్టిలో ఉంచుకొని ఈ సీజన్లో పంట పొలాలకు అవసరమైన సాగునీటిని అందించడానికి తగిన చర్యలు చేపట్టాలని , రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రైతుల సమస్యల పరిష్కారం కొరకు చర్యలు చేపట్టాలని బిజెపి జిల్లా పక్షాన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో మాజీ జిల్లా అధ్యక్షులు భాస సత్యనారాయణ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, మేకల ప్రభాకర్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు మాడ వెంకటరెడ్డి, బత్తుల లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు , జిల్లా అధికార ప్రతినిధులు బొంతల కళ్యాణ్ చంద్ర, గాజే రమేష్, జానపట్లస్వామి, ఎడమ సత్యనారాయణ, సుధాకర్ పటేల్ , మీడియా కన్వీనర్ కటకం లోకేష్, బండ రమణారెడ్డి, రాగి సత్యనారాయణ , సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

పోటీపరీక్షలలో సత్తా చాటిన అల్ఫోర్స్ విద్యార్థులు

విద్యార్థులను అభినందించిన చైర్మన్ నరేందర్ రెడ్డి

కరీంనగర్, మే 20(నినాదం న్యూస్): సోమవారం ప్రకటించబడిన ఐఐటీ జెఈఈ 2024 బి. ఆర్క్ బి. ప్లానింగ్ ఫలితాలలో మా అల్ఫోర్స్ విద్యార్థులు వివిధ క్యాటగిరీ లలో జాతీయస్థాయి అత్యుత్తమ ర్యాంకులు సాధించారని తెలుపుటకు సంతోషిస్తున్నాను. అల్ఫోర్స్ విద్యసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి తెలిపారు.వినాయక్ గుగులోత్ బి.ఆర్క్‌లో 403వ ర్యాంకు, బి.ప్లానింగ్లో 375వ ర్యాంకు సాధించాడు. బి.ఆర్క్‌లో కె.హర్షితరెడ్డి 535, వై.శివమణి 936, ఏ.మౌనిక 1239, టి. పూజిత 1359, ఐ.యోషిత 2096, సి.అర్షిత 2439, ఎస్. సాయిప్రసన్న 2511, అర్.మణిశ్రీ 3516వ ర్యాంకు సాధించగా కె. శ్రేష్ఠ బి.ఆర్క్‌లో 4292 ర్యాంకు, బి.ప్లానింగ్‌లో 2498 వ ర్యాంకు సాధించింది. పోటీ పరీక్షలలో మా అల్ఫోర్స్ చిన్నారులు అద్భుతంగా రాణిస్తున్నారు. పటిష్ట ప్రణాలికతో విద్యా భోధన నిరంతర పర్యవేక్షణ, విద్యార్థుల పట్టుదల అహర్నిషల కృషివల్ల అల్ఫోర్స్ ఇంతటి ఘన విజయం సాధించగలిగిందని ఈ సంధర్భముగా తెలియజేయు చున్నాను. జాతీయస్థాయి అత్యున్నత ర్యాంకులు సాధించిన మా అల్ఫోర్స్ చిన్నారులను వారి తల్లిదం డ్రులను మన. స్ఫూర్తిగా అభినందిస్తున్నాను. ఇంతటి ఘన విజయమునకు తోడ్పడిన మా అధ్యాపక అధ్యాపకేతర బృందానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేయుచున్నాను.

కొండగట్టులో అదనపు జడ్జి పూజలు

మల్యాల, మే 20(నినాదం న్యూస్): ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి సన్నిధానంలో హైదరాబాద్‌కు చెందిన అదనపు జడ్జి పాండురంగారెడ్డి దంపతులు సోమవారం పూజలు నిర్వహించారు.వీరికి ఆలయ అర్చకులు స్వామివారి శేష వస్త్రాన్ని కప్పి ప్రసాదాన్ని అందజేశారు.

హనుమాన్ జయంతి పోస్టర్ ఆవిష్కరణ

మల్యాల, మే 20(నినాదం న్యూస్): కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి సన్నిధానంలో ఈనెల 30 నుండి జూన్ 1వరకు జరిగే పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాల గోడ పత్రికను జగిత్యాల జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాష సోమవారం ఆవిష్కరించారు.జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ యాస్మిన్ భాష మాట్లాడుతూ పెద్ద హనుమాన్ జయంతి సందర్భంగా కొండగట్టుకు వచ్చే భక్తులకు కావలసిన అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసేందుకు అధికారులు సన్నద్ధంగా ఉండాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లు రవీందర్, దివాకర్, ఉన్నట్టు ఆలయ కార్య నిర్వహణ అధికారి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

యువకుడిపై నాయకులు దాడి

ముస్లిం యువతిని ప్రేమించిన పాపానికి భారత్ అనే యువకుడిని విచక్షణారహితంగా కొట్టి నిర్భందించిన నాయకులు

కరీంనగర్, మే 20(నినాదం న్యూస్): ముస్లిం యువతిని ప్రేమించినాడనే కారణంతో యువడునిపై రేకుర్తి గ్రామంలో దాడి చేసి విచక్షణారహితంగా కొట్టి అక్కడి బిఆర్ఎస్ రహీమ్ ఆదేశాలతో కరీంనగర్ పట్టణములో గల యంఐయం నాయకుడు అబ్బాస్ షమీ ఇంటిలో యువకున్ని యువతిని బం ధించి. అబ్జాన్ సమీ అతని అనుచరులు అతి దారుణంగా అబ్బాయిని చిత్రహిం సలకు గురిచేసి కులం పేరుతో దుసించి , అదే అమ్మాయితో ఆమె తల్లితో చెప్పుతో కొట్టించి విడిచిపెట్టిన. అబ్బాస్ షమీ అతని అనుచురులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకొని దళిత యువకునికి రక్షణ కల్పించాలని దళిత సంఘాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు సముద్రాల అజయ్ ఈ రోజు ప్రెస్‌భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో కోరారు. ఈ సందర్భంగా అజయ్ మాట్లాడుతూ, గత కొంతకాలం నుండి పెద్దపెల్లి జిల్లా రామగుండం ప్రాంతానికి చెందిన ఒక్క ముస్లిం యువతి దళిత మాదిగ సామాజిక వర్గానికి చెందిన యువకుడు చింత భరత్ ఇద్దరు కలసి ఒకరిని ఒకరు ఇష్టపడి ప్రేమించుకొ నినారు. నాల్గు రోజుల క్రితం ముస్లిం యువతిని హన్మకొండలో ఉంటున్న దళిత యువకుడు భరతకు ఫోన్ చేసి మనము పెండ్లి చేసుకుం దాము. వచ్చి నన్ను తోలుకొనిపోవాలని భలవంతం చేయగా, భరత్ మోటార్ సైకిల్పై వచ్చి సదరు ముస్లిం యువతిని తీసుకొని రేకుర్తి గ్రామములో తనకు తెలిసిన ఇంటికి చేరుకునే సరికి, అప్పటికే బొమ్మకల్ టైపాస్ రోడ్డు వద్ద,కొంత మంది ముస్లిం యువకులు మోటార్ సైకిల్ వెంబడించి, రేకుర్తి బస్ స్టేజీ వద్ద అడ్డుకొని, దళిత యువకుడైన చింత భరతపై దాడి చేసి విచక్షణారహితంగా కొట్టినారు. అట్టి దాడిలో ముస్లిం యువుకులతో పాటు, బిఆర్ ఎస్. నాయకుడు రహీం ఉన్నాడు. అక్కడ నుండి రహీం కరీంనగర్ ఎంఐయం నాయకుడు అబ్జాస్ షమీకి సమాచారం ఇవ్వగా అతని ఆదేశాలతో అబ్బాయిని అమ్మాయిని కరీంనగర్ పట్టణములో గల అబ్బాస్ షమీ ఇంటికి తీసుకొనిపోయి అక్కడ ఇంటిలో అబ్బా యిని నిర్భందించి అతి దారుణంగా చిత్రహింసలకు గురి చేసి, కులం పేరుతో ధూపించి, అమ్మా యితో ఆమె తల్లితో చెప్పులో కొట్టించి విడిచిపెట్టినారు.

అబ్బాస్ షమీ అతని అను చరులపై, చట్టపరమైన కఠిన చర్యలు తీసుకొని దళిత యువరునికి రక్షణ కల్పించి న్యాయం చేయగలరని జిల్లా కలెక్టర్, పోలీస్ కమీషనర్ ను కోరారు. ఈ కార్యక్రమం లో దళిత సంఘాల ఐక్యవేదిక నాయకులు గజ్జెల ఆనంద రావు, సుద్దాల లక్ష్మమన్,గొస్కా శంకర్, అవారి లత, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

రైతాంగ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లండి

తహసీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చిన బీజేపీ శ్రేణులు.

కరీంనగర్, మే 20(నినాదం న్యూస్): అకాల వర్షాల తాకిడితో నష్టపోయిన రైతుల సమస్యలతో పాటుగా పలు నష్టాల విషయా లను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి భాధితులకు న్యాయం చేయాలని తిమ్మాపూర్ బీజేపీ నాయకులు తహసీల్దార్ కోడెం కనకయ్య కు వినతిపత్రం ఇచ్చారు.బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ పిలుపుమేరకు అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు న్యాయం చేసే కార్యక్రమాలలో భాగంగా సోమవారం బీజేపీ మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి నాయకులతో తహసీల్దార్ ను కలిశారు. మండ లంలోని పలు గ్రామాల్లో ఇంకా కొనుగోళ్లు పూర్తి కాలేదని వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసు కోవాలని కోరారు.అధికారంలోకి వచ్చిన వెంటనే ఎకరానికి బోనస్ 500 లు ఇస్తామన్నటువంటి హామీ ఏదని ప్రశ్నించారు.తరుగు, తాలు తో సంబంధం లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రైతులను మోసం చేసిందని వినతిపత్రంలో పేర్కొన్నారు. గతంలో వచ్చిన అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు 10 వేల చొప్పున ఇస్తామన్నటువంటి పరిహారం ఇంకా ఇవ్వలేదని ఆరోపించారు.ఇటీవల కురిసిన అకాలవర్షాలతో నష్టపోయిన వారికి ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. భాధితులకు అండగా ఉండే విషయంలో స్థానిక ఎమ్మెల్యే, మంత్రి చొరవ తీసుకోవాలని కోరారు. జిల్లా ఈసీ మెంబర్ చింతం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శులు కిన్నెర అనిల్, గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, ఉపాధ్యక్షులు పబ్బ తిరుపతి, కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి వేల్పుల రవీందర్ యాదవ్, ఓబీసీ మోర్చా జిల్లా ఈసీ మెంబర్ కొయ్యడ శ్రీనివాస్ గౌడ్,మామిడి రాజు,వేల్పుల అనిల్, రామిడి మహేందర్ రెడ్డి,పసుపుల రాజమల్లు తదితరులు తహసీల్దార్ ను కలిసిన వారిలో ఉన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వ హామీలు నీటి మూటలే..

- రైతులను ఆదుకోవాలని తహసిల్దార్‌కు వినతి
- బీజేపీ మండల అధ్యక్షులు సింగిరెడ్డి తిరుపతి రెడ్డి

జమ్మికుంట, మే 20 (నినాదం న్యూస్): ఇల్లందకుంట మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో మండల తహశీల్దార్‌కి రైతాంగాన్ని ఆదుకోవాలని, ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందించారు. తిరుపతిరెడ్డి మాట్లాడుతూ కొన్ని రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు తోడు, ప్రభుత్వం వ్యవహరిస్తున్న నిర్లక్ష్య ధోరణి మా ప్రాంతంలోని రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైందని రైతులను ఆదుకోవాలన్నారు.బీజేపీ జిల్లా నాయకత్వం పిలుపు మేరకు రైతుల ఇబ్బందులను తెలుసుకోవడానికి, రెండు రోజు లుగా వడ్ల కల్లాల సందర్శనకు వెళ్లాం. రైతులు పడుతున్న ఇబ్బం దులను ప్రత్యక్షంగా చూసామన్నారు. వడ్ల కొనుగోలు ప్రక్రియ ఆలస్యం చేస్తుండటంతో కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు నిద్రాహారాలు మాని కొన్నిరోజులుగా పడిగాపులు కాస్తున్నారని దీనికితోడు అకాల వర్షాల నుంచి కాపాడేందుకు సరిపడ టార్ప లిన్ కవర్లు అందుబాటులో ఉంచడంలో ప్రభుత్వం విఫలమైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో పదే పదే తడుస్తున్న ధాన్యాన్ని తిరిగి అరబెట్టేందుకు రైతులు తిండితిప్పలు మాని అష్ట కష్టాడు పడుతున్నారని ఆయన అన్నారు. కొనుగోలు కేంద్రాలవద్ద వడ్లు తడవకుండా కనీస సౌకర్యాలు కల్పించక పోవడం శోచనీయం. అయినా ఇబ్బందులను అధిగమిస్తూ అన్నదాతలు వడ్లను ఆరబెట్టినప్పటికీ సకాలంలో వాటిని కొని, వారికి విముక్తి కలిగించే నాథుడే కరువయ్యారు. తాలు, తరుగు, తేమతో సంబంధం లేకుండా కనీస మద్దతు ధర చెల్లించి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఆదేశించినప్పటికీ, క్షేత్రస్థాయిలో ఆదేశాలకు అనుగుణంగా జరుగుతున్న దాఖలలే లేకపోవడం విచారకరం.తాలు,తరుగు, తేమ పేరుతో క్వింటాలుకు 5 నుండి 10 కిలోలు కోత పెడుతూ రైతుల కష్టాన్ని దోచుకుంటున్నారు. ఇచ్చిన హామి ప్రకారం కనీస మద్దతు ధర కూడా ఇవ్వకుండా క్వింటాలుకు రూ.200 నుండి రూ.500 ల వరకు రైతులు నష్టపోతున్నారు.సిఎం ఆదేశాలు ప్రకటనలకే పరిమితం అయ్యాయని తెలిసిపోయింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోగా ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా రైతు భరోసా కింద రైతులు, కౌలు రైతులకు ఒక్కో ఎకరాకు రూ.15 వేలు, రైతు కూలీలకు రూ.12 వేలు చెల్లిస్తామని హామీ ఇచ్చింది. అధికారంలోకి వచ్చి సుమారు 6 నెలలైనా రైతు భరోసా కింద రైతుకు సాయం అందలేదు. రూ.2 లక్షల రుణమాఫీ కాలేదు. పండించిన పంటకు డబ్బులు రాక, ప్రభుత్వం నుండి సాయం అందక, చేసిన అప్పులు తీరక రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారుతః తరుణంలో రైతన్నకు అండగా ఉంటూ అన్ని విధాలా ఆదుకోవాలని భారతీయ జనతా పార్టీ ఇల్లందకుంట మండల శాఖ పక్షాన కోరుచున్నాం.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు సింగిరెడ్డి తిరుపతి రెడ్డి, కంకణాల సురేందర్ రెడ్డి,మట్ట పవన్ రెడ్డి,గుత్తికొండ రాంబాబు, నర్రా మధుకర్ రెడ్డి,జంగం సమ్మయ్య, కళాల సంజీవ్,పుట్ట శ్రీధర్,చల్ల జగన్ రెడ్డి,మామిడి విజయ్,నరెడ్ల అనిల్,శ్రీకాంత్, గాజ రవితేజ,మట్ట అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో అభివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా అధికారి నవీన్ కుమార్

జమ్మికుంట, మే 20 (నినాదం న్యూస్): జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఆబాది జమ్మికుంటలో గల ఉన్నత పాఠశాల, ప్రాథ మిక పాఠశాల బాలురు,ప్రాథమిక పాఠశాల బాలికలు ఆబాది ఎస్సీ కాలనీ పాఠశాలలను జిల్లా జనరల్ మేనేజర్ ఇండస్ట్రీస్ నవీన్ కుమార్ ప్రత్యేక అధికారి అమ్మ ఆదర్శ పాఠశాలల పని తీరుపై సందర్శన చేశారని మండల విద్యాధికారి విడుపు శ్రీని వాస్ ఒక ప్రకటనలో తెలిపారు. స్పెషల్ అధికారి మాట్లాడుతూ ఏఈతో మాట్లాడి పలు వివరాలు అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా వారు అన్ని పనులను పూర్తిస్థాయి నాణ్యతతో పాఠశాలలు బాగుపడే విధంగా విద్యార్థులకు ఉపయో గపడే విధంగా పని చేయాలని సూచించారు. అదేవిధంగా ప్రధానోపా ధ్యాయు లతో మాట్లాడుతూ విద్యార్థుల సంఖ్యను తప్పకుండా పెంచే ప్రయత్నం చేసి ఇట్టి పనులను మీరు కూడా ఎప్పటి కప్పుడు పరి శీలిస్తు ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే మా దృష్టికి తీసుకు రావాలని చెప్పారు. అనంతరం మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్ మాట్లాడుతూ అర్బన్ పరిధిలో గల అన్ని పాఠశాలల్లో కరెంటు పనులు, టాయిలెట్ రిపేర్లు, నీటి వసతి ఏర్పాట్లు, మేజర్, మైనర్ రిపేర్లు జరుగుచున్నా యని తెలిపారు. ప్రతిరోజు వీటి యొక్క వివరాలను జిల్లాకు తెలపడం జరుగు తుందన్నారు. మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ వరుణ్ కుమార్ మాట్లాడుతూ ఉన్నతాధికారులు ఇచ్చిన గైడ్లైన్స్ ప్రకారం అన్నిటిని జాగ్రత్తగా పరిశీలన చేస్తూ పనులు చేపట్టడం జరుగు తుందని ఇచ్చిన గడువు కంటే ముందుగానే పూర్తి చేసే దిశగా ప్రయ త్నాలు చేస్తున్నామని వారికి తెలిపారు.ఈ కార్యక్ర మంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జె పద్మ, పూర్ణచందర్, మనెమ్మ,మున్సిపల్ వర్క్ ఇన్స్పెక్టర్ ఆకాష్, సాయి, పట్టణ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు మౌనిక, స్వరూప,షమీమ్ బేగం ,సీఆర్పీలు సురేష్ ,రవి, గుర్రప్ప తదితరులు పాల్గొన్నారు.

అయ్యనా

ఎండు ద్రాక్ష నీరు ఇలా తాగారంటే..

ఆ సమస్యలన్నీ పరార్..!

ప్రస్తుత కాలంలో ఎంతో మంది ఎదుర్కొంటున్న సమస్యల్లో అధిక బరువు కూడా ఒకటి. అధిక బరువు కారణంగా చాలా మంది అనేక అనారోగ్య సమస్యల్ని ఎదుర్కొంటున్నారు.వెయిట్ లాస్ అయ్యేందుకు ఎన్నో రకాల ప్రయత్నాలు చేస్తున్నారు. వ్యాయామం, వాకింగ్, హెల్దీ డైట్, జిమ్ ఇలా చాలానే ట్రై చేస్తున్నారు. అయితే కొన్ని రకాల సింపుల్ చిట్కాలతో కూడా వెయిట్ లాస్ అవ్వొచ్చని నిపుణులు చెబుతున్నారు. వెయిట్ లాస్ అయ్యేందుకు ఎండు ద్రాక్ష వాటర్ ఎంతగానో సహకరిస్తుంది. ప్రతిరోజూ ఎండు ద్రాక్ష నీరు తాగుతూ, మంచి డైట్ మెయిన్ టైన్ చేస్తూ.. వ్యాయామం చేస్తే మీకు కేవలం 10 రోజుల్లోనే రిజల్ట్ కనిపిస్తుంది. ఇలాంటి వాటర్ తాగడం వల్ల మీ బాడీ కూడా ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉంటుంది. మరి ఇంకా ఎండు ద్రాక్ష నీటిని తీసుకుంటే ఎలాంటి లాభాలు ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం.

బాడీని డిటాక్సిఫికేషన్ చేస్తుంది:

ఎండుద్రాక్ష నీటిని తాగడం వల్ల శరీరం డీటాక్సిఫై అవుతుంది. రోజు వారీ జీవితంలో మనకు తెలియకుండానే కాలుష్యం, తినే ఆహారం ఇలా రకరకాల కారణాల వల్ల శరీరంలో మలినాలు అనేవి చేరతాయి. కాబట్టి ఎండు ద్రాక్ష నీటిని తాగడం వల్ల శరీరంలో ఉండే మలినాలు బయటకు పోతాయి. శరీరం ఫ్రీ రాడికల్స్‌తో పోరాడే శక్తి కూడా లభిస్తుంది.

నిద్ర లేమి సమస్యలను దూరం చేస్తుంది:

బరువు పెరిగేందుకు నిద్ర లేమి సమస్యలు కూడా ఒక కారణంగా ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. సరైన నిద్ర లేకపోతే.. తిన్నది అరగక.. పొట్టలో కొవ్వు అనేది నిల్వ ఉండిపోతుంది. అంతే కాకుండా గ్యాస్ అసిడిటీ సమస్యలు కూడా వస్తాయి. కాబట్టి మీరు ఎండు ద్రాక్ష నీటిని తాగితే నిద్ర లేమి సమస్యల్ని దూరం చేస్తుంది.

ఎలక్ట్రోలైట్ సమతుల్యత:

ఎండు ద్రాక్ష నీటిలో పొటాషియం, మెగ్నీషియం వంటివి లభ్యమవుతాయి. ఇవి శరీరంలోని ద్రవాల స్థాయిల్ని కంట్రోల్‌లో ఉంచుతుంది. చెమట వల్ల కోల్పోయిన శక్తి ఈ నీళ్ల వల్ల తిరిగి వస్తుంది. నాడీ వ్యవస్థ పనితీరు, కండరాల తీరును సరి చేస్తుంది.

గట్ హెల్త్:

ఎండు ద్రాక్ష నీరు తాగడం వల్ల గట్ హెల్త్ కూడా మెరుగు పడుతుంది. శరీరంలో నుంచి మలినాలన్నీ బయటకు పంపుతుంది. ఎండు ద్రాక్షలో ఉండే ఫైబర్ జీర్ణ శక్తిని, మలబద్ధకం వంటి సమస్యలు రాకుండా చేస్తుంది.

అధిక రక్తపోటు ఎంతప్రమాదమో తెలుసా?

హైపర్ టెన్షన్ కూడా ఓ విధమైన సైలెంట్ కిల్లర్. అధిక రక్తపోటు ప్రాణాలను నెమ్మదిగా హరిస్తుంది. మీకూ అధిక రక్తపోటు సమస్య ఉంటే ప్రతిరోజూ తప్పకుండా మెడిసిన్ తీసుకోవాలి.అధిక రక్తపోటు వల్ల గుండెపోటు, పక్షవాతం వంటి సమస్యలు వస్తాయి. అసలు అధిక రక్తపోటు ఎందుకు దాడి చేస్తుంది? ఈ సమస్యను ఎలా నియంత్రించవచ్చు వంటి వివరాలు నిపుణుల మాటల్లో తెలుసుకుందాం.. బిర్లా హార్ట్ హాస్పిటల్‌లోని కార్డియాలజీ విభాగం సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ సబ్యసాచి పాల్ మాట్లాడుతూ.. రక్తపోటు వెనుక అనేక జీవనశైలి కారకాలను వివరించారు. వీటిలో వ్యాయామం నుంచి ఊబకాయం, ధూమపానం వరకు అనేక కారకాలు ఉన్నాయి. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల రక్తపోటు అదుపులో ఉంటుందని డాక్టర్ సబ్యసాచి పాల్ అంటున్నారు. కానీ రోజువారీ ఏరోబిక్ వ్యాయామం రక్తపోటును పెంచుతుంది. ముఖ్యంగా రక్తపోటు అదుపులో లేని వారు, శరీర బరువు పెరిగినవారికి, ఊబకాయంతో బాధపడుతున్నవారికి గుండెపోటు ప్రమాదం పెరుగుతుంది. ఊబకాయం కారణంగా అబ్స్ట్రక్టివ్ స్లీప్ అప్నియా తరచుగా సంభవిస్తుంది. ఇది రక్తపోటు ప్రమాదాన్ని కూడా పెంచుతుంది.ప్రిజర్వేటివ్స్, చక్కెర, ఉప్పుతో కూడిన ప్రాసెస్ చేసిన ఆహారాలు రక్తపోటుకు కారణమని డాక్టర్ సబ్యసాచి పాల్ చెబుతున్నారు. ఇందులో అధిక మొత్తంలో కేలరీలు, సోడియం ఉంటుంది. ఇవి అధిక రక్తపోటుతో పాటు కిడ్నీ సమస్యలు, మధుమేహం ప్రమాదాన్ని పెంచుతాయి. అధిక రక్తపోటు ప్రమాదాన్ని నివారించడానికి ఫాస్ట్ ఫుడ్ మానుకోవడం, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యం. రక్తపోటు ప్రమాదాన్ని నివారించడానికి, ధూమపానం, మద్యపానానికి దూరంగా ఉండాలని డాక్టర్ పాల్ సూచిస్తున్నారు. జీవనశైలి కారకాలు మాత్రమేకాకుండా, రక్తపోటుకు మరొక కారకం కూడా ఉంది. అధిక రక్తపోటుకు ఒత్తిడి కూడా కారణం. ఒత్తిడిని తగ్గించుకుని ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించడం ద్వారా అధిక రక్తపోటును అదుపులో ఉంచుకోవచ్చు.మీరు హైపర్‌టెన్షన్ రోగి అయితే, ప్రతిరోజూ తప్పనిసరిగా మందులు వాడాల్సి ఉంటుంది. బిఎమ్ బిర్లా హార్ట్ హాస్పిటల్ కార్డియాలజీ విభాగాధిపతి డాక్టర్ అంజన్ సియోటియా ఈ విషయాన్ని సూచిస్తున్నారు. చాలా మంది హైపర్ టెన్షన్ కు చికిత్స తీసుకోరని డాక్టర్ అంజన్ అంటున్నారు. సగం కంటే ఎక్కువ మందికి తమకు అధిక రక్తపోటు ఉందనే విషయమే తెలియదు. ఎందుకంటే వారు ఎప్పుడూ రక్తపోటును క్రమం తప్పకుండా టెస్ట్ చేయించుకోరు. అలాగే దీనిపై అవగాహన ఉన్న రోగులలో కూడా సగం మంది రోగులు రోజూ మందులు తీసుకోరు. ఈ కారణంగా మరణాల సంఖ్య పెరుగుతుంది. చికిత్స చేయకపోతే సమస్య మరింత తీవ్రతరం అవుతుంది. దీంతో పక్షవాతం, గుండెపోటు వచ్చే అవకాశం ఉంది. కాబట్టి తరచుగా రక్తపోటు పరీక్షించుకోవాలి. అలాగే మందులు తీసుకోవాలని సిఫార్సు చేస్తున్నారు. ఇలాచేస్తే రక్తపోటును నియంత్రించడం సులభతరం అవుతుంది.

తరచూ కళ్లు తిరగడం, శ్వాస తీసుకోవడంలో

ఇబ్బంది తలెత్తుతుందా?

మన శరీరంలో ఉండే ముఖ్యమైన ఖనిజాలలో ఐరన్ ఒకటి. ఇది హిమోగ్లోబిన్‌ను తయారు చేయడంలో, శరీరంలోని వివిధ భాగాలకు ఆక్సిజన్‌ను తీసుకెళ్లడంలో సహాయపడుతుంది.అందువల్ల శరీరంలో ఐరన్ లోపం తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఐరన్ లోపంవల్ల శరీరంలో వివిధ సమస్యలు ఏర్పడతాయి. శరీరంలో ఇనుము లోపం ఉంటే హిమోగ్లోబిన్ తక్కువ స్థాయిలో ఉంటుంది. హిమోగ్లోబిన్ తగ్గినప్పుడు, బలహీనత, అలసట భావన ఎల్లప్పుడూ ఉంటుంది. అంతేకాకుండా వివిధ వ్యాధులు తలెత్తుతాయి.శరీరంలో ఐరన్ లోపం వల్ల కనిపించే ప్రధాన లక్షణాలలో అలసట, బలహీనత ముఖ్యమైనవి. ఐరన్ లోపం రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయిని తగ్గిస్తుంది. ఫలితంగా ఆక్సిజన్ శరీరంలోని వివిధ భాగాలకు సరిగ్గా చేరదు. దీంతో మీరు ఎల్లప్పుడూ అలసటతో, బలహీనంగా కనిపిస్తారు.శరీరంలో ఐరన్ స్థాయి తక్కువగా ఉంటే, ఆక్సిజన్ మెదడుకు చేరదు. ఫలితంగా తలనొప్పి, తల తిరగడం సమస్య పెరుగుతుంది. కాబట్టి శరీరం బలహీనంగా అనిపించినప్పుడు ఈ సమస్యలు ఎక్కువగా వస్తాయి. శరీరంలో ఐరన్ లోపం వల్ల రక్తంలోని ఆక్సిజన్ సామర్థ్యం తగ్గుతుంది. మన శక్తికి ప్రధాన వనరు ఆక్సిజన్. అందువల్లనే ఐరన్ లోపం వల్ల చాలా మందికి శ్వాస ఆడకపోవడం, పని చేస్తున్నప్పుడు ఊపిరి పీల్చుకోలేకపోవడం వంటి ఇబ్బందులు తలెత్తుతాయి.ఐరన్



లోపాన్ని అధిగమించడానికి తాజా కూరగాయలు అధికంగా తీసుకోవాలి. పాలకూర, బీట్‌రూట్, అత్తి పండ్లు, సోయాబీన్స్, అరటిపండ్లను తినవచ్చు. వీటిల్లో ఐరన్ పుష్కలంగా ఉంటుంది.మాంసాహారాల్లో.. శరీరంలో ఐరన్ లోపాన్ని భర్తీ చేయడానికి గుడ్లు, చేపలు, మాంసాన్ని రోజువారీ ఆహారంలో చేర్చుకోవాలి. ముఖ్యంగా కొవ్వు అధికంగా ఉండే మత్స్య ఆధారిత చేపలు, మాంసం తినాలి. తద్వారా ఐరన్ పొందవచ్చు.

క్యాన్సర్ భూతాన్ని

పారదోలే అద్భుత ఫలం

ఆప్రికాట్ పండు చాలా రుచికరమైన పండు. యాంటీఆక్సిడెంట్లతో నిండిన ఈ పండులో పోషకాలు కూడా ఎక్కువగా ఉంటాయి. రోగనిరోధక శక్తిని పెంచడంలో కీలకంగా వ్యవహరిస్తుంది.వీటిని రోజు వారీ ఆహారంలో క్రమం తప్పకుండా తింటే ఎన్నో ప్రయోజనాలు పొందుతారు.ఆప్రికాట్ పండును సూపర్ ఫుడ్ అని కూడా అంటారు. ఇందులో చాలా తక్కువ కేలరీలు ఉంటాయి. అయితే పోషకాలు మాత్రం పుష్కలంగా ఉంటాయి. ఆప్రికాట్ పండ్లలో బీటా కెరోటిన్, లుటిన్, పొటాషియం, విటమిన్ ఎ, విటమిన్ సి, విటమిన్ ఇ, జియాక్సంతిన్ అధికంగా ఉంటాయి. ఇవన్నీ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి.ఆప్రికాట్ పండ్లు కళ్లకు కూడా చాలా మేలు చేస్తాయని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. ఇందులో బీటా కెరోటిన్, విటమిన్ ఎ, జియాక్సంతిన్ ఉంటాయి. ఈ మూడు పదార్థాలు కళ్లకు ఎంతో మేలు చేస్తాయి. ఆప్రికాట్‌పండ్లు కంటిశుక్లం, రేచీకటి ప్రమాదాన్ని తగ్గిస్తాయి.ఆప్రికాట్ పండ్లలో వివిధ రకాల ఫైబర్ ఉంటుంది. కాబట్టి ఈ పండు తింటే జీర్ణం సులువుగా కడుపు క్లీన్ చేస్తుంది. బరువు తగ్గాలనుకునే వారికి కూడా ఈ పండు ఎంతగానో ఉపయోగపడుతుంది. బీటా-కెరోటిన్, లుటిన్, జియాక్సంతిన్, విటమిన్ ఎ, విటమిన్ సి, విటమిన్ ఇ, యాంటీఆక్సిడెంట్లు వంటి పదార్థాలు శరీరంలోని యాంటీ-క్యాన్సర్ ఏజెంట్లుగా పనిచేస్తాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ నుండి కణాలను రక్షిస్తాయి.ఆప్రికాట్ పండ్లు శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచుతాయి. ఆప్రికాట్ పండ్లలో అధికంగా పొటాషియం ఉంటుంది. కాబట్టి ఇది రక్తపోటును పెంచదు. ఆప్రికాట్ కూడా కాలేయం దెబ్బతినకుండా కాపాడుతుంది.

మొదటిసారి లాభాల

బాటలో బ్యాంకింగ్ రంగం

పేదలు, రైతులుకు మేలు చేస్తుందన్న ప్రధాని మోదీ

బ్యాంకింగ్ రంగం లాభాల బాటలో పరుగులు తీస్తోంది. గత ఏడాదితో పోలిస్తే.. 2024 ఆర్థిక సంవత్సరంలో తొలిసారిగా బ్యాంకింగ్ రంగ నికర లాభం రూ.3 లక్షల కోట్లు దాటింది.లిస్టెడ్ ప్రభుత్వ, ప్రైవేట్ రంగ బ్యాంకుల నికర లాభం ఆర్థిక సంవంత్సరం-2023లో రూ.2.2 లక్షల కోట్ల నుంచి .. 39% పెరిగి రూ.3.1 లక్షల కోట్లకు చేరుకుంది. ప్రభుత్వ రంగ బ్యాంకులు 2024 ఆర్థిక సంవత్సరంలో రికార్డు స్థాయిలో రూ. 1.4 లక్షల కోట్ల నికర లాభాన్ని ఆర్జించాయి.. గతేడాది (2023) తో పోలిస్తే 34% పెరుగుదల నమోదైంది. ప్రైవేట్ రంగ బ్యాంకులు రూ. 1.2 లక్షలతో పోలిస్తే తమ నికరలాభం 42% పెరిగి దాదాపు రూ. 1.7 లక్షల కోట్లకు చేరుకున్నాయి. ఏడాది క్రితం నాటి నుంచి బ్యాంకింగ్ రంగంలోని ప్రభుత్వం-ప్రైవేటు రెండు రంగాల మధ్య ఆదాయం భారీ పెరిగింది.కాగా.. బ్యాంకింగ్ రంగం లాభాల బాటలో పయనించడం పట్ల ప్రధాన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోషల్ మీడియా ప్లాట్‌ఫాం ఎక్స్ వేదికగా స్పందించారు. భారతదేశ బ్యాంకింగ్ రంగం నికర లాభం మొదటిసారిగా రూ. 3 లక్షల కోట్లు దాటిందని తెలిపారు. యూపీఏ ప్రభుత్వ హయాంలో బ్యాంకింగ్ రంగం కుదేలయిందని పేర్కొన్నారు. "గత 10 సంవత్సరాలలో చెప్పుకోదగ్గ మలుపులో ఇదొకటి.. భారతదేశ బ్యాంకింగ్ రంగ నికర లాభం మొదటిసారిగా రూ. 3 లక్షల కోట్లు దాటింది. మేము అధికారంలోకి వచ్చినప్పుడు, %ఖూరూ% ఫోన్-బ్యాంకింగ్ విధానం కారణంగా మన బ్యాంకులు నష్టాలు, అధిక %చీరూ%లతో కొట్టుమిట్టాడాయి. పేదలకు బ్యాంకుల తలుపులు మూసివేశారు.. బ్యాంకింగ్ రంగంలో ఈ మెరుగుదల మన పేదలు, రైతులులకు రుణ లభ్యతను మెరుగుపరచడంలో సహాయపడుతుంది." అని ప్రధాని మోదీ అన్నారు.

ప్రధాని మోదీ ట్వీట్..

వాస్తవానికి రూ. 3 లక్షల కోట్లు అనేది ఆర్థిక సంవత్సరం మొదటి మూడు త్రైమాసికాలలో అన్ని లిస్టెడ్ కంపెనీల మొత్తం త్రైమాసిక లాభాలు.. నిజానికి, బ్యాంకుల లాభాలు ఇటీవలి సంవత్సరాలలో అత్యంత లాభదాయకమైన గ్రూప్‌గా ఉన్న సేవల కంటే చాలా ఎక్కువ.. లిస్టెడ్ సేవల కంపెనీలు 24కి దాదాపు రూ. 1.1 లక్షల కోట్ల నికర లాభాన్ని నమోదు చేశాయి. గత సంవత్సరాల్లో, ప్రభుత్వ రంగ బ్యాంకులు తమ బ్యాలెన్స్ షీట్‌లను క్లీన్ చేయడం.. ఆదాయాలను పెంచుకోవడంతో ప్రైవేట్ బ్యాంకులతో తమ లాభ అంతరాన్ని తగ్గించాయి. వాస్తవానికి గత మూడేళ్లలో ప్రభుత్వ రంగ బ్యాంకుల నికర లాభం నాలుగు రెట్లు పెరిగింది.

టాప్-అప్ లోన్ అంటే ఏమిటి?

ఈ రోజుల్లో నగరాల నుండి గ్రామాల వరకు ప్రజలు తమ సొంతింటి కలను నెరవేర్చుకునేందుకు బ్యాంకుల నుంచి రుణాలు తీసుకుంటారు. ఇల్లు కొన్న తర్వాత దాని నిర్వహణ, ఇతర అవసరాలకు తక్కువ డబ్బు ఉండటం సమస్య తలెత్తుతుంది.అలాంటి సమయాల్లో ఒక వ్యక్తి మొదట స్నేహితులు, బంధువుల నుండి డబ్బు తీసుకునేందుకు ప్రయత్నిస్తాడు. అది కుదరకపోతే ఒకరు బ్యాంకులో పర్సనల్ లోన్ కోసం అప్లై చేస్తారు. అయితే పర్సనల్ లోన్ ప్రతికూలత ఏమిటంటే, దానిపై ఎక్కువ వడ్డీ చెల్లించాల్సి ఉంటుంది.మీరు వ్యక్తిగత రుణం కోసం దరఖాస్తు చేయకుండా బ్యాంకు నుండి రుణం తీసుకోవచ్చు. దానిపై మీరు తక్కువ వడ్డీని కూడా చెల్లిస్తారు. ఆ ఎంపికను టాప్-అప్ లోన్ అంటారు. ఇది గృహ రుణంపై ఇచ్చిన అదనపు రుణం.

టాప్-అప్ లోన్ అంటే ఏమిటి?

అదనపు నిధుల కోసం మీ అవసరాన్ని తీర్చడానికి మీరు హోమ్ లోన్ కూడా తీసుకోవచ్చు. మీరు గత 12 నెలవారీ వాయిదాలను సకాలంలో చెల్లించినట్లయితే, మీరు సులభంగా టాప్ అప్ లోన్ పొందవచ్చు. మీరు ఎంత టాప్-అప్ లోన్ పొందుతారు అనేది మీరు ఇప్పటివరకు చెల్లించిన మొత్తంపై ఆధారపడి ఉంటుంది. మీరు హోమ్ లోన్ మొత్తంలో 10% టాప్-అప్‌గా తీసుకోవచ్చు.24 ఈఎంఐల తర్వాత 20% మొత్తాన్ని టాప్-అప్ లోన్‌గా తీసుకోవచ్చు. అంటే మీరు రూ. 30 లక్షల రుణం తీసుకున్నట్లయితే, మీరు 1 సంవత్సరం

తర్వాత రూ. 5 లక్షల టాప్-అప్ లోన్ కోసం సులభంగా దరఖాస్తు చేసుకోవచ్చు. కొన్ని బ్యాంకులు ఒక వ్యక్తి క్రెడిట్ చరిత్ర, జీతం స్లిప్ ఆధారంగా స్వల్పకాలిక రుణాలను అందిస్తాయి.

ఈ విషయాలపై శ్రద్ధ వహించాలి

మీరు మీ హోమ్ లోన్ టాప్ అప్ చేయవచ్చు. ఈ రుణాన్ని 30 సంవత్సరాల కాలవ్యవధికి కూడా తీసుకోవచ్చు. సాధారణంగా హోమ్ లోన్ రీపేమెంట్ ప్యాటర్న్‌ని చూసిన తర్వాత బ్యాంకులు మీకు టాప్-అప్ లోన్ ఇస్తాయి. వడ్డీ రేటు లెక్కింపు రుణగ్రహీత క్రెడిట్ చరిత్రపై ఆధారపడి ఉంటుంది. ఇతర రుణాల మాదిరిగానే టాప్ అప్ లోన్ వాయిదాలు కూడా చెల్లింపులు ఉంటాయి. హోమ్ లోన్‌పై టాప్-అప్ తీసుకునే ప్రక్రియ హోమ్ లోన్ మాదిరిగానే ఉంటుంది. దీని కోసం మీకు ఆస్తి పత్రాలు, శాశ్వత చిరునామా, గుర్తింపు కార్డు, ఆదాయ ధృవీకరణ పత్రం అవసరం.

ఈ డబ్బును ఇక్కడ ఉపయోగించవచ్చా?

టాప్-అప్ లోన్‌పై వడ్డీ రేటు పర్సనల్ లోన్ కంటే తక్కువగా ఉంటుంది. అందుకే మీరు దానిపై భారం పడాల్సిన అవసరం లేదు.ఈ రుణం నుండి డబ్బు వినియోగంపై ఎటువంటి పరిమితి లేదు. మీరు వ్యాపారం, ఆస్తి కొనుగోలు, పిల్లల వివాహం లేదా వారి విద్యతో సహా ఏదైనా ప్రయోజనం కోసం దీనిని ఉపయోగించవచ్చు.టాప్ అప్ లోన్ కోసం అదనపు పూచీకత్తు అవసరం లేదు.టాప్ అప్ లోన్ ప్రాసెస్ చాలా వేగంగా ఉంటుంది. కాబట్టి మీరు దరఖాస్తు చేసిన కొద్ది సమయంలోనే దాన్ని పొందవచ్చు.

ఎలాంటి పరిస్థితుల్లో ఇల్లు కొనకూడదో తెలుసా..?

ఇల్లు కొనడం అనేది ప్రతి ఒక్కరి జీవితంలో చాలా ముఖ్యమైన దశ. ఇది భారీ పెట్టుబడి, దేశంలో చాలా మంది ప్రజలు చాలా సంవత్సరాలు పొదుపు చేయాలి. అదే సమయంలో చాలా మంది ప్రజలు తమ ఇంటిని రుణం తీసుకొని కొనుగోలు చేయాలనే కలను నెరవేర్చుకుంటారు.ఒక ఉద్యోగి ఉద్యోగం ప్రారంభం నుండి దీనికి సిద్ధం కావాలి. తద్వారా మీరు రాబోయే కొన్ని సంవత్సరాలలో కనీసం డౌన్‌పేమెంట్‌ని చెల్లించవచ్చు. మీరు ఇంటి ధరలో 80 శాతం రుణం పొందుతారు కానీ మీరు 20 శాతం డౌన్ పేమెంట్ చెల్లించాలి.ఇల్లు కొనాలనే ఆలోచనకు ముందు కొన్ని విషయాలను గుర్తుంచుకోవాలి. వీటిలో ముఖ్యమైనది మీరు ఎప్పుడు ఇల్లు కొనాలనే ఆలోచన చేయకూడదు అనేది. అలాంటి 4 పరిస్థితులు ఉన్నాయి.

1. ఒక వ్యక్తి ఇప్పటికే అప్పులో ఉన్నట్లయితే అతను ఖచ్చితంగా ఇల్లు కొనకుండా ఉండాలి.

2. మీరు మీకు నచ్చిన ఇంటిని కొనుగోలు చేయాలనుకున్నా, మీరు భారీ రుణం చెల్లించాల్సిన కారణంగా అలాంటి ఇంటిని కొనుగోలు చేయకూడదు.
3. మీ దగ్గర పొదుపు లేకపోయినట్లయితే మీరు ఇల్లు కొనకూడదు.
4. ఇంటి ధరతో పాటు, ఇంటిని మార్చడానికి అయ్యే ఖర్చులను కూడా గుర్తుంచుకోవాలి. ఇది చాలా ఎక్కువ అయితే, మొదట మీరు దాని కోసం కొంత డబ్బు ఆదా చేసుకోవాలి.

మీకు ఎంత మొత్తం కావాలి?

ఇల్లు కొనాలంటే ఎంత డబ్బు కావాలి? ఈ ప్రశ్న అనేక అంశాలపై ఆధారపడి ఉంటుంది. రెండు అతిపెద్ద కారకాలు మీరు ఇంటి కోసం ఎక్కడ వెతుకుతున్నారు? అది ఎంత పెద్దది. ఉదాహరణకు న్యూ ఢిల్లీ, దాని పరిసర ప్రాంతాల్లో, మీరు రూ. 30-80 లక్షలకు 2-3 అపార్ట్‌మెంట్ పొందుతారు. స్వతంత్ర ఇల్లు కూడా దీని కంటే కొంచెం ఖరీదైనది. అయితే 3-5 కోసం మీరు రూ. 80 లక్షల నుండి రూ. 2 కోట్ల వరకు ఖర్చు చేయాల్సి ఉంటుంది.

మార్కెట్

ఆధార్ దుర్వినియోగం కేసులో ఎలాంటి శిక్షలు ఉంటాయో తెలుసా..?

ఆధార్ కార్డు పత్రాలను దుర్వినియోగం చేసిన అనేక ఉదంతాలువ్యక్తుల వేలిముద్ర, చిరునామా మొదలైన గుర్తింపు సమాచారాన్ని దొంగిలించి, ఆర్థిక నేరాలకు ఉపయోగించుకునే అవకాశాలు ఉన్నాయి.ఆధార్ సమాచారాన్ని అనేక రకాలుగా దుర్వినియోగం చేయవచ్చు. ఆధార్ నంబర్‌ని ఉపయోగించి ఒకరి బ్యాంక్ ఖాతా నుండి డబ్బును కూడా తీసుకోవచ్చు. ఈ విధంగా ఆధార్ దుర్వినియోగమైతే, చట్టపరమైన చర్యలు తీసుకోవచ్చు (ఆధార్ దుర్వినియోగానికి వ్యతిరేకంగా చట్టాలు). పదేళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉంది. ఆధార్ సంబంధిత నేరాలు, శిక్షల జాబితా ఇక్కడ ఉంది.

ఆధార్ దుర్వినియోగం శిక్షార్హమైనది

ఆధార్ కోసం నమోదు చేసుకునేటప్పుడు బయోమెట్రిక్స్, పేరు వంటి వ్యక్తిగత సమాచారాన్ని తప్పుగా అందించినట్లయితే గరిష్టంగా 3 సంవత్సరాల జైలు శిక్ష విధించబడుతుంది. లేదా రూ.10,000 వరకు జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. లేదా జరిమానా, శిక్ష రెండు కూడా పడవచ్చు.గుర్తింపు పత్రాలు సేకరిస్తున్న అధికారిక సంస్థగా పేర్కొంటూ సమాచారం పొందితే 3 ఏళ్ల జైలు శిక్ష, రూ.10 వేల వరకు జరిమానా విధించే అవకాశం ఉంది.ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ లేదా ప్రామాణీకరణ సమయంలో సేకరించిన సమాచారాన్ని అనధికార వ్యక్తికి పంపితే 3 సంవత్సరాల వరకు జైలు శిక్ష, రూ. 10,000 వరకు జరిమానా విధిస్తారు.ఆధార్ డేటా నిల్వ చేయబడిన కి అనధికారిక యాక్సెస్ లేదా హ్యాకింగ్ 10 సంవత్సరాల వరకు జైలు శిక్ష, కనీసం రూ. 10 లక్షల జరిమానా విధించబడుతుంది.లోని డేటాను తప్పుగా చూపితే 10 సంవత్సరాల వరకు జైలు శిక్ష, రూ. 10,000 వరకు జరిమానా విధించవచ్చు.ఆధార్ కార్డుదారుని గుర్తింపు సమాచారాన్ని కోరే సంస్థ ఆ సమాచారాన్ని అనధికార పద్ధతిలో ఉపయోగిస్తే, వారికి గరిష్టంగా 3 సంవత్సరాల జైలు శిక్ష, రూ. 10,000 వరకు జరిమానా విధిస్తారు.

గెలుపోటములు క్రీడా స్ఫూర్తితో తీసుకోవాలి...

- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు
- సుల్తానాబాద్ మినీ స్టేడియంలో క్రికెట్ పోటీలు ప్రారంభించిన ఎమ్మెల్యే

సుల్తానాబాద్, మే 20 (నినాదం న్యూస్): క్రీడాకారులు గెలుపు,ఓటములు క్రీడా స్ఫూర్తితో తీసుకున్నప్పుడే వారు రాణిస్తారని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు స్పష్టం చేశారు. సోమవారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని మినీస్టేడియంలో అశోక్ నగర్ చెందిన రంజిత్ కుమార్ స్మారకార్థం ఏర్పా టుచేసినక్రికెట్ పోటీలను ప్రారంభిం చడానికి ముఖ్యఅతిథిగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు హాజరై ప్రారం భించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ క్రీడాకారులు గెలుపు,ఓటములు సమా నంగా తీసుకున్నప్పుడే వారు మరింతగా క్రీడల్లో రాణిస్తారన్నారు. అలా గే క్రీడలతో పాటు చదువులో ప్రతిభను చాటి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కా ర్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, జెడ్పిటిసి మినుపాల స్వరూప ప్రకా ష్ రావు, పిఎసిఎస్ చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, పట్ట ణ అధ్యక్షుడు వేగోళం అబ్బాయి గౌడ్,మండల అధ్యక్షుడుచిలుకసతీష్, కాంగ్రెస్నేతలు కుమార్ కిషోర్,రఫిక్,చింతల రాజు,దున్నపోతుల రాజ య్య క్రికెట్ క్రీడాకారులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఉపాధిహామీ కూలీలకు ఉచితంగా అంబలి పంపిణీ

బెల్లంపల్లి మే 20 (నినాదం న్యూస్) మంచిర్యాల జిల్లా కాసిపేట మండలంలోని సోమ గూడెం గ్రామపంచాయతీ పరి ధిలో గత 12రోజులుగా సోమ గూడెం కాంగ్రెస్ సీనియర్ నాయ కులు ముత్తె భూమయ్య ఉపాధి హామీ కూలీలకు ఉచితంగా అంబలి పంపిణీ కార్యక్రమం చేస్తున్నారు.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భూమయ్య తన తండ్రి కీర్తిశేషులు ముత్తె లక్ష్మయ్య,సోదరుడు కీర్తిశేషులు ముత్తె సత్తయ్య ల జ్ఞాపకార్థం స్థానిక ఉపాధి హామీ కూలీలకు ఈ అంబలి పంపిణి చేస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ అంబలి పంపిణీ కార్యక్రమం ఉపాధి హామీ పథకం ముగిసే వరకు ప్రతీరోజు జరుగుతుందని ఆయన తెలిపారు.ప్రతిరోజు ఎండలో ఎంతో కష్టమైన పనులు చేస్తున్న ఉపాధి హామీ కూలీలకు అంబలి పంపిణీ చేయడం తనకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని ఆయన తెలిపారు.

జాతీయ అవార్డుకు మాజీ సర్పంచ్

మల్యాల, మే 20(నినాదం న్యూస్) మల్యాల మండలం రాజారాం గ్రామ మాజీ సర్పంచ్ ఎడిపల్లి సుగుణ ను జాతీయ అవార్డు వరించింది. సామాజిక అభివృద్ధి కోసం కృషి చేసే వారికి బహుజన సాహిత్య అకాడమీ అందిస్తారు. గ్రామ అభివృద్ధికి కృషి చేయడంతో పాటు సామాజిక అభివృద్ధికి కృషి చేసిన వారికి ప్రతి ఏడు ఈ జాతీయ అవార్డును అందిస్తామని బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాగా ఎడిపల్లి సుగుణ ను జాతీయ అవార్డు వంచడం పట్లగ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించడం ద్వారా

రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చు

కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (నినాదం న్యూస్): సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే ఆధ్వర్యంలో నిర్వహిం చబడిన జిల్లా రోడ్ సేఫ్టీ కమిటీ మీటింగ్ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని శాఖల ఉన్నత అధికారులతో పాటు నేషనల్ హైవే అథారిటీ అధికారులు, ఆర్ అండ్ బి ఇంజనీర్,పంచాయతీ రాజ్ రోడ్ శాఖ అధికారులు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లా డుతూ కనీస రోడ్డు భద్రత ప్రమాణాలను పాటించడం ద్వారా జరిగేటువంటి రోడ్ యాక్సిడెంట్లను నివారించవచ్చని తెలి పారు. జిల్లాలో సుమారు 45 బ్లాక్ స్పా ట్లను గుర్తించినట్లు తెలియజేశారు. ఈ 45 బ్లాక్ స్పాట్లలో గత మూడు సంవ త్సరాలలో (2021-23) సుమారు 470 మంది ప్రమాదానికి గురైనట్టు తెలిపారు. వీరిలో 195 మంది మరణించగా 80 మంది తీవ్రగాయాల పాలైనట్టుగా తెలి పారు. రోడ్డు ప్రమాదాలలో సంభవించిన మరణాలలో 70% నేషనల్ హైవే మీదనే జరిగినట్టుగా గుర్తించారు. ఈ ప్రమాదా లకు ముఖ్య కారణం అతివేగంగా నిర్లక్ష్య పూరిత డ్రైవింగ్ అని తెలియజేశారు. అదేవిధంగా రోడ్డుపక్కన గల విద్యాసం స్థలు ఉన్న స్థలాలలో స్పీడ్ బ్రేకర్స్ అమర్చాలని మరియు రోడ్డుపై గల అనవసర స్పీడ్ బ్రేకర్లను తొలగించాలని తెలియజేశారు. స్కూల్ పిల్లలు ఎవరైనా రోడ్డు దాటేటప్పుడు జాగ్రత్తలు పాటించా లని తెలిపారు. అదేవిధంగా అనుమతిం చబడిన వేగం వరకే వాహనాలు నడపా లని అతివేగంగా నడిపి ప్రమాదాన్ని కొని తెచ్చుకోకూడదని తెలియజేశారు. వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ రూల్స్ ను తప్పకుండా పాటించాలని మరియు హెల్మెట్ ను ధరించాలని తెలియజేశారు. ప్రయాణ సమయంలో రోడ్లపై వర్షం నీరు చేరడం వల్ల వాహనాలు అదుపు తప్పి రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నది కాబట్టి వాహనాలు అతి వేగంగా నడపవద్దు అని అన్నారు.వర్షం పడే సమయంలో ప్రయాణాలు చేయకుండా వీలైతే వాయిదా వేసుకోవాలి. రోడ్డుపైన గుంతలు మరియు నీరు నిలవకుండా అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాల ని తెలియజేశారు.ఈ కార్యక్రమం లో జిల్లా ఎస్పీ సురేష్ కుమార్ పాల్గొన్నారు.

పోచమ్మ చెరువును కబ్జాకు ప్రయత్నిస్తున్న కబ్జాదారులు

మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 20 (నినాదం న్యూస్): మంచిర్యాలలోని పోచమ్మ చెరువును గుర్తు తెలియని వ్యక్తులు మత్తడి ప్రాంతాన్ని ధ్వంసం చేసి పెద్ద కందకం తవ్వి కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని మంచిర్యాల బిజెపి సీనియర్ నాయకులు తుల మధుసూదన్ రావు తెలిపారు. పోచమ్మ చెరువు మత్తడి ప్రాంతాన్ని ధ్వంసం చేసిన విషయం తెలుసుకున్న వెంటనే పోచమ్మ చెరువును ఆయనతో పాటు పలువురు స్థానిక నాయకులు సోమవారం పరిశీలించారు. తుల మధుసూదన్ రావు మాట్లాడుతు భూకబ్జాదారులు,రియల్ ఎస్టేట్ మాఫియాలు ఈ పోచమ్మ చెరువుని లేకుండా చేయాలని కుట్రలో భాగంగానే ఈ చెరువు మత్తడి ప్రాంతాన్ని విధ్వంసం చేశారని అన్నారు. గతంలో ప్రభుత్వ భూములు,చెరువులను చెర పట్టిన కేటుగా ళ్లంతా గత బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో ఉండగా అప్పుడు ఆ పార్టీ పంచన చేరారని,ఇప్పుడు ఆ మూకలంతా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కాంగ్రెస్ లో చేరి తిరిగి తమ కబ్జాల కార్యక్రమాలను నిరంతరాయంగా కొనసాగిస్తున్నా రన్నారు.చెరువు మత్తడి ప్రాంతంలో చేసిన విధ్వంసం వల్ల రాబోయే వర్షాకాలంలో చెరువులో ఒక్క చుక్క నీరు కూడా ఉండకుండా నీరంతా బయటకు పోతుందని, తద్వారా పట్టాలలో తమ పేర్లు ఉన్నాయని వాటిని చెరువుని మట్టితో నింపి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయడానికి మార్గం సుగమమం చేసుకోవడా నికి ఈ విధ్వంసానికి పాల్పడ్డారని అన్నారు.ఇప్పటికే పోచమ్మ చెరువులోకి అభివృద్ధి పేరు మీద చెరువు ఉనికిని ప్రమాద స్థితికి తీసుకొచ్చారని,మొన్నటికి మొన్న చెరువుకు ఉన్న ఫెన్సింగ్ని పిల్లర్ ను సైతం తీసివేసి అభివృద్ధి ముసుగులో చెరువుని మరోర కంగా కబ్జా చేయడానికి ప్రయ త్నాలు చేస్తున్నారని ఆరోపిం చారు. గతంలో ఉన్న ప్రభుత్వం,నాటి ప్రజా ప్రతినిధులు చెరువులను కాపాడడంలో పూర్తిగా విఫలమ య్యారని,కనీసం ప్రభుత్వ మారి,ప్రేం సాగర్ రావు ఎమ్మెల్యే అయిన తర్వాతైనా పరిస్థితుల్లో మార్పు వస్తుందని ప్రజలు ఎంతో ఆశపడ్డారని,కాని వారి ఆశలన్నీ అడియాశలు అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోను యధాస్థితిగా చెరువుల విధ్వంసం కొనసాగుతుందని అన్నారు. మంచిర్యాలలో రియల్ ఎస్టేట్ మాఫియా గాళ్లు చేసే చెరువుల విధ్వంసాలను ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్న కొంతమంది వ్యక్తు లు ఎమ్మెల్యే పంచన చేరారని వారి వలన చెరువులకు, ఎమ్మెల్యే పేరు ప్రతిష్టలు బదనామయ్యే ప్రమాదం పొంచి ఉన్నందున గమ నించాలని ఎమ్మెల్యే ను కోరారు.ఇప్పటికైనా మంచిర్యాల ఎమ్మెల్యే పోచమ్మ చెరువు కబ్జాపై ప్రత్యేకమైన దృష్టిసారించి చెరువు పూర్వ స్థితిని కాపాడాలని,అదేవిధంగా మత్తడి విధ్వంసానికి పాల్పడిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకునే విధంగా అధికారులను పురమాయించి విధ్వంసం చేసిన వ్యక్తులపై పోలీసు చర్యలు చేపట్టాలని కోరారు.ఈ విషయంలో జిల్లా కలెక్టర్,ఇరిగేషన్ శాఖ,మున్సిపల్ శాఖ అధికారులు వెంటనే సమగ్రమైన విచారణ చేపట్టి ఆక్రమ దారులను తొలగించి చెరువును కాపాడాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సోమ రాములు,దాస్య నాయక్,వెంకటేశం,చంద్రయ్య, నరసయ్య, సెంఘం రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

కేసముద్రంలో ఇంటర్ సిటీ, మణుగూరు ఎక్స్‌ప్రెస్‌లను ఆపాలి

రైల్వే అధికారులను కలిసి వినతి పత్రం సమర్పించిన కాంగ్రెస్ నాయకులు

కేసముద్రం మే 20 (నినాదం న్యూస్): రెవిన్యూ పరంగా అత్యధిక ఆదాయం కలిగిన కేసముద్రం రైల్వే స్టేషన్లో ప్రయాణికుల సౌకర్యార్థం మరో రెండు రైళ్లు ఇంటర్ సిటీ , మణుగూరు ఎక్స్ ప్రెస్ లకు హాల్టింగ్ కల్పించాలని, అదేవిధంగా ప్రయాణికుల సౌకర్యార్థం కోచ్ డిస్ప్లే బోర్డులను ఏర్పాటు చేయాలని సోమవారం కాంగ్రెస్ నాయకులు రైల్వే అధికారులను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. వివిధ పార్టీలకు చెందిన నాయకుల సంతకాలతో కూడిన వినతిపత్రాన్ని చీఫ్ కమర్షియల్ మేనేజర్ ప్రవీణ్ రెడ్డిని కలిసి అందజేశారు.

వినతి పత్రంలో సంతకాలు చేసిన వివిధ పార్టీల నాయకులు

పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు రావుల మురళి బి ఆర్ఎస్ టౌన్ అధ్యక్షులు గుగులోతు వీరు నాయక్, సిపిఎం జిల్లా పార్టీ కమిటీ సభ్యులు మారుతినేని పాపారావు,సిపిఐ పార్టీ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్, తదితరులు సంతకాల తో కూడిన వినతి పత్రాన్ని రైల్వే అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా రైళ్ల హాల్టింగు కొరకు అధికారులు సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, టౌన్ పార్టీ అధ్యక్షులు రావుల మురళి, జిల్లా నాయకులు బండారు దయాకర్, మండల పార్టీ కోశాధికారి చిదురాల వసంతరావు, కాంగ్రెస్ నాయకులు బనిశెట్టి వెంకటేష్, భూలోక రెడ్డి, జున్నుతుల దేవేందర్ రెడ్డి, పోలేపల్లి పుల్లారెడ్డి. తదితరులు పాల్గొన్నారు

పదవీ విరమణ కార్మికులకు రూ.10లక్షల గ్రాట్యుటీ చెల్లించాలి

మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 20 (నినాదం న్యూస్) : 2018లో కోలిండియాలో గ్రాట్యుటీ చట్టాల ప్రకారం10లక్షల నుండి 20 లక్షల వరకు పెంచుతు పార్లమెంటులో ఆమోదించారని టిఎన్టి యుసి నాయకులు అన్నారు.సోమవారం స్థానిక పార్టీ కార్యాల యంలో వారు మాట్లాడుతు 2016నుండి ప్రభుత్వ ఉద్యోగులకు గ్రాట్యుటీ చట్టం అమలు చేసారని,గ్రాట్యుటీ చట్టంలో అధికారు లకు 2017నుండి గ్రాట్యుటీ పంపిణీ అమలు చేయగా, 2016 నుండి 2018 మధ్యకాలంలో రిటైర్డ్ అయిన కార్మికులకు పెరిగిన గ్రాట్యుటీ చెల్లించకపోవడంతో సుమారు 3816మంది కార్మికు లకు అన్యాయానికి గురయ్యారని,వీరికి దాదాపు ఒక్కొక్కరికి 10 లక్షల వరకు సింగరేణి యాజమాన్యం చెల్లించవలసి ఉంది,కానీ గ్రాట్యుటీ చట్టం భారతదేశంలోని ఉద్యోగులందరికీ అధికారులకు ఒకే విధంగా ఉంటుందని,బొగ్గు పరిశ్రమలు అధికారులకు చెల్లిం చి కార్మికులకు ఇవ్వకపోవడం తీవ్రమైన వివక్ష అని వారన్నారు. గత 6సంవత్సరాల నుండి టిఎన్టియుసి తరపున అనేక దఫాలుగా రిటైర్డ్ అయిన కార్మికుల ద్వారా గనులపై,జిఎం కార్యాలయాల్లో సిఅండ్ఎండికి కూడా వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ వారికి న్యాయం జరగకపోవడం శోచనీయమన్నారు.బొగ్గు పరిశ్రమలో అధికారులకు గ్రాట్యుటీ చెల్లించి కార్మికులకు చెల్లించకపోవడం అమానుషం అని వెంటనే సింగరేణి యాజమాన్యం స్పందించి వెంటనే వారి కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సింగరేణిలోని గుర్తింపు కార్మిక సంఘం,ప్రాతీనిధ్య సంఘాలు ఈ సమస్య పరిష్కారం కొరకు చొరవ చూపాలని లేని పక్షంలో సింగ రేణి కాలోరీస్ లేబర్ యూనియన్ ఆధ్వర్యంలో అన్ని జిఎం కార్యా లయాల ముందు, కొత్తగూడెం ప్రధాన కార్యాలయం వద్ద ఆందో ళనలు చేపడతామని హెచ్చరించారు. సమావేశంలో నాయకులు టి మణిరాం సింగ్, గద్దెలనారాయణ, చంద్రమౌళి, వెంకటస్వా మి ,పాషా,జీవరత్నం, గంగయ్య,యాదగిరి,ఎండి హసన్, సదానందం, మల్లయ్య, రమేష్,నరసింహ, నారాయణ,ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు వేగవంతంగా పూర్తి చేయాలి

- ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రత్యేక అధికారి ఆర్.వి. కర్ణన్
- అకాలవర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి
- గర్రెపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లోని ధాన్యం
- కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ప్రత్యేక అధికారి కర్ణన్

సుల్తానాబాద్, మే 20 (నినాదం న్యూస్): జిల్లాలో యాసంగి పెండింగ్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ త్వరితగ తిన పూర్తి చేయాలని వైద్య, ఆరోగ్య శాఖ రాష్ట్ర సంచాలకులు,ఉమ్మడి కరీంన గర్ జిల్లా ప్రత్యేక అధికారి ఆర్.వి. కర్ణన్ ఆదేశిం చారు.ఈ మేరకు సోమవారం వైద్య, ఆరోగ్య శా ఖ రాష్ట్ర సంచాలకులు,ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రత్యేక అధికారి ఆర్.వి. కర్ణన్ అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి సుల్తానాబా ద్ మండలం గర్రెపల్లి వ్యవసాయ మార్కెట్ యా ర్డులోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశా రు.ఈ సందర్భంగా ఆర్.వి. కర్ణన్ ధాన్యం కొను గోలు కేంద్రాలలో ఉన్న రైతులతో మాట్లాడి, ధా న్యం కొనుగోలు వివరాలు అడిగి తెలుసుకున్నా రు.యాసంగి సీజన్ లో నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని, ధాన్యం కొనుగోలు పూర్తి చేసిన తర్వాత కొనుగోలు కేంద్రాలను మూసివేయా లని,అకాల వర్షాల నేపథ్యంలో అధికారులు అ ప్రమత్తంగా ఉంటూ రైతుల వద్ద నుంచి మద్దతు ధరపై ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని ఆదేశించారు. అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోఅవసరమైన టార్పాలిన్ అందుబాటులో ఉండేలా చూడాలని,రైతులకు ఇ బ్బందులు లేకుండాతగుచర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆయన సూచించారు. కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, తాహసిల్దార్ మధుసూదన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ పులి వెంకటేశం,సంబంధితశాఖ అధికారులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

జన్మదినం సందర్భంగా దివ్యాంగులకు అన్నదానం

తాళ్ల పల్లి ఆగయ్య ఫౌండేషన్ చైర్మన్ మనోజ్ గౌడ్..

సుల్తానాబాద్, మే 20 (నినాదం న్యూస్): తన కుమారుడి పుట్టినరోజు సందర్భంగా దివ్యాంగుల పునర్వాస కేంద్రంలో అన్న దాన కార్యక్రమం నిర్వహిం చామని తాళ్లపల్లి ఫౌండేషన్ చై ర్మన్ మనోజ్ గౌడ్ తెలిపారు.ఈ మేరకు సోమవారం సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామానికి చెందిన బిఆర్ ఎస్ సీనియర్ నాయకుడు తాళ్లపెల్లి మనోజ్ గౌడ్ కుమారుడు శివ సాయి భరద్వాజ్ పుట్టిన రోజును పురస్కరించుకొని దివ్యాంగుల పునర్వాస కేంద్రంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు. అలాగే రోడ్ల పైన భిక్షా టన చేస్తున్న అనాధలకు వెజ్ బిర్యానీ అందజేశారు. తాళ్లపల్లి మనోజ్ మాట్లా డుతూ అన్ని దానాల్లో కెల్లా అన్నదానం మిన్న అని అన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక కా ర్యకర్తలు తుమ్మ రాజ్ కుమార్,ఎండీ రఫీక్,దేశె ట్టి రమేష్ పాల్గొన్నారు.

మాచనపల్లిలో అక్రమంగా

మట్టి తరలింపు

- రైతులకు చెందాల్సిన మట్టిని ప్రైవేట్ వ్యక్తులకు అమ్ముతున్న నాయకులు.
- అక్రమ దందాను అడ్డుకుంటే బెదిరింపులకు గురి చేస్తున్నారు
- మాచనపల్లి మాజీ ఉపసర్పంచ్ దొంతరవెన రమేష్ యాదవ్

జమ్మికుంట, మే 20 (నినాదం న్యూస్) : జమ్మికుంట మండలం మాచనపల్లి గ్రామంలో ప్రస్తుత ఎంపీటీసీ తాజా మాజీ సర్పంచ్ లు ఇద్దరు కలిసి రైతులకు చెందాల్సిన చెరువు మట్టిని ప్రైవేట్ వ్యాపారులకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారని మాచనపల్లి గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ దొంతరవేన రమేష్ యాదవ్ స్థానిక ఎంపీడీవో కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. రమేష్ యాదవ్ తెలిపిన వివరాల ప్రకారం మాచినపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న వందరోజుల కరువు పని వద్ద నుండి సుమారు 80 ట్రాక్టర్ల మట్టిని ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా పట్టణానికి చెందిన మరొక ఇటుక బట్టి వ్యాపారికి స్థానిక ఎంపీటీసీ సర్పంచ్ ఇద్దరు కలిసి అమ్ముకున్నట్లు ఆయన తెలిపారు. గతంలో కూడా మాచినపల్లి గ్రామ శివారులో గల చెరువు నుండి అక్రమంగా మట్టి తరలించిన సంఘటనలు ఉన్నాయి. చెరువు మట్టిని రైతు ల పొలాల్లోకి తరలించాలని నిబంధనలు ఉన్నప్పటికీ అక్రమ సంపాదనే లక్ష్యంగా ప్రజా ప్రతినిధులు ఈ మట్టి దందాను నడిపిస్తూ లక్షల రూపాయలను అక్రమంగా సంపాదిస్తున్నారని ఆయన అన్నారు. అక్రమ మట్టి దందాను ఆపడానికి వెళ్తే బెదిరింపులకు గురి చేస్తున్నారని అక్కడ పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ కూడా ప్రజాప్రతినిధులకు సంబంధించిన వ్యక్తులు బెదిరింపులకు గురి చేశారని ఈ విషయంపై పంచాయతీ సెక్రెటరీ కి తెలిపినప్పటి కీ ప్రయోజనం లేదని ఆయన తెలిపారు. ఈ విషయంపై వెంటనే జమ్మికుంట ఎంపీడీవో కు ఫోన్ ద్వారా సమాచారం అందించగా మంగళ వారం ఉదయం వచ్చి విచారణ చేస్తానని ఎంపీడీవో తెలిపినట్లు రమేష్ యాదవ్ తెలిపారు. రైతులకు వారి పంట పొలాల్లో చెరువు మట్టిని పోసుకోవడానికి ప్రభుత్వం అనుమతులు ఇవ్వగా కనీసం రెండు ట్రిప్పులు కూడా రైతులు పోసుకోవాలి అంటే నానా కొర్రీలు పెట్టే అధికారులు వందలాది ట్రిప్పుల చెరువు మట్టిని అక్రమంగా తరలిస్తున్న ప్రజాప్రతినిధులను అధికారులు చూసి చూడనట్లు వదిలేస్తున్నారని అధికారులు స్పందించి అక్రమ మట్టి దందాను అరికట్టకపోతే జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేస్తానని ఆయన తెలిపారు.

ప్రజావాణి దరఖాస్తులను
త్వరితగతిన పరిష్కరించాలి
జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ

ములుగు (నినాదం న్యూస్) : ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి వాటిని త్వరితగతిన పరిష్కారం చూపాలని జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ అధికారులను ఆదేశించారు. సోమవారం కలేక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలు రెవిన్యూ శాఖ కు సంబంధించినవి (09), ఉద్యోగాలకు సంబంధించినవి (06), పెండింగ్ బిల్లులకు సంబంధించినవి (05), మొత్తం (20) దరఖాస్తులను జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ ఆర్డీవో సత్యపాల్ రెడ్డితో కలిసి దరఖాస్తుల స్వీకరించారు.ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యతతో వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు. శాఖల వారిగా పెండింగ్ లో ఉన్న సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో డిఆర్డిఓ శ్రీనివాస్ కుమార్, డి ఎం అండ్ హెచ్ ఓ అప్పయ్య, ఎస్సీ కార్పొరేషన్ ఈ డి తుల రవి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయ చంద్ర, డి డబ్లూఓ స్వర్ణలత లేనినా, ఎల్ డి ఎం రాజ్ కుమార్, సంక్షేమ శాఖ అధికారి ప్రేమలత ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తా
ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, మే 20(నినాదం న్యూస్): మల్కాజిగిరి నియోజకవర్గంలోని అన్ని డివిజన్స్, బస్తీలలో నెలకొని ఉన్న ప్రజా సమస్యలను పరిష్కరించేం దుకు కృషి చేస్తానని మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మల్కాజిగిరి ఎమ్మెల్యే సోమవారం ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని షిరిడీ నగర్, కళ్యాణ్ నగర్, సిపెల్ కాలనీ లలోని బాక్స్ డ్రైన్ పనులను వీలైనంత త్వరగా పూర్తిచేయాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ని మర్యా ద పూర్వకంగా కలిసి వినతిపత్రంను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీలోని సమస్యలపై వెంటనే సంబంధిత అధి కారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించే విధంగా చూడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో షిరిడీ నగర్ కాలనీ అధ్యక్షులు రంజిత్ కుమార్, ఉపాధ్యక్షులు ఆనంద్ గౌడ్, జాయింట్ సెక్రెటరీ రాధా రాణి, ప్రసాద్ రెడ్డి, సాయి కిరణ్ గౌడ్, సూర్య కిరణ్ గౌడ్, స్థానిక కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

బీరప్ప, కామరాతి దేవతల కళ్యాణ మహోత్సవం పాల్గొన్న కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ మే 24 (నినాదం న్యూస్): మేడ్చల్ లోని శ్రీ బీరప్ప, కామరాతి దేవతల కళ్యాణ మహోత్సవం సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్ శ్రీ బీరప్ప ఆలయాన్ని సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు శ్రీశైలం గౌడ్ ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులు, చల్లని దీవెనలు ప్రజలందరీ పై ఉండాలని, ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని శ్రీశైలం గౌడ్ ఆకాంక్షించారు.

ఎసిబి వలలో కమలాపూర్ తహసీల్దార్
2018లో భీమిని మండల తాహసిల్దార్‌గా పనిచేసిన మాధవి

మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 20 (నినాదం న్యూస్): ఓ రైతు వద్ద లంచం తీసుకుంటు రెడ్ హ్యాండెడ్‌గా ఎసిబి కి చిక్కిన కమలాపూర్ తహసీల్దార్ మాధవి. 2018,2019 సంవత్సరాలలో జరిగిన సార్వత్రిక ఎన్నికల సమయంలో ఆమే మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గంలోని భీమిని మండలం తాహసిల్దార్‌గా పనిచేశారు.ఇక్కడ పనిచేసిన సమయం లోను రైతులను అనేక విధాలుగా వేధించి నట్లు సోమవారం స్థానిక రైతులు ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి కీచక అధికారినిని ఎసిబి అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టకోవడం పట్ల మండల రైతులు హర్షం వ్యక్తం చేశారు. కమలాపూర్ మండలం కన్నూరు గ్రామానికి చెందిన కాసరబోయిన గోపాల్ వద్ద విరాసత్ రిజిస్ట్రేషన్ కోసం 30వేలు డిమాండ్ చేశారని,సోమవారం 5వేల రూపాయలు ఇస్తుండగా ఎసిబి అధికారులు పట్టుకు న్నారు. సదరు అధికారిపై అనేక అవినీతి ఆరోపణలు ఉన్నాయని, విచారణ చెపడితే అనేక ఆసక్తికర అంశాలు బయట పడే అవకాశం ఉందని బాదితులు పోలీసు అధికారులను కోరుతున్నారు. ప్రతి చిన్న పనికి తాహసిల్దార్ కార్యాలయ సిబ్బంది డబ్బులు డిమాండ్ చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి.

గత్యంతరం లేకనే ప్రజలు కాంగ్రెస్‌కు ఓటేశారు

- ఆరు నెలలు గడిచిన హామీలేవి నెరవేర్చలేదు
- 50 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో అన్ని స్కాములే
- చదువుకున్న మేధావులు ఆలోచించి ఓటు వేయండి
- సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్న ప్రేమేందర్ రెడ్డికి ఒక్కసారి అవకాశం ఇవ్వండి
- మాజీ మంత్రి ఈటెల రాజేందర్

కోదాడ, మే 20 (నినాదం న్యూస్): కెసిఆర్, వారి కుటుంబం పై ఉన్న వ్యతిరేకతతో గత్యంతరం లేని పరిస్థితులు తెలంగాణ ప్రజలు కాంగ్రెస్కు ఓటు వేశారని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడుస్తున్నా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలు నిలబెట్టుకోలేకపోతున్నారని మాజీ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలోని బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారినా పాలన మాత్రం మారలేదని, అమలు కానీ హామీలతో కాంగ్రెస్ సర్కార్ ప్రజలను మభ్యపెడుతోందని విమర్శించారు. గత రాష్ట్ర ప్రభుత్వం తీరుగానే కాంగ్రెస్ సర్కార్ పాలన కొనసాగిస్తుందని, మార్పు ఎక్కడ కనిపించట్లేదని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. అమలు కానీ అనేక హామీలను కాంగ్రెస్ పార్టీ వాగ్దానం చేసి విస్మరిస్తుందని మండిపడ్డారు. కానీ ప్రధాని మోదీ దేశం ముఖ్యం అని భావించి, ప్రపంచంలో దేశాన్ని మంచి స్థానంలో పెట్టాలని కృషి చేస్తున్నారని పవర్ ఓరియెంటెడ్ కాకుండా పీపుల్స్ ఓరియెంటెడ్ పాలన అందిస్తున్నారన్నారు. ఫిర్ ఏక్ బార్ మోదీ సర్కార్ : అందువల్లే పదేళ్ల పాలన తర్వాత కూడా ఫిర్ ఏక్ బార్ మోదీ సర్కార్ అని దేశ ప్రజలు నినదిస్తున్నారని చెప్పారు. వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో మేధావులంతా ఆలోచించి నిర్ణయం తీసుకోవాలన్నారు. ఎవరి క్యారెక్టర్ ఏమిటి? ఎవరి కమిట్మెంట్ ఏంటో చూసి ఓటు వేయాలని పిలుపునిచ్చారు.నరేంద్ర మోదీ సంకీర్ణ రాజకీయాలకు స్వస్తి పలికారని, భారత్ ఇప్పుడు ఐదవ ఆర్థిక వ్యవస్థకు తీసుకు వచ్చారన్నారు. దీనిని మూడో స్థానానికి తీసుకు రావడమే లక్ష్యంగా మోదీ పని చేస్తున్నట్లు చెప్పారు. నాటి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్న విధంగా గోకుల్ చాట్ బాంబు దాడులు, సరిహద్దుల్లో సైనికుల మృతులు నేడు ప్రధాని పాలనలో లేవని తెలిపారు. "నాడు సంకీర్ణ రాజకీయాల్లో ఎన్ని స్కామ్‌లు జరిగాయో అందరికీ తెలుసు. కోల్ స్కాం, 2జీ స్కాం, భోపాల్ స్కాం మొదలగు అవినీతి చర్యలన్నీ సంకీర్ణ రాజకీయాలు దేశాన్ని పాలించినప్పుడు జరిగినవే. ఆ సమయంలో కాంగ్రెస్ పార్టీనే ప్రధాన పార్టీ."–ఈటల అన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో ఎవరు ఊహించని, ఏ సర్వే సంస్థ లు చెప్పలేని రిజల్ట్ వస్తుందని ఈటల రాజేందర్ ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఈ జిల్లా ఆ జిల్లా అంటూ తేడా లేకుండా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలందరూ కమలానికే ఓటు వేశారని అభిప్రాయం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిట్టలదొర మాదిరిగా ఆరు గ్యారెంటీలు 66 హామీలు 460 రకాల వాగ్దానాలు చేశారే తప్ప ఉచిత బస్సు ప్రయాణం తప్ప అమలైంది ఒక్కటి లేదన్నారు ఆరు

నెలలుగా దవఖానాల్లో అవుట్సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలు లేక విలవిలలాడుతున్నారన్నారు కాంగ్రెస్ పార్టీ వచ్చి మళ్ళీ వసూళ్ల రాజ్యం తెచ్చిందని కాంగ్రెస్ పార్టీ మళ్లీ పాత నైజంతో ఉందన్నారు పట్టబద్రులు ఉద్యోగస్తులు రిటైర్డ్ ఉద్యోగులు ఆలోచించి బిజెపి అభ్యర్థి ప్రేమేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి సైదిరెడ్డి మాట్లాడుతూ మోడీ సంక్షేమ పథకాలతో పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బొబ్బ. భాగ్యరెడ్డి,మాజీ ఎమ్మెల్సీ జనార్దన్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి శానంపూడి. సైదిరెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ కనగాలనా రాయణ, నూనె సులోచన, కనగాల. వెంకటరామయ్య,బొలిశెట్టి. కృష్ణయ్య, డాక్టర్ అంజి యాదవ్, బండారు కవిత, అక్కిరాజు యశ్వంత్,వంగవీటి శ్రీనివాసరావు, చల్ల శ్రీలత రెడ్డి, రౌతు కళ్యాణ్, కట్ట కొమ్మల భాగ్యమ్మ, ఓరుగంటి కిట్టు తదితరులు పాల్గొన్నారు..

ఇక మరింత బిజీగా నటి రష్మిక

వరుస సినిమాలతో దూసుకుపోతున్న కన్నడ బ్యూటీ

ప్రస్తుతం రష్మిక మందన్నా క్రేజ్ ని మ్యాచ్ చేయడం చాలా కష్టం. మిగతా హీరోయిన్స్ ఆమె దరిదాపుల్లో కూడా లేరు. ఒకటి కాదు రెండు కాదు.. ఆమె చేతిలో ప్రస్తుతం తొమ్మిది క్రేజీ సినిమాలు ఉన్నాయి. అందులో టాలీవుడ్, కోలీవుడ్, బాలీవుడ్ ఇలా ప్రతీ ఇండస్ట్రీలో సినిమాలు చేస్తూ మిగతా హీరోయిన్స్ కి గట్టి పోటీని ఇస్తోంది. రష్మిక చేస్తున్న మోస్ట్ వాంటెడ్ సినిమాల్లో పుష్ప ఒకటి. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా చేస్తున్న ఈ సినిమాను స్టార్ డైరెక్టర్ సుకుమార్ తెరకెక్కిస్తున్నాడు. భారీ అంచనాలు ఉన్న ఈ సినిమా ఆగస్టు 15న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా తరువాత ధనుష్ ప్రధాన ప్రాత్రలో వస్తున్న కుబేర సినిమాలో నటిస్తోంది. తెలుగు దర్శకుడు శేఖర్ కమ్ముల తెరకెక్కిస్తున్న ఈ సినిమాలో కింగ్ నాగార్జున కూడా కీ రోల్ చేస్తున్నారు. పాన్ ఇండియా లెవల్లో వస్తున్న ఈ సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక రౌడీ హీరో విజయ్ దేవరకొండతో కూడా మరో సినిమా చేస్తోంది. దిల్ రాజు నిర్మాణంలో రవి కిరణ్ కోలా తెరకెక్కిస్తున్న ఈ సినిమా ఇటీవలే లాంఛనంగా మొదలయింది. చిలసౌ ఫేమ్ దర్శకుడు రాహుల్ రవీంద్ర తెరకెక్కిస్తున్న ది గర్ల్ ఫ్రెండ్ సినిమా చేస్తుంది రష్మిక. గీత ఆర్ట్స్ నిర్మిస్తున్న ఈ సినిమా కూడా పాన్ ఇండియా లెవల్లో తెరకెక్కుతోంది. తమిళ దర్శకుడు సిబి చక్రవర్తి నేచురల్ స్టార్ నానితో ఓ సినిమా చేయడానికి ప్లాన్ చేస్తున్నారు. ఈ సినిమాలో కూడా హీరోయిన్‌గా రష్మికను ఫిక్స్ చేశారని సమాచారం. ఇక తమిళ్ విషయానికి వస్తే అక్కడ కూడా వరుస సినిమాలు చేస్తోంది రష్మిక.. అక్కడ ముందుగా సూర్య హీరోగా స్టార్ డైరెక్టర్ కార్తీక్ సుబ్బరాజు తెరకెక్కిస్తున్న పాన్ ఇండియా మూవీలో హీరోయిన్ గా రష్మిక నటిస్తోందట. దీనిపై త్వరలోనే అధికారిక ప్రకటన రానుంది. ఇక శివ కార్తికేయన్ హీరోగా దర్శకుడు ఏఆర్ మురుగదాస్ చేస్తున్న సినిమాలో కూడా రశ్మికనే హీరోయిన్. ఇక హిందీలో కూడా రష్మిక బంపర్ ఆఫర్ కొట్టేసింది. ఇప్పటికే ఆమె హిందీలో చవా సినిమా చేస్తున్న విషయం తెలిసిందే.

ఎన్టీఆర్-నీల్ మూవీ
ఆగస్టులో షూటింగ్ ఉంటుందని ప్రకటన

ప్రపంచ వ్యాప్తంగా ఎన్టీఆర్‌కు ఉండే క్రేజ్, ఫ్యాన్ బేస్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అంచనాలకు అనుగుణంగానే తారక్ భారీ, క్రేజీ సినిమాలను లైనప్ చేస్తున్నారు. అందులో భాగంగా కె.జి.యఫ్, సలార్ వంటి బ్లాక్ బస్టర్ చిత్రాలను తెరకెక్కించిన డైరెక్టర్ ప్రశాంత్ నీల్‌తో ఎన్టీఆర్ సినిమా చేస్తున్నారు. 'ఎన్టీఆర్ నీల్' అనే వర్కింగ్ టైటిల్‌తో ఈ మూవీ ప్రారంభం కానుంది. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన వచ్చి చాలా కాలమైంది. ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ ఎన్టీఆర్ నీల్ మూవీ షూటింగ్‌ను ఆగస్ట్ 2024 నుంచి ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. తారక్ బర్త్‌డే రోజున ఫ్యాన్స్‌కి సర్‌ప్రైజ్‌నిస్తూ మేకర్స్ ఇచ్చిన ఈ అప్‌డేట్ అందరికీ థ్రిల్లింగ్‌గా అనిపించింది. ప్రస్తుతం ప్రశాంత్ నీల్ ఈ సినిమాకు సంబంధించిన స్క్రిప్ట్‌ను పనుల్లో ఉన్నారు.

అభిమానులు, సినీ ప్రేమికులు అంచనాలను మించేలా సినిమాను రూపొందించనున్నారు. ఎన్టీఆర్‌కున్న మాస్ ఇమేజ్‌ను దృష్టిలో పెట్టుకుని ఆన్ స్క్రీన్‌పై ప్రెజంట్ చేస్తూ యూనిక్ మాస్ క్రేజ్ క్రియేట్ చేసి దాన్ని మరో రేంజ్‌కు తీసుకెళ్లేలా ఎ÷–లాన్ చేస్తున్నారు డైరెక్టర్ ప్రశాంత్ నీల్. వీరిద్దరి కాంబినేషన్‌లో రాబోతున్న ఎన్టీఆర్ నీల్ ప్రాజెక్ట్ సినీ ఇండస్ట్రీలో సరికొత్త బెంచ్ మార్క్‌ను క్రియేట్ చేస్తుందని అభిమానులు, ప్రేక్షకులు భావిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ పతాకాలపై ఈ సినిమా రూపొందనుంది. కె.జి.యఫ్ సినిమాకు ధీటుగా భారీ స్కేల్‌తో అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్‌ను ఇచ్చేలా సినిమాను తెరకెక్కించటానికి ప్లానింగ్ జరుగు తోంది. ఆగస్ట్ నెలలో షూటింగ్ ప్రారంభం కానుంది. ఎన్టీఆర్ ప్రస్తుతం దేవర, వార్ 2 సినిమాలతో బిజీగా ఉన్నారు. ఈ ప్రాజెక్టులను పూర్తి చేసుకున్న తర్వాత ఆయన ప్రశాంత్ నీల్ సినిమా షూటింగ్‌లో పాల్గొంటారు.

నినాదం సినిమా

ఎనిమిదేళ్ల తరవాత దర్శనం
మిరాయి సినిమాతో మంచు మనోజ్

సుమారు ఎనిమిది సంవత్సరాల విరామం తరువాత మంచు మనోజ్ వెండితెరపై కనిపించనున్నారు. అదే విషయాన్ని మనోజ్ తన పుట్టిన రోజైన మే 20పురస్కరించుకున తన అభిమానులతో పంచుకున్నారు. ఈ సందర్భంగా 'మిరాయి' సినిమా నుండి మనోజ్ పాత్ర చిత్రాన్ని ఈరోజు విడుదల చేశారు. కార్తిక్ ఘట్టమనేని దర్శకుడు, తేజ సజ్జ ప్రధాన పాత్ర పోషిస్తున్న, ఈ సినిమాని పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తోంది. ఈ సందర్భంగా మంచు మనోజ్ తన అభిమానులను ఉద్దేశించి ఒక భావోద్వేగ మాటలు చెప్పారు. సుమారు ఎనిమిది సంవత్సరాలు అయింది, నేను సినిమాలు చేసి. 'ఎందుకంటే నాకు మెయిన్ అమ్మ అంటే సినిమా, మీరందరూ నాపై ఇంత ప్రేమ చూపిస్తున్నారు అంటే అది సినిమా వల్లే కదా. అందుకే నేను సినిమా చెయ్యాలి అనుకొని గత మూడు నాలుగు సంవత్సరాల నుండి కథలు వింటూ వస్తున్నాను. నాకు ఏదైనా కొత్తగా చెయ్యాలి, ఏది చేసినా మనస్ఫూర్తిగా చెయ్యాలి, సినిమా కేవలం డబ్బు కోసం మాత్రమే కాదు, నాకు సినిమా నచ్చి, కథ నచ్చి చెయ్యాలని అలా వెతుక్కుంటూ వెళ్లాను,' అని చెప్పారు మనోజ్. 'నేను సినిమాలు మళ్ళీ చేద్దాం అనుకున్న సమయంలో ఎన్నో కథలు వచ్చాయి, వింటూ వున్నాను. అందులో కొన్ని నచ్చాయి కానీ అవి ఏవో కారణాలతో కుదరలేదు, నాకు కొన్ని నచ్చలేదు, నిరాశ పడ్డాను, వేచి చూసాను, ఓపిక అంటే ఏంటో తెలుసుకున్నాను, అప్పుడు ఓపిక విలువ ఏంటో కూడా తెలుసుకున్నాను,' అని చెప్పారు మనోజ్. ఆ సమయంలో దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని గారు వచ్చారు, అలాగే తేజ సజ్జ కి కూడా థాంక్స్ చెప్పాలి, ఎందుకంటే అతనే ఈ కథని నా దగ్గరకి పంపి ఒక్కసారి విను అని చెప్పాడు. నువ్వు నేను కలిసి చెయ్యాలి, స్క్రిప్ట్ వినాలి అని చెప్పారు తేజ సజ్జ. ఇది అదిరిపోయే స్క్రిప్ట్, రెండు భాగాలుగా వస్తుంది, పార్టు వన్, పార్టు 2 లలో వస్తుంది, మొదటి పార్టు ఏప్రిల్ 18, 2025లో విడుదలవుతుంది, ఇంతకంటే ఈ సినిమా గురించి నేను ఎక్కువ చెప్పకూడదు, అని తన గురించి చెప్పారు మనోజ్. జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు కూడా ఇవాళే.. అందుకే తన మిత్రుడు తారక్ కి పుట్టినరోజు శుభాకాంక్షురాలు తెలిపారు మనోజ్. 'దేవర లో పాట విడుదలైంది, అదిరిపోయింది. నువ్వు ఎక్కడున్నా చల్లగా హాయిగా వుంది బాబాయ్', అని జూనియర్ ఎన్టీఆర్ కి శుభాకాంక్షలు చెప్పారు మనోజ్. అలాగే ఈరోజు 'కన్నప్ప' టీము కూడా టీజర్ లాంచ్ చేస్తున్నారని, తన అన్న విష్ణుకి, టీముకి విషెస్ తెలియచేసారు మనోజ్. సిరివెన్నెల సీతారామశాస్త్రి గారి పుట్టినరోజు కూడా ఈరోజే, ఆయన్ని మిస్ అవుతున్నాం, అతని దీవెనలు ఉండాలి మనకి అని తన మాటలను ముగించారు మనోజ్.

హేమ వీడియో బుకాయింపు : కోడై కూస్తున్న కన్నడ మీడియా

బెంగళూరు సమీపంలో ఆదివారం రాత్రి జరిగిన రేవ్ పార్టీలో తెలుగు సినీ నటి హేమ ఉన్నట్లు వార్తలు రావడంతో ఆమె వెంటనే ఓ వీడియో వదిలి నేనక్కడ లేను..హైదరాబాద్‌లోనే ఉన్నానంటూ బుకాయించింది. అయితే తాజా సమాచారం ప్రకారం ఆమె బెంగళూరులోని జీఆర్ ఫామ్‌హౌస్‌లోనే ఉన్నట్లు తెలుస్తోంది. నిజంగానే హేమ అక్కడే ఉందని కన్నడ మీడియా కోడై కూస్తోంది. కన్నడ మీడియాకు హేమ ఫొటో లభించిందని, అదే డ్రెస్‌లో హేమ విడుదల చేసిన వీడియో ఉందని సమాచారం. సోమవారం ఉదయం ఆమె ఓ వీడియో విడుదల చేసి, తాను హైదరాబాదులోనే ఉన్నానంటూ బెంగుళూరు రేవ్ పార్టీకి తనకు సంబంధం లేదని బుకాయిస్తూ ఓ వీడియోలో పేర్కొంది. కానీ సదరు వీడియో సైతం బెంగుళూరు ఫామ్‌హౌస్‌లోనే ఓ పక్కకి వెళ్లి హేమ రికార్డ్ చేసినట్లు సమాచారం. హేమతోపాటు ఆమె స్నేహితుడు చిరంజీవిని పోలీసులు అరెస్ట్ చేశారని తెలిసింది. ఈ రేవ్‌పార్టీలో దాదాపు 100 మంది సభ్యులు ఉన్నారని, అందులో అబ్బాయిలు 70, అమ్మాయిలు 30 మంది ఉన్నారని పోలీసులు తెలిపారు. వారి రక్త నమూనాలను, హెయిర్ శాంపిల్స్ సేకరించే పనిలో ఉన్నారు పోలీసులు. నేటి సాయంత్రం లోపు అక్కడ ఏం జరిగింది, ఎవరెవరు ఉన్నారన్నది పోలీసులు వెల్లడించే అవకాశం ఉంది.

మగబిడ్డకు జన్మనిచ్చిన యామీగౌతమి
వేదవిద్ పేరు పెట్టామంటూ ప్రకటన

నటి యామీ గౌతమ్ పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చారు. ఈ విషయాన్ని ఆమె భర్త ఆదిత్యాధార్ సోషల్ మీడియా వేదికగా తెలిపారు. ఆ బాబుకు 'వేదవిద్' అని పేరు పెట్టినట్లు వెల్లడించారు. ఆయన పోస్ట్‌కు నెటిజన్లు శుభాకాంక్షలతో కామెంట్లు చేస్తున్నారు. 'యామీ గౌతమ్ పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది. అక్షయ తృతీయ లాంటి పర్వదినాన మాకు మగ బిడ్డ పుట్టాడు. మరొక అందమైన ప్రయాణాన్ని ప్రారంభించాం. అందరి ఆశీస్సులతో మా కుమారుడికి గొప్ప భవిష్యత్తు ఉండాలని కలలు కంటున్నాం. అతడు ఎన్నో ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటున్నాం. మా కుటుంబానికి అలాగే దేశానికి గర్వకారణమయ్యేలా ఎదగాలని ఆశిస్తున్నాం' అని పేర్కొన్నారు. అలాగే ఆస్పత్రిలో సహకరించిన సిబ్బందికి కృతజ్ఞతలు చెప్పారు. యామీ–ఆదిత్య ధార్ 2021లో పెళ్లి చేసుకున్న సంగతి తెలిసిందే. 'నువ్విలా'తో తెలుగు తెరకు పరిచయమైన యామీ గౌతమ్ పలు బాలీవుడ్ సినిమాలతో పాపులర్ అయ్యారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741